UNIVERSAL
LIBRARY
OU_204733
UNIVERSAL
LIBRARY

Osmania University Library

Call No T 82 K755

Accession No. T 354

Author కోటీశ్వరరావు, గూడూరు

Title సంపూర్ణ రామాయణము.

This book should be returned on or before the date last marked below.

శ్రీ

సంపూర్ణ రామాయణము.

ఇది

వైద్యరత్న గూడూరు వెంకటశివకవీంద్రపుత్రులగు

గూడూరు కోటీశ్వరశాస్త్రిచే

రచియింపబడియె.

రెండవకూర్పు : 1000.

పబ్లిషరు:

పోలిశెట్టి రామయ్య,

ప్రొప్రయిటరు,

శ్రీ సీతారామాంజనేయకంపెనీ,

బుక్కుసెల్లర్సు, బెజవాడ.

ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాల, లిమిటెడ్: బెజవాడ.

1922

కాపీరైట్ రిజిష్టర్డు.] [వెల రు 1-0.

శ్రీ

పీఠిక

ప్రథమముద్రణము.

ఉ॥ మానక కర్మభూమిపయి మానుష దేహములో హితాహిత
జ్ఞానమెఱుంగు బ్రాహ్మణుఁడు నాటకవిద్యను నేర్చి జానకీ
జానికథల్ రచింపకిఁక సత్కృతులెన్ని రచించనేనియున్
వాని వివేకమేమిటికి వాని కవిత్వ మహత్వమేటికిన్॥

బుధసత్తములారా!

తొలుత నేను పద్మినీలోకబాంధవము నొకచిన్న నాటకమును 1916 సం॥న రచించితినిగాని దానిని ముద్రింప ప్రయత్నింపనైతిని. ఇట్లు కొంతకాలము గడచెను. పదపడి మరొక నాటకము వ్రాయ నుత్సాహముపొడమ యెద్ది వ్రాసిన పూజనీయమై, సర్వజనాదరణీయమై, సర్వపాపక్షయమై, విలసిల్లునా యని మనమున దలపోసి తలపోసి, ఎట్టకేలకు శ్రీరామచారిత్రకన్న మించిన చారిత్రలేదని యోజించి రామాయణమంతయు నొకరేయి ప్రదర్శింప ననుకూలించునట్లు, "సంపూర్ణ రామాయణము" అను పేర వ్రాసినాడ.

మ॥ ... ...
... ...
.......................ప్రాజ్ఞులారా నిరసింపబోకుఁడీ రాఘవే
శ్వరచారిత్రము నెందరెన్ని గతుల వర్ణించినం గ్రాలదే॥

అను ప్రామాణికముగా నెందరెన్ని విధముల రచించినను ననువదింపనిదగుటచే శ్రీరామ చరిత్రకు మించు దివ్యచారిత్రములేదనియు మనమున నిశ్చయించి 1919 సం॥న వ్రాసియుంటిని. అప్పటి నుండియు కాగితముల ధర లధికమగుట ముద్రింప ప్రయత్నించినను నాయత్నము సాగమిచే నిరుత్సాహుండ నైతి. నేటికి విజయవాడపురవరమ్మున నెలకొల్పిన శ్రీ సీతారామాంజనేయ కంపెనీ వారు దయచే ముద్రించి ప్రచురించెదమన సంతసించి యీ గ్రంథమునకుగల సర్వస్వాతంత్ర్యములు వారికి రిజష్టరు చేసి యిచ్చితిని. ఇయ్యది నవీనరచన యగుటచే యీ గ్రంథమునం దనేకలోపములుండియే యుండవచ్చును. "చెఱకునకు వంకపోయిన చెడునె తీపి" యన్నట్లు నాభక్తిభావమున వ్రాసిన యీ చారిత్రమున దోషములున్నను శ్రీరామనామమే భరించుగాక, యని నమ్మియుంటి. అయిన పండితాగ్రేసరులు దయలో నా తప్పులను దెలిపిన పునర్ముద్రణమున సవరించుకొనుట కెంతయు భవద్దాసుని ప్రార్థన.

గ్రంథ విస్తరభీతిచే మధ్యమధ్య కొన్నికొన్ని భాగములు విడిచి ముఖ్యపాత్రయగు శ్రీరాముని చారిత్రమునే విపులముగ వ్రాసియుంటి. అందులకై పాఠకులు మన్నింప వేఁడుచున్నాఁడ.

మఱియు నిందలి పాటలు చాలభాగము ఏకతాళము నందునే రచియించి యుంటిని. పాఠకులు వారివారి చిత్తానుసారముగ రాగతాళముల మార్చుకొని పాడుకొనవచ్చును.

భవద్దయచే చిరకాలమున కీగ్రంథము నాంధ్రలోకమునకు సమర్పించునట్టి భాగ్యమబ్బుటచే మితిలేని యానంద మందుచుంటిని.

తగినంత సత్వరముగ అస్మద్విరచిత పద్మినీలోక బాంధవము, పురూరవయను నూతన నాటకద్వయములు ముద్రణమై భవత్సాన్నిధ్యమునకు రాఁగలవని తెలుపుట కెంతయు సంతసించుచున్నాఁడను.

ఈ నాటకము నా యెఱింగినంతవరకు ప్రదర్శనార్హముగనే వ్రాసినాఁడను. ప్రదర్శకు లిందలి భాగముల విడనాడకయు నన్యవిరచితముల జేర్చకయు ప్రదర్శింతురుగాక యని ప్రార్థన.

ఇట్లు,

గ్రంథకర్త.

శ్రీ

ద్వితీయముద్రణము.

సోదరులారా!

అస్మద్విరచిత సంపూర్ణరామాయణము, ద్వితీయముద్రణము శీఘ్రకాలములోనే ముద్రణమైనందులకు భాషాభిమానులగు తమయభిమానమునకు నే నెంతయు సంతసించితి. వందనమాచరించుచున్నాడ. ప్రథమముద్రణమునందుఁజూపిన మీయభిమాన మీద్వితీయముద్రణమునందుఁగూడ జూప వేడుచున్నాను. ఈ ముద్రణమునందు వెనుకటికన్న కొన్నిమార్పు లక్కడక్కడఁజేసి సవరించి ముద్రించినారము. ఇఁకను లోపములున్న దయతో నాకుఁజెప్పిన "తృతీయముద్రణము"న సవరించుకొందునని కథాగ్రహణపారీణులగు పండితోత్తములకెల్లరకు వందనమాచరించి విన్నవించుకొనుచున్నాడను.

పాఠకులగు నో సోదరులారా!

నేనిదివఱలో "పురూరవ" యను నాటకము ముద్రణలోనున్నదని దెలిపియుంటిని. నేటికి పురూరవ, మారుతీవిజయము, అను నాటకములు ముద్రణమయి సిద్ధముగనున్నవి. చదువరులు నా గ్రంథములఁగూడఁ దిలకింప వేడుచున్నాడను.

వేజెండ్ల,
గుంటూరు జిల్లా.

ఇట్లు,
మీవిధేయుడు,
గూడూరు కోటీశ్వరరావు.

పండితాభిప్రాయములు.

గుంటూరునుండి, డివిజన్ ఇన్‌స్పెక్టరు బ్రహ్మశ్రీ భువనగిరి విజయరామశాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు.

మ॥ సరసోక్తిన్ రఘురాము వృత్తమిటులన్ ♦ సంపూర్ణరామాయణం
బనగా సర్వరస ప్రపూర్ణముగ దృ ♦ శ్యశ్రీ నొనర్చెన్ మహా
గుణుడై సత్కవియై; యశంబుగను నీ ♦ గూడూరు కోటీశ్వరుం
డనఘా శంకర తత్కృతిన్ మనుపుమ ♦ ద్యాపాతకప్రీతిమై॥

సిద్ధిపల్లినుండి బ్ర॥ వేటూరి లక్ష్మీకాంతకవిగారిట్లు వ్రాయుచున్నారు.

మ॥ సరస శ్రీరఘురాము సచ్చరితము ♦ న్సంపూర్ణ రామాయణా
ఖ్యారీతిన్ నాటకమొప్ప వ్రాసె సుమనో ♦ హారమ్ము బాల్యమ్మునన్
గురుభక్తుం డురుకోవిదుం డనగ నీ ♦ గూడూరు కోటీశ్వరుం
డరవిందాంకకర దీనపాలకుడు శ్రీ ♦ రాయుష్యముల్ బెంచవే॥

అచ్చాంధ్రనిరోష్ఠ్యసీసము.

శ్రీ.

సీ॥ రాకాసిదండుల । దేఱఁ జెగటార్చి
జడదారి జన్నానఁ । జాలినిల్చి
రట్టడీఁ దోలగించి । రాతి నాతిగఁ జేసి
నెలదారి సింగాణి । నేలగూల్చి
నేలకూతున్గొని । చాలదొసంగొంది
అడవుల నడవిడి । ఋషులఁ గని
జేరికఁ జుల్కఁగా । ఈరైదు తలలవా
నిన్గూల్చి సైదోడు । నేతఁ జేసి
తే॥ గీ॥ కోతులందఱు కొండాడఁ । గోరఁత లేక
నేగుదెంచి యయోధ్యపై । డేత్తెఱంగ
నేలఁ జెలఁగన్నకూతును । నేలినట్టి
దశరధుని కొడుకును నెదఁ । దలఁతు దలఁతు॥

శ్రీ

ఇందువచ్చు పాత్రలు

పురుషులు.	అంకము.
విష్ణువు	1
దశరథుడు	1, 2, 6
సుమంత్రుడు	1, 2
వశిష్ఠుడు	1, 2, 3, 6
సేవకుడు	1, 2
విశ్వామిత్రుడు	1, 6
రాముడు	1,2,3,4,5,6
లక్ష్మణుడు	1,2,3,4,5,6
మారీచుడు	1
సుబాహుడు	1
జనకచక్రవర్తి	1
మంత్రి	1
కొందరురాజులు, మునులు	1, 2
పరశురాముడు	1
భరతుడు. శత్రుఘ్నుడు,	3, 6
పురజనులు	3, 6
మాయామృగము	3
రావణుడు	3, 5, 6
జటాయువు	3
హనుమంతుడు	4, 5, 6
సుగ్రీవుడు	4, 6
వాలి	4
అంగదుడు	4, 6
జాంబవంతుడు	4, 6
సుషేణుడు	4, 6
గజుడు	4
గవాక్షుడు	4
సంపాతి	4
అక్షయుడు	5
ఇంద్రజిత్తు	5, 6
విభీషణుడు	6
అగ్నిదేవుడు	6
బ్రహ్మ	1, 6
శివుడు	6
ఇంద్రుడు	1, 6
నారదుడు	1
గౌతముడు	1
[illegible]	1

స్త్రీలు.	అంకము.
సీత	1,2,3,4,5,6
కౌసల్య	2, 3
కైకి	2, 3
సుమిత్ర	2, 3
సుందర	2
లంకిణి	5
అహల్య	1
మండోదరి	5
తాటకి	1
ఏకజట	5
హావిర్జట	5
త్రిజట	5
శూర్పణఖ	3

శ్రీరస్తు.

సంపూర్ణ రామాయణము.

శా॥ శ్రీకల్యాణగుణాభిరాముఁడు ధరి । త్రీజామనోహరుఁ డా
రాకాచంద్రముఖుండు భానుకులా । గ్రశ్రేష్ఠుఁ డధ్యాత్మశా
స్త్రైకస్ఫూర్తి యశోవిశాలుఁ డఘనా । శుండద్భుతాగ్రుండు బల్
ఠికన్ బ్రోచుత శ్రీరఘూత్తముఁడు నే । వేగన్ సభాస్తారులన్॥

సూత్రధారుఁడు ప్రవేశము.

శ్రీరామకథాగౌరవముచేత నేకదా నేటి ప్రదర్శనమునకు ప్రేక్షకులు లక్షోపలక్షలుగా దయచేసియుండిరి. ఆహా! యేమి శ్రీరామనామమహిమ! సర్వపాపహరంబనియు సర్వజన సముదాయమునకు హర్షప్రదాయకమనియు వాడుకొను నార్యవాక్యములు నేటికి నాకు దార్ఢ్యమయ్యె. ఇంక నాప్రియురాలి నిందు రావించి నేటిఖేలనమును గూర్చి ముచ్చటించెద. (తెరవంకఁ జూచి) ప్రియసఖీ, నటీ! నీవొక్కసారి యిటురమ్ము.

నటి—(ప్రవేశము) ఆర్యపుత్రా! వందనము.

సూత్ర—దీర్ఘసుమంగళీభవ.

నటి—నేఁడేల యీజనసముదాయ సమావేశము?

సూత్ర—సమావేశకారణము నీవెఱుంగవా?

నటి—ఎఱిఁగియున్న నడుగ ననియేమి?

సూ—నేఁడొక నవీననాటకరాజము ప్రదర్శించెదమని మనపురమెల్లఁ గలయఁ జాటించియుంటిమిగదా.

న—అవును. ఆర్యా! నేఁడు ప్రదర్శించు నాటకమెయ్యది?

సూ—ఇంకను ప్రదర్శించు నాటకమే యెఱుఁగకుంటివా? సంపూర్ణరామాయణము

న—సంపూర్ణరామాయణమా! ఆహా! యేమి మీధైర్యము! రామాయణమంతయు నొక్కరేయి ప్రదర్శింప మనకు సాధ్యమా?

సూ—చెలీ! మనకు చిరమిత్రులగు నొకకవి శ్రీరామచరిత్రమంతయు నొక్కరేయి ప్రదర్శింప ననువుగా వ్రాసి మనకొసంగి యుండుటది నీవెఱుంగవే!

న—ఆర్యా! నామధేయమును దెలుపకయే చిరమిత్రులన్న నెట్లు?

సూ—కొంతదినములక్రిందట మనకు నవీనశ్యంగారనాటకమొండు వ్రాసి యొసఁగియుండెను. ఇప్పుడైనను దెలిసినదా?

న—ఇంకను స్ఫురింపలేదు. కవినామధేయమును దెలుపఁ బ్రార్థించుచున్నదాన.

సూ—అటులైన నిటువినుము.

సీ॥ వసుధ భారద్వాజ । వరగోత్రజుఁడును బోధాయనసూత్రుండు । ధన్యతముఁడు
గూడూరుకులమణి । గుణగణశ్రేష్ఠుఁడా వెంకటశివకవి । పెద్దకుమారుఁడు

పద్మినీపతిలోక ♦ బాంధవు చెంజెలి వ్రాసియుండెను జాల ♦ వన్నెమీర
రామాయణంబంత ♦ రసికులు మెచ్చగా నాటకంబుగ వ్రాసి ♦ నాడు గాన

తే॥ గీ॥ నరయ సంపూర్ణరామాయ ♦ ణాఖ్య దీని
ఖేలనముజేయ మనకిచ్చె ♦ బాలితముగ
నతడె కూడూరు కోటీశ్వ ♦ రాఖ్యుడనగ
నున్నవా డిలపేరును ♦ గొన్నవాడు॥

నటి—ఆర్యా! కోటీశ్వరరావు వ్రాసినదేనా ? యీ సంపూర్ణరామాయణము

సూ—చెలీ! యేమీ. యింత తేలికగా బల్కెదవు.

నటి—ఈ చిఱుతడు రచించిన రామాయణము మనసభికులకు రుచించునాయని యిట్లు బల్కితిగాని వేరొండుగాదు.

సూ—అయియో! కవి పిన్నయైననేమి?

క॥ రామకథ పాపనాశము । రాముని దలచినను పుణ్య ♦ రాశి లభించున్
రాముని మదిలోదలపని । పామరు డిలలోకమందు ♦ బాములబొందున్॥

కవిపిన్నయైననేమి, పెద్దయైననేమి! రామకథ సర్వజనాదరణీయము. ప్రేయసీ! కాలహరణమైనందులకు మనసభికులు తునరై గినియుచుండిరి. ఇకమీద కర్తవ్యమాచరింతము సర్వజన సంతోషదాయకమగు వసంతమునగురించి కొంచెము వర్ణించుము, పోదము.

నటి—చిత్తము. అటులనే వర్ణించెద.

ఉ॥ మారునిరాకగన్గొని య ♦ మందమతిన్ శుకముల్ చెలంగగా
దీరుగనిల్చి బర్హితతి ♦ తీగలగుల్కుచు నాట్యమాడగా
గోరికదీరన్ దుమ్మెదలు ♦ సగ్రుకలెత్తి రుతంబులు సేయగా
మీరి వసంతకాలమున ♦ మేల్మిజరింతురు స్త్రీలు, పూరుషుల్॥

సూ—ఆహా! యేమి యీ వసంతఋతువర్ణనము! శ్రవణానందముగానున్నది.

గీ॥ బోటినీపాట వినుటచే ♦ నాటకంబు
మాటమఱచితి క్షీరాబ్ధి ♦ మాధవుండు
వనజభవముఖ్య నిర్జర ♦ వరులకెల్ల
నభయదానంబొసంగెడు ♦ నంబుజాక్షి॥

స—అటులనా! నేత్రోత్సవముగా జూతమురండు.

(నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.

శ్రీ

సంపూర్ణ రామాయణము.

ప్రథమాంకము

ప్రథమరంగము.

(ఇంద్రుడు, బ్రహ్మ, నారదుడు, గౌతముడు, కణ్వుడు ప్రవేశము.)

అందరు— కీర్తన. బిలహరి రాగము - ఏకతాళము.

కమలా - లోలా - కలుషహరా
కమలముఖా - కరివరదా
శ్రీ; శా; శా; వ్రా;
రక్కసిబాధలు - యెక్కువలయ్యెఁ | నిక్కము మేమిక నిలువఁగఁజాలము
నా; రా; య; ణా; మమ్ములఁజూచి | మముఁ వడిగాచి | సమ్మతిఁదీర్చి |
మమ్ములఁబ్రోచి |
కష్టముదొలఁగఁ | యిష్టముసాగఁ | క్రతువులు జరుగఁ | ఘనతఁ
వెలుగఁ || కమలా ||

(శేషశయ్యపై విష్ణువు లక్ష్మీసమేతుఁడై కన్పట్టును.)

విష్ణు—సురలారా! మీకుఁ గుశలమే.

ఇంద్రు— సీ॥ కుశలముండిన మాకు ♦ వసుమతీనాథ ని
న్నాసించు టెల్ల మే ♦ మంబుజాక్ష

విష్ణు— వివిధయాగముల ని ♦ ర్విఘ్నముగా నెర
వేర్చుచున్నారలే ♦ విమలచరిత

గౌత— రక్కసిపిండులు ♦ పెక్కువిఘ్నంబులు
నెరపుచునున్నారు ♦ అసురవైరి

విష్ణు— యేమి యిక్కట్టుల ♦ పెట్టుల గల్గెనో
క్రమముగా నెరిగింపు ♦ ఋషులార

కణ్వ— క్రతువులు వ్రతము లే । మతిముదంబున సేయ
దలచిన ఫలములు । దక్కవయ్యె

విష్ణు— యింతటికార్యము । లేనిచో వరించె
చయ్యన చెల్పుడీ । సంయమీంద్రులు!

ఇంద్రు— మాయకుల రావణ । మారీచులిరువురు
సేయు దుండగములు । చెప్పగలమె

కణ్వ— మిమ్ము నమ్మినవార । లిమ్మాయి పలుపాట్లు
బడుచుండ నౌనె యా । పన్నరక్ష

నార— కష్టమెంతయొ బొందె । నష్టమెంతయొ జెందె
తపియించుచుంటిమి । ధన్యచరిత

బ్రహ్మ— గీ॥ అసుర విసరంబులను ద్రుంచి । యాగములను
సానుకూలంబు జేసిన । జాలుమాకు

విష్ణు— వనజసంభవ! పొందుమీ । వాసములకు
దారియోచింతు రక్షోవ । ధంబుకొరకు॥

నార— కమలాప్రియా! యింకను యోచించుటయే! సరిసరి. మేము జీవించినగదా మీ యోచన.

విష్ణు— నారదా! యేమియట్లు బల్కెదవు?

ఇంద్రు— దేవా! మా నిలయముల నాశనము జేసి, మమ్ము సాధించి వేధించి చక్కముచున్న యాదుష్టుల బరిమార్చకున్న మాకీ నాకనివాసమేల? క్రతువ్రతమ్ములేల? ఇట్టి మా బాధలు మీరు వేగమదీర్చకున్న మాకు దిక్కుగలదే!

విష్ణు— అమరులారా! యిక తొందరనొందకుడు. మీ బాధలదీర్చ నే నయోధ్యాధీశుండును, అర్కకులాధినాథుండును, నగు దశరథేశ్వరున కనుంగు బుత్రుండనై రామావతారమెత్తెద. ఈలక్ష్మియు మిథిలయందు జనకునింట సీతయను పేర నాకొరకై బెరుగుచుండును. అప్పుడు మాకు సాయముగ దేవతలెల్లరు వానరులై జన్మింపవలెను. పిమ్మట దుష్టులగు రావణాది రక్కసులను బరిమార్చి మిమ్ముద్ధరింతు. ఇంక మీ దిగులు మానుడు, మీమీ నివాసంబులకుం జనుడు. మీ క్రతువుల సాగించుకొనుడు. ఇది పరమ రహస్యమని నమ్ముడు. (అదృశ్యుడగును)

అందరు— కీర్తన. హిం॥ తోడిరాగము - ఆదితాళము.

ఆనందమాయెగా! హరిగను గొనగను మాకు।
విష్ణావర్నన మేమిప్పుడు। స్పష్టముగను
గన నిప్పుడు। ఆహా। ఆనంద।
కాంచానచేలా - కంజాజలోలా।
కరిరాజపాలా।
ఓ! కేశవ। దైత్యారి। మాధవ। మా।
ప్రార్థన లాలించి। బ్రోవుము।
నా. రా. యు. ణా॥ ఆ॥

(నిష్క్రమింతురు.)

(అవనికజారును.)

ద్వితీయరంగము.

అయోధ్యలో దశరథుని యాస్థానము.

(ప్రవేశము. దశరథుఁడు, వసిష్ఠుఁడు, సుమంత్రుఁడు మఱికొందరు మునులు.)

దశ—ఆచార్యా! భవదీయ కరుణాకటాక్షముచే పుత్రికామేష్టిసలుప తత్ఫలంబున దివ్యసుందరవిగ్రహులును మాతాపితృ పూజాపరాయణులును దైవభక్తులును నగు బుత్రుల రామ లక్ష్మణ భరత శత్రుఘ్నుల నలువుర కౌసల్యా సుమిత్రా కైకయను దేవేరులవలన గని సంతుష్టాంతరంగుడనైతి. ఇంత దనుక వారలకువలయు విద్యాబుద్ధులజెప్పి మీరలే పెంచి పెద్దలజేసి యుంటిరి. మీద...

వసి—పఙ్క్తిరథా! యజ్ఞేశ్వరు కరుణచే గల్గినపుత్రులని సామాన్యులని తలఁచుచుంటివి. కాదు కాదు. శ్రీరాముడు కేవలము మనుష్యరూపమునెత్తిన వైకుంఠవాసుగాని వేరుగాడు. అట్టివేదవేద్యునకు వేరుగ విద్యల జెప్పువారలీయిలంగలరే? ఆతడీభూభారముందీర్ప నిట్టియవతార మందియుండె. దుష్టశిక్షణము శిష్టరక్షణము గావించి మావంటిజడదారుల నుద్ధరింపనిట్లవతరించె.

దశ—అయ్యా! మీరెరుంగని విషయంబు లెందును గానరావు. అయిన నట్లే జరుగవచ్చును. ఇపుడు శ్రీరాముని పరిణయ విషయమే విచారణీయాంశము. కావున తగురాచకన్నె యెందుగలదో? యెరింగిన నానతీయుడు.

సేవ—మహారాజా! విశ్వామిత్రులవారు హజారమున వేచియుండిరి.
దశ—ఓరీ! యా యతీంద్రుని సత్వరమునఁ దోడ్కొని రమ్ము.
సే—చిత్తము. (అని వెళ్ళును.)

(విశ్వామిత్రుడు ప్రవేశము)

దశ—గాధినందనా! వందనములు.
విశ్వా—పంక్తిరధా! దీర్ఘాయురస్తు.
దశ—యతికులతిలకా! ఈ యుచితాసన మలంకరింపుడు.
విశ్వా—మంచిదిరాజా! నీవును గూర్చుండుము. (ఉభయులును కూర్చుందురు).
దశ— తే॥గీ॥ ఎచట నుండి మీరెచ్చటి । కేగఁదలఁచి
ఇచ్చటికి వచ్చియుంటిరో । సచ్చరిత్ర
మరియు భవదాగమనమున । మద్గృహము ప
విత్రమయ్యె నాజన్మ ప । విత్రమయ్యె ॥

సంయమీంద్రా! మీరు త్రిలోక సంచారులు. తమ కెరుకబడని నూతనాంశము లుండవు. తాము విచ్చేసిన కారణమెద్దియో సెలవొసంగ వేఁడెదను.

వి—రాజేంద్రా! నేనొక కార్యముగోరియే వచ్చియుంటి; నద్దాని నెరవేర్చెద నంటివేని చెప్పెద.
ద—చిత్తము. తమవంటి మునిచంద్రుల కోరికల నెరవేర్చుటయేగదా మావంటి కుంభినీధవులకు గర్తవ్యము.
వి—రాజా నేను

ఉ॥ జన్నము సేయ, రాత్రిచర । సంఘము తెస్కరిస్రుత్తిరక్తముల్
బన్నగ మాంసముల్, మధువు, । బండల వైచుచు మమ్ము జేతురా
బన్నము దీర్ప వేగమ కృ । పామతి నోనృపవర్య నీసుతున్!
దిన్నగ బంపుఁడయ్య రవి । తేజుని ధీరుని రామచంద్రునిన్ ॥

నేనొనర్చు యాగమునందు రక్తమాంసములు వైచుటయేగాక యాగాలయమందనేక విధములగు క్షుద్రకార్యములొనర్చి యాగభంగము గావింపఁ బ్రయత్నించుచుండిరి.

కావున ధనుర్విద్యావిశారదుండగు రాముని బంపితివేని యా దుష్టరక్కసుల నీటు గొట్టమీటి నాకార్యము సానుకూలము చేయఁగలఁడు. కనుక రాముని బంపఁగోరితిని. ఇంకను ధనుర్వేదమునందలి రహస్యముల గొన్ని బోధపరచెదను. మారుమాటాడక నావెంట బంపుము.

ద—గాధి నందనా !

ఉ॥ రాముని బాసి నే నెటుల ♦ రాజ్యము సేయఁగలాఁడనయ్య శ్రీ
రాముని బాసి యెట్లు సుక ♦ రంబుగనుందు నయోధ్యలోపలన్
సోముని మించు మోముగల ♦ సుందరమూర్తిని వీడి కాలమున్
గీమున వెళ్ళబుచ్చఁగల ♦ నే నిముసంబయినన్ మునీశ్వరా!॥

వి—దశరథా ! నీ పుత్త్రుండుదక్క యితరులెవ్వరు నా రక్కసులఁ బరిమార్ప వారు లేరు. ఈతండు చిరుత వయస్కుఁడని మనమున దలంపవలదు. అతఁడు లోకరక్షకుండగు భగవంతుఁడేగాని మానవమాత్రుఁడు గాఁడు. లోకకంటకులగు రక్కసులఁ బరిమార్ప రామావతారము ధరించిన విష్ణుమూర్తియని యెంచి నీ మనమునంగల శంకమాని సత్వరంబునఁ బనుపుము.

దశ—(జనాంతికముగా) ఈతడు మిగుల కోపి. ఇపుడు రాముని బంపకున్న నాపైఁ దన కోపోద్రేకమును బరపి నన్నేమి సేయునో? (ప్రకాశముగా) మునీంద్ర చంద్రమా! యినకులోద్ధారకుండగు శ్రీరాముని బాసి నేమనఁజాలఁ; కావున నన్ననుగ్రహింపుము.

(అని పదములు పట్టుకొనును) (1. అనుబంధము).

వి—ఓయీ వశిష్ఠా! నేనెంతో నమ్రభావంబున వేడినను నీతని మనము మరలకున్నది. నీవైన మరల్చి హితోపదేశ మొనరింపుము.

వశి—(తనలో) నేనును మందలించి చూచెదను. (ప్రకా) దశరథ మహారాజా!

సీ॥ ఇక్ష్వాకుకులమణీ ♦ యిటులనఁ బాడిమె
యనృతంబులాడంగ ♦ నర్హమగునె
గాధిపుత్త్రునిగాంచి ♦ కడుభక్తిఁ బూజించి
యేమిగోరిననిత్తు ♦ నెలమిగోరు
మనుచుఁబల్కఁగ నతఁ ♦ డా రాముఁగోరఁగా
నూరకుబల్కుట నీకు ♦ మంచిదగునె
శస్త్రాస్త్రవిద్యల ♦ చవిమెరింగిన యట్టి
కౌశికుతో బంపు ♦ కన్నసుతుని
తే॥ గీ॥ నీదు పుత్త్రుండు జన్నంబు ♦ నెగడఁజేసి
సకలవిద్యల గ్రహియించి ♦ సరగమరలి
రహి నయోధ్యకువచ్చి శ్రీ ♦ రాముఁడవల
సర్వసుఖములఁ బడయు ని ♦ స్సంశయముగ ॥ 4

పంక్తిరథా! శౌర్యధైర్య గాంభీర్యములయందును సంగరవిజయమందును నీ తనయుని మించువారు సురాసురులందుఁగూడ గానరారు. నిరాయుధుఁ

దైనను నిశాటకోటిని బరిమార్పఁగల బాహుబలశాలి. ఇట్టి నీ తనయునికి మేలొనగూర్ప మనమునందలఁచి యిక్కాశికు డిచ్చుటకై విచ్చేసియుండె. ఇట్టి తపస్వులరవెంట బంపుటకన్న వేరొండు గానబడదు. కాన శీఘ్రముగా నాశీర్వదించి పనుపుము.

దశ—చిత్తము. ఓరీ యెవడురా!

సేవ—అయ్యా.

దశ—ఓరీ అంతిపురంబునకుం జని రామలక్ష్మణులఁ దోడ్కొని రమ్ము.

సేవ—చిత్తము. (నిష్క్రమించును.)

(రామ లక్ష్మణుల ప్రవేశము.)

రామ-లక్ష్మ—గురువు గారా! నమస్కారము.

దశ—వశి—తనయులారా! శుభమస్తు. (2 అనుబంధము)

రామ—తండ్రీ మమ్ము రావించిన కతంబేమియో సెలవొసంగ వేడుచుంటిమి.

దశ—తనయులారా! గాధేయుఁడు యాగరక్షణార్థము మిమ్ము సాయముగోరె. కాన నమ్మునివరుని యానతులోనై వారికార్యములు నిర్వహించి వారి యాశీస్సులఁ బడసిరండు.

విశ్వా—దశరథా! యిప్పటికే చాలజాగైనది. నేనేగవలయు, నీ తనయులను బనుపుము. వెళ్ళెదను.

దశ—చిత్తము. మహానీంద్రా!

తే॥ గీ॥ అకటికి నిద్రికోర్వని ♦ యనుగులనక
నీ యభీష్టంబుఁదీర్ప న ♦ మేయభక్తి
బంపుచున్నాడ నినునమ్మి ♦ వారి నీట
ముంచెదో పాలముంచెదో, ♦ మునివరేణ్య॥ 5

తండ్రులారా! యీ సంయమీంద్రునివెంటఁ బోయిరండు. (3 అనుబంధము)

రామ—తండ్రీ సెలవొసంగుడు, పోయివచ్చెదము.

దశ—తండ్రులారా! యినకులోద్ధారకులని ఖ్యాతిగాంచుడు.

రామ—తండ్రీ! మీ యనుగ్రహము గలుగ మా కేవేళ నెందు నేకొరంతయు నుండనేరదు.

విశ్వా—దశరథా! నీవు నిలువుము. ఇంక తడవుసేయరాదు. పోయివచ్చెదము.

దశ—చిత్తము.

(విశ్వామిత్రుడు, రామలక్ష్మణులు నిష్క్రమించుచున్నారు).

తృతీయరంగము - అరణ్యము.

(శరములతో రాముడు, లక్ష్మణుడు, విశ్వామిత్రుడు పునఃప్రవేశము)

విశ్వా—రామచంద్రా! అల్లదె చూడు. దుష్టరాక్షసియగు తాటకి మనల డాయన నిటే వచ్చుచున్నది. దాని నొక్క కోలచే మట్టుబెట్టుము.

రాము—గురువరా! స్త్రీని జంపుట పాపముగదా. ఇట్టికార్యమెట్లానరించగలను?

విశ్వా— రామా! ఇనకులవార్ధిసోమా!

గీ॥ స్త్రీలజంపుట పాపంబు ♦ క్షితి నిజంబె
మన మొనర్పు సత్కార్యముల్ ♦ మాటగలుప
భీకరాకృతితో వచ్చుఁ ♦ బిసుగురీతి
దీని జంప సందియమేల ♦ ధీవరేణ్య!॥

రాష్ట్రహాంగనయగుటచే దీనిఁ బరిమార్చిన పాతకము రాజాలదు. సత్వరము సాహసించుము.

రాము—చిత్తము. అటులైన మీయాజ్ఞానుసారము వర్తించెద. (తమ్మునిజూచి).

క॥ తమ్ముడ! కనుమీ రక్కసి
నమ్ముల చేఁబూని పీచ ♦ మడగగ దానిన్
ఖమ్ముడరఁగ మహివడకఁగ
సమ్మతి ఖండింపుమీవు ♦ సంయమియాజ్ఞన్॥

లక్ష్మ—అన్నయ్యా.

ఉ॥ తాటకి గీటడంచఁగను ♦ దాపసి యాజ్ఞ వహించినావు, నే
గాటపు బాణజాలములఁ ♦ గామినిపై నిడఁజాలనన్న! యీ
బోటిని నాసికాశ్రవణ ♦ ముల్ దెగగోసి విరూపిఁజేసెదన్
మాట లికేటికయ్య మరి ♦ మానినిఁద్రుంచగ జేతులాడునే॥ 7

తాట—ఓరోరి మానవాధములారా! నిర్జనప్రదేశంబగు నా ఘోరారణ్యమేల జొచ్చితిరి? నేను తొలిముద్దగ మిమ్ముఁ గబళించెద. వెరచి పారకుడు! (అని రామునిపైకిదుముకును).

రాము— ఉత్సాహము.

మమ్ము మ్రింగనెంచి నావ ♦ మాయలాడి రక్కసీ
పొమ్ము వేగఁ గూయకుండ ♦ పొదలచాటు మాటునన్॥

తాటకి— ఉత్సాహము.

రమ్ము నన్ను ద్రుంచవేగ ♦ రాచబిడ్డ వేగమే.
పొమ్మటంచు బల్కనేల ♦ పోటుతనముఁ జూపరా॥ 8

రాము—ఆ, యేమీ! నాపోటుతనము జూపవలెనా?

క॥ చచ్చెదు నాచేతోఁ
వచ్చెను రాముండు దనుజ ♦ వధ నొనరింపఁ
జెచ్చెర విడిచెద నిల్వుమి
యచ్చెరువౌ నిన్నుజూడ ♦ నాహవమందుఁ॥

(అని బాణము వేయును. తాటకి నేలబడి)

తాట—హా! చచ్చితి చచ్చితి (అని తన్నుకొనుచు ప్రాణములు విడుచును).

విశ్వా—రఘునందనా! తాటకిని గోలమీటితివి. సర్వజనులకు సంతసంబయ్యె గాన నిక నిజాశ్రమంబున కరుగుదము రమ్ము.

రాము—చిత్తము. (అని నడచుచుందురు).

విశ్వా—రామచంద్రా! మదీయ సవనాలయమిదియే. నేను యజ్ఞదీక్షం బూనెదఁ గాన మీరలు శస్త్రాస్త్రంబులు ధరియించి జాగరూకతతో నుండుడు. ఆ దుష్టరాక్షసు లనేక మాయలు పన్నెదరు. అట్టి మాయలెల్ల నతిజాగ్రత్తతో నరయుడి నేనేగెద.

రాము—చిత్తము. తమ యాజ్ఞ శిరసావహించి యట్లే కాచియుందుము.

(విశ్వామిత్రుడు నిష్క్రమించును).

రాము—తమ్ముడా! దుష్టరక్కసు లదృశ్యరూపులై రక్తమును ధారగా బోయు చుండిరి. వారల నిప్పుడ మట్టుబెట్టెద. నావాయువ్యాస్త్రంబు సత్వరంబిట్లిమ్ము. లక్ష్మణుఁడు బాణమిచ్చును. రాముడు అందుకొని బాణము విడచును. అంత సుబాహుడు క్రిందబడి చచ్చును. మారీచుడు పరువిడును)

రాము— తే॥గీ॥ అనుజ గనుగొను దనుజుల ♦ పనులనెల్ల
మింటనిలిచియు గురిపింతు ♦ రేటువిడని
రక్తధారల నియధ్వ ♦ రంబుసెరుపఁ
జెడుటకై కాదె వీరికీ ♦ వెడగుబుద్ధి॥

లక్ష్మణా! మారీచ సుబాహుల నెడి యీ యధమదానవులే కౌశికుని వ్రతనిష్ఠకుఁ బ్రతిబంధకములఁ గల్పించుచుండిరి. మన కౌశికుని యాగమునకు నేడు కడసారిదినమగుటచే జన్నమునకు పూర్ణాహుతియు నాశరములకు వీరాహుతియు నగుట సమకూడినవి.

లక్ష్మ—అన్నయ్యా! యీ నిశాచరు లెన్నెన్నిమాయల బన్నుచు మింట జరించు చుండిరి! కనుకనే రక్కసులు మాయలమారు లందురు.

రాము—అవును. మన గురువుగారును నిటే వచ్చుచున్నారు.

(విశ్వామిత్రుడు ప్రవేశము.)

రాము—గురువరా! నమస్కారము.

విశ్వా—రఘుకులతిలకా! శుభమగుగాక.

రాము—మునిపుంగవా! యజ్ఞభంగము గావింపఁ బ్రయత్నించిన సుబాహువను రక్కసుని గనుము. గగనమార్గమున మిట్టిపడుచుండ నీతని మట్టుబెట్టితిని. (అని చూపును)

విశ్వా—కదనవిజయరామా! అమందానందుఁడనైతి. రామచంద్రా! మిథిలయందు జనకమహారాజొనరించు యాగము జూడ ననేకమునిపుంగవులు పోవుచుండిరి. మనము నటకు బోవుదమురండు. అచ్చట;

క॥ శంకరు చాపముగలదట
జంకకయది యెక్కువెట్ట । జాలినచో ని
శ్శంకఁ సీత నొసంగెద
పొంకముతో నంచు దెలిపె । భూరమణుండుఁ॥

కావున నచ్చటి కనేకదేశాధిపు లావిల్లు నెక్కువెట్ట వచ్చియుండిరట. మనముకూడ నటకు పోదమురండు. వీలైనయెడల నాకార్యమునకు మీరును బ్రయత్నింపవచ్చును.

రాము—తమ యనుగ్రహమున్న బ్రయత్నింపకేమి?

విశ్వా—రండు పోదము.

రామ, లక్ష్మ—చిత్తము. (అని కొంచెము నడచి) మునివరా! ఈ యాశ్రమ మెవరిది?

విశ్వా—రామచంద్రా! ఇది గౌతమాశ్రమము. గౌతమపత్నియగు నహల్య శాపవశముచే పాషాణాకృతిదాల్చి పడియున్నది. అల్లదే చూడుము.

రాము—గురువరా! ఇదేనా? (అని రాతినితన్నును.)

(అంత అహల్య నిజరూపముతో నిలిచి) (4 అనుబంధము)

అహల్య— గీ॥ రామచంద్రాయ లోకసం । రక్షకాయ
వందనంబులు పదివేల । వందనములు
మేల్మి మీపదధూళి నా । మేనసోక
నన్ని పాపము లడుగంటె । నయ్య నేడు॥

రామచంద్రా! యనేక వర్షములనుండి యీ కారడవిని శిలనైయుంటి. నేటికి మీపదసరోజపరాగంబుచే శాపవిముక్తినొందితిఁ గాని శిలామయమైన నా తనువును తాకుటచేత మీ మృదుపదంబు లెంత నొచ్చెనో కదా! మీ పదసేవఁ జేసెద. నన్ననుగ్రహింపుఁడు.

(అని పాదములపైఁ బడును.)

రామ—(లేవదీసి)

సీ॥ తమ్ముఁ గంటిరో! లెమ్ముఁక ♦ సన్నుతముగ
నీకు శాపంబు నేఁటితో ♦ నీఁగఁ గలిగె
నింక పతిచెంత కేగు ని ♦ శ్శంకతోడ
నతులగుణ సుమాంగల్యయు ♦ హల్య నీవు॥

అహల్యా! నీ నాథుండగు గౌతముఁడు సిద్ధచారణసేవితంబైన హిమగిరియందు తపమాచరించుచుండె. నీవును నా వడకుఁగుబ్బలికిజని నీ నాథుని గూడి సుమంగలివై సుఖముగా నుండుము పొమ్ము.

అహ—రామచంద్రా! మహాప్రసాదము.

రామ—మంచిది పొమ్ము. (అహల్య నిష్క్రమించును.)

విశ్వా—రామచంద్రా! మిథిలానగర మిచ్చటికి కర్ధయోజనమందున్నది.

చ॥ జనకుని యాగముస్సనగ ♦ చయ్యన రండిక జాగుసేయకే
వనము నతిక్రమించవలె ♦ వాసపురంబును జేరి నిత్తఱిన్
గనుగొన నంధకారమిక ♦ గప్పదొడంగెడి నంతెగాక స
న్మునివరులందఱేగిరి ప్ర ♦ మోదముతోడుత యజ్ఞశాలకున్॥

రామచంద్రా! జాగుసేయక రండు పోదము (నిష్క్రమింతురు).

తృతీయ రంగము—మిథిలానగరము: జనకుని యాగస్థానము.

(కొందరు మనులును వివిధదేశాధీశులును నాసీనులై యుందురు).

జన—మంత్రీ! జన్నముకొఱకు సకల మునిజనులిదివరకే వచ్చియుండిరి. శంకరుచాపమెత్తి నా ముద్దుపట్టిని గ్రహించుటకై సకలదేశాధీశులును విచ్చేసిరా?

మంత్రి—మిథిలేశా!

సీ॥ మాళవ, కేరళ, ♦ మగధాంధ్ర, సౌరాష్ట్ర
పాంచాల, బర్బర ♦ పార్థివులును
సింధు, వంగ, కళింగ ♦ సింహళ, శక, గౌళ,
కాశ్మీర, బాహ్లీక ♦ కాశి, పతులు
కురు, కరూశాది ♦ కోసల, కొంకణ,
కొంకణ, పాండ్యాది ♦ కుతలవరులు
భోజ, కుళింద, కాం ♦ భోజ, కుంతల, చోళ,
లాట, చేది, మరాట ♦ రాజులెల్ల,

తే॥ గీ॥ వచ్చియుండిరి కొల్వున ♦ కచ్చెరువుగ
ముచ్చటలు మీర మీసుత ♦ నిచ్చటికిని

వచ్చునట్టులఁ జేయుడీ ♦ సచ్చరిత్ర
జనక భూపాల సద్గుణ ♦ గణ సుశీల ॥

(అంత రామలక్ష్మణ విశ్వామిత్రులు పునః ప్రవేశము)

జన—గాధినందనా! నమస్కారము.

విశ్వా—దీర్ఘాయురస్తు.

జన—తే॥ గీ॥ గాధి నందన! నాయాగ ♦ కార్యమునకు
వచ్చితిరి నేడు ధన్యుండ ♦ వసుధనాదు
యాగఫలమిప్డు పండె జూ, ♦ యతికులేంద్ర!
జన్మము సమాప్తి నొందించి ♦ చనుఁడు మీరు ॥

సంయమీంద్రా!

ఉ॥ భూరిబలాఢ్యు లీశిశులు ♦ బుద్ధికి బెద్ద లో కేవలము స్థూలురో
ధీరులు వీరలిర్వు రిన తేజులె ♦ వారికి పుత్రులయ్య ? యా
కారముఁ జూడఁజూడఁగను ♦ కన్నులపండువు గల్గెనయ్య? స
ద్గౌరవమొంచి జెప్పుడిఁక ♦ గాధితనూభవ మీకు మ్రొక్కెదన్ ॥

విశ్వా—జనకమహారాజా! వీరు రామలక్ష్మణు లనువారు. అయోధ్యాపురవాసులు. ఇనకులోద్భవుండైన దశరథమహారాజు కుమారులు. వీరలు

ఉ॥ తాటకి రూపుమాపి, ఘన ♦ దర్పితుఁడైన సుబాహునిన్ వడిన్
గాటికి బంచి సత్వరము ♦ గౌతమపత్నికి శాపమోక్షమున్
ధాటిగఁ జేసి తాపసులము ♦ దంబున వచ్చిరి నీ గృహంబునన్
జాటఁగనున్న శంకరుని ♦ చాపము నెక్కిడఁ జూచి యుత్తరిన్ ॥

జన—చిత్తము. అట్లుసే జేయవచ్చును (సభజూచి)

ఉ॥ భూపకుమారులార! కడు ♦ భూరిపరాక్రమశాలులార! యీ
చాపము నెక్కువెట్టగల ♦ క్షత్త్రియనాథున కిత్తుజానకిన్
నాపయిగూర్మినించి యిట ♦ నల్వురిలో భుజవిక్రమంబునన్
పాపలు పెద్దలంచనక ♦ పట్టిన పట్టున నెక్కువెట్టుడీ ॥

పూజ్యులగు రాజకుమారులారా! తీవ్రగతి నికార్యమునకు నుద్యుక్తులు గండు.

రామ—గురువరా! అనుజ్ఞ నొసంగుడు.

విశ్వా—రామా! సద్గుణస్తోమా!

గీ॥ ధనువుచేపట్టి యెల్లరి ♦ మనము లలర
నారి బిగియించి శస్త్రముల ♦ భాగ్యమునను
జేయుమీ రామ! యెల్ల జే ♦ జేలువొగడ
రాముఁడితఁడు కోదండ ♦ రాముఁడంచు.

రామ—చిత్తము. లోకారాధ్యులగు నో మునిపుంగవులారా! సర్వసంపత్పరిపూర్ణులగు నో కుంభినీధవులారా! సెలవొసంగ వేడుచుంటి. (అనిమొత్తబోవును)

(5 అనుబంధము)

విశ్వా:—గీ॥ కదలబోకు వసుంధర! ♦ కాస్యపిం దగం
బట్టుకొమ్మ నాగేంద్ర! భూ ♦ ఘనులం బట్టు
కొమ్ము కూర్మమ! శివుని చా ♦ పమ్ము నెక్కు
వెట్టుచున్నాడు రామ భూ ♦ విభుసుతుండు॥

(రాముడు విల్లెక్కిడబోవ మధ్యమువిరుగును. సీత పూలహారము రాముని మెడలో వేయును. రాజులు పోవుదురు.)

(6 అనుబంధము.)

మునులు—శ్లో॥ జయతు జయతు రామా! జానకీచిత్తకామా!
జయతు గిరిశమిత్రా! సారసాప్తాబ్జనేత్రా!
జయతు శుభచరిత్రా! శ్యామలోపేతగాత్రా!
జయతు భక్తకల్పా! సర్వరాజేంద్రతల్పా!

జన—మంత్రీ! శ్రీరాముని యవక్రపరాక్రమంబెల్ల వర్ణించుచు అయోధ్యాపురంబున కొక శుభలేఖ నిట్లు వ్రాయుము. మీ పుత్రరత్నమగు శ్రీరాముడు శంకరుచాపముం దునిమి సర్వమునిజననృపాలసమ్ముఖమున దుత్తీర్ణుడయ్యెగాన నా పుత్రికయగు జానకినిచ్చి వివాహముసేయ నిశ్చయించితిని. మీద తమరు పుత్రమిత్రామాత్య పరివార బంధుసహితంబుగా మిథిలాపురికి విచ్చేసి పరిణయము నిర్వర్తింతురుగాక, అనివ్రాయుము.

మంత్రి—చిత్తము. (అని లేఖవ్రాసి దేవా చిత్తగించుడు.

తే॥ గీ॥ రాజరాజేంద్ర పూజ్యులై ♦ గ్రాలుచున్న
పంక్తిరథునకు జనకుండు ♦ ప్రణుతిజేసి
వ్రాసికొన్నట్టి శుభలేఖ ♦ వరుసవినుడు
మిథిలలో మాకు క్షేమంబు ♦ మీకు శుభమె॥

అవక్రపరాక్రముండైన మీ తనయుండు చిరంజీవియగు శ్రీరామభూపాలున కస్మత్పుత్రికయగు సీతాదేవినిచ్చి చైత్రశుద్ధ నవమి భానువాసరంబున పగలు పదునాలుగు ఘడియలమీదట పూర్వఫల్గునీ నక్షత్రయుక్త మిథునలగ్నమున వివాహముచేయ పెద్దలు నిశ్చయించినారుగాన మీరు పుత్రమిత్రామాత్య పరివార సహితముగా మిథిలానగరమునకు దయచేయ ప్రార్థితులు.

మిథిలానగరము. } ఇట్లు, భవద్విధేయుడు,
జనకుడు.

జన—మంత్రీ! యీ శుభలేఖ నయోధ్యాపురంబునకు బనిచి యిక్ష్వాకుకులోద్ధార కుండైన దశరథేశ్వరుని మిథిలానగరమునకు వచ్చునట్లు సేయుము.

మంత్రి—చిత్తము అట్లనే జేసెద.

జన—యతికులేంద్రా! రామచంద్రా! కల్యాణమండప మలంకరింప దయసేయుడు.

రాము—చిత్తము. గురువరా దయచేయుడు. (అందరు నిష్క్రమింతురు.)

(అవనిక జారును.)

(వశిష్ఠ, విశ్వామిత్ర, దశరథ, సీతా రామ లక్ష్మణులు పునఃప్రవేశము)

రాము—గురువరా! అల్లదే అటుజూడుడు.

తే॥ గీ॥ నభముజూడగ కప్పుతో • నటుకారె
గతినిగానక మది చప • లత వహించి
జంతు వితతి వాతోద్ధూత • జలధరముల
భాతి జెదరి కుయ్యిడుచుండె • బహువిధముల॥ 23

గురువులారా! దేశమెల్ల నంధకారబంధురంబయ్యె. (ఆలకించి) యేమీ యీ సవ్వడి ధనుష్టంకార మొనర్చుచుండిరి ఇట్టి ఘోరారణ్యమునం దీ యర్ధరాత్రమున నెవ్వరీ ధనుష్టంకార మొనర్చుచున్నారు?

(కోపముతో పరశురాముడు ప్రవేశము) (7 అనుబంధము)

రాము—అయ్యా! నమస్కరోమి.

పరశు—మత్త॥ ఓరి శంభుని పాతచాపము • నొంచినాపనివింటి నీ
ధీరతంబాగడంగఁ జాలిన • ధీరులీ భువిలేరు, హా
ల్వారబారక నాదుసింగిణి • నాడెమొప్పఁగద్రుంచి నీ
పేరు ధారుణి నిల్పుకొమ్మిక • విక్రమాఢ్యుడ వైనచోఁ॥

రాముఁడ నేనుండ వేరొండురాముఁ డుండదగునా! నన్నును నాచాపమును నతిస్వల్పముగా నెంచుచుంటివా? ఇద్ధరాచక్రంబెలు ధరాధపుల తలల నిరువదియొక్కమారు ఖండించి స్వర్గమునకు సోపానము లమర్చితి. విలువిద్యయందు శంకరునోడించి మించితి. ఇట్టి పేరుఁడనగు నాకు చెల్లుగాని రామశబ్దము నీకు సార్థకమగునా? జనకునింట పుచ్చిన సింగిణి యనుకొంటివా విరుచుటకు? వేయేల? కదనమునకు రమ్ము. లేకున్న నొక్కపరి కేల్మోగిచి పొమ్ము.

రాము—అయ్యా, భార్గవరామా!

గీ॥ మునులయందున సద్గురు • మూర్తి వనుచు
పుడమిసురలందు సుచరిత • పుణ్యుఁడనుచు
మిక్కిలినిగాని మీమది • ముఖ్యమటుల
నున్న నే నాజసేయుఁగ • నున్నవాఁడ॥

రామ — చిత్తము. లోకారాధ్యులగు నో మునిపుంగవులారా! సర్వసంపత్పరిపూర్ణులగు నో కుంభినీధవులారా! సెలవొసంగ వేడుచుంటి. (అని యెత్తబోవును)

(5 అనుబంధము)

విశ్వా:—గీ॥ కదలబోకు వసుంధర! • కాశ్యపిం దగం
బట్టుకొమ్మా నాగేంద్ర! భూ • ఫణులఁబట్టు
కొమ్ము కూర్మమ! శివుని చా • పమ్ము నెక్కు
వెట్టుచున్నాడు రామ భూ • విభుసుతుండు॥

(రాముడు విల్లెక్కుడబోవ మధ్యకువిరుగును. సీత పూలహారము రాముని మెడలో వేయును. రాజులు పోవుదురు.)

(6 అనుబంధము.)

మునులు — శ్లో॥ జయతు జయతు రామా! జానకీచిత్తకామా!
జయతు గిరిశమిత్రా! సారసాప్తాబ్జనేత్రా!
జయతు శుభచరిత్రా! శ్యామలోపేత గాత్రా!
జయతు భక్తకల్పా! సర్వరాజేంద్ర తల్పా!

జన — మంత్రీ! శ్రీరాముని యవక్ర పరాక్రమంబెల్ల వర్ణించుచు అయోధ్యాపురంబున కొక శుభలేఖ నిట్లు వ్రాయుము. మీ పుత్రరత్నమగు శ్రీరాముడు శంకరుచాపముం దునిమి సర్వమునిజననృపాలసమ్ముఖమం దుత్తీర్ణుడయ్యెగాన నా పుత్రికయగు జానకినిచ్చి వివాహముసేయ నిశ్చయించితిని. మీరద తమరు పుత్రమిత్రామాత్య పరివార బంధుసహితంబుగా మిథిలాపురికి విచ్చేసి పరిణయము నిర్వర్తింతురుగాక, అనివ్రాయుము.

మంత్రి — చిత్తము. (అని లేఖవ్రాసి దేవా చిత్తగించుడు.

తే॥ గీ॥ రాజరాజేంద్ర పూజ్యులై • గ్రాలుచున్న
పంక్తిరథునకు జనకుండు • ప్రణుతిజేసి
వ్రాసికొన్నట్టి శుభలేఖ • వరుసవినుడు
మిథిలలో మాకు క్షేమంబు • మీకు శుభమె॥

అవక్రపరాక్రముండైన మీ తనయుండు చిరంజీవియగు శ్రీరామభూపాలున కస్మత్పుత్రికయగు సీతాదేవినిచ్చి చైత్రశుద్ధ నవమి భానువాసరంబున పగలు పదునాలుగు ఘడియలమీదట పూర్వఫల్గునీ నక్షత్రయుక్త మిథునలగ్నమున వివాహముచేయ పెద్దలు నిశ్చయించినారుగాన మీరు పుత్రమిత్రామాత్య పరివార సహితముగా మిథిలానగరమునకు దయచేయప్రార్థితులు.

మిథిలానగరము. } ఇట్లు, భవద్విధేయుడు,
జనకుడు.

జన—మంత్రీ! యీ శుభలేఖ నయోధ్యాపురంబునకు బనిచి యిక్ష్వాకుకులోద్ధారకుండైన దశరథేశ్వరుని మిథిలానగరమునకు వచ్చునట్లు సేయుము.

మంత్రి—చిత్తము అట్లనే జేసెద.

జన—యతికులేంద్రా! రామచంద్రా! కల్యాణమండప మలంకరింప దయసేయుడు.

రాము—చిత్తము. గురువరా దయచేయుడు. (అందరు నిష్క్రమింతురు.)

(అవనిక జారును.)

(వశిష్ఠ, విశ్వామిత్ర, దశరథ, సీతా రామ లక్ష్మణాదులు పునఃప్రవేశము)

రాము—గురువరా! అల్లదే అటుజూడుడు.

తే॥ గీ॥ నభముజూడగ కప్పెతో ♦ నంటుకాఁగె
గతినిగానక మది చప ♦ లత వహించి
జంతు వితతి వాతోద్ధూత ♦ జలధరముల
భాతి జెదరి కుయ్యిడుచుండె ♦ బహువిధముల॥ 23

గురువులారా! దేశమెల్ల నంధకారబంధురంబయ్యె. (ఆలకించి) యేమీ యీ సవ్వడి ధనుష్టంకార మొనర్చుచుంటిరి ఇట్టి ఘోరారణ్యమునం దీ యర్ధరాత్రిమున నెవ్వరీ ధనుష్టంకార మొనర్చుచున్నారు?

(కోపముతో పరశురాముడు ప్రవేశము) (7 అనుబంధము)

రాము—అయ్యా! నమస్కరోమి.

పరశు—మత్త॥ ఓరి శంభుని పాత్రచాపము ♦ నొంచినావనివింటి నీ
ధీరతంబొగడంగఁ జాలిన ♦ ధీరులీ భువిలేరు, పౌ
ల్వారబారక నాడుసింగిణి ♦ నాశమొప్పఁగద్రుంచి నీ
పేరు ధారుణి నిల్పుకొమ్మిక ♦ విక్రమాఢ్యుఁడ వైనచోఁ॥

రాముఁడె నేనుండ వేరొండు రాముఁడుండఁదగునా! నన్నును నాచాపమును నతిస్వల్పముగా నెంచుచుంటివా? ఇద్ధరాచక్రంబేలు ధరాధిపుల తలల నిరువదియొక్కమారు ఖండించి స్వర్గమునకు సోపానము లమర్చితి. విలువిద్యయందు శంకరునోడించి మించితి. ఇట్టి వీరుఁడనగు నాకు చెల్లుగాని రామశబ్దము నీకు సార్థకమగునా? జనకునింట పుచ్చిన సింగిణి యనుకొంటివా విరుచుటకు? వేయేల? కదనమునకు రమ్ము. లేకున్న నొక్కపరి కేల్మొగిచి పొమ్ము.

రాము—అయ్యా, భార్గవరామా!

గీ॥ మునులయందున సద్గురు ♦ మూర్తివనుచు
పుడమిసురలందు సురుచిర ♦ పుణ్యుఁడనుచు
మొక్కితినిగాని మీమది ♦ ముఖ్యమటుల
నున్న నే నాజిసేయఁగ ♦ నున్నవాఁడ॥

పర—అటులనా? పాపము యెంత కనికరముదలంచితివి. మునిజనులైన నేమి? నీవు రాజవంశ సంభూతుడవై క్షాత్రధర్మము నిలుపుకొన దలచితివేని రణమ్మునకు రమ్ము. లేకున్న నమస్కరించి పొమ్ము.

రాము—ఆ! యేమీ? భార్గవరామా! కదనమందు నమస్కరించవలెనా?

ఉ॥ పాఱుడ నిన్ను ద్రుంచినను । పాతకమంచు మదింకలంచితిన్
గాఱులు ప్రేలెదే భళిర । కయ్యమునన్ దెగటాటివాఁడవే
ధీరుఁడు రాముఁడంచనక । తేలికగా ననుజూచెదార ఛీ!
పోరొనరించినన్ వశిగఁ । బొందెదు స్వర్గపదంబు నిత్తరిన్॥

(అని శరము విడుచును.)

(అంత పరశురాముడు దండప్రణామము గావించి)

గీ॥ నీదు మహిమంబెఱుంగక । నేనుచాల
మేరమీరుచు బల్కితి । మేదినీశ
నీవు శ్రీవిష్ణుమూర్తివి । నిగమవేద్య
నాదు తప్పులు సైరించు । నతులొనర్తు॥

రామచంద్రా! నేను మహేంద్రాద్రికిం జని నారాయణచరణంబు శరణంబుగా కాలము గడపెద, సమ్మజ్ఞ యొసఁగుఁడు.

రాము—మంచిది అటులనే పొండు.

(పరశురాముడు నిష్క్రమించును)

రాము—గురువులారా! చాల తడవయ్యె. పోవుదమురండు.

విశ్వా—అటులనే పోదము.

(అందరు నిష్క్రమింతురు.)

ప్రథమాంకము—సంపూర్ణము.

శ్రీ

సంపూర్ణ రామాయణము.

ద్వితీయాంకము

ప్రథమరంగము - అయోధ్యానగరము.

(వశిష్ఠ, దశరథ, సుమంత్రులును, కొందరు మునులును కూర్చున్నారు.)

దశ—గురువరా! మునిపుంగవులారా!

తే॥ గీ॥ సకల భోగంబులను గంటి ♦ సరసగతిని
పెద్దకాలంబు నేలితి ♦ పృథ్వినెల్ల
సుగుణనిధులని పేర్గాన ♦ దగినయట్టి
పుత్రులను గంటి నిగమ స ♦ మూహముగను॥

క॥ సుతులందు నగ్రజుండును
మతిమంతుడు ధీరుడైన ♦ మా రామునకున్
హితముగఁ బట్టముఁగట్టగ
మతిదలచుచు నుంటినయ్య ♦ మౌనివరేణ్యా॥

నేనిప్పటికి వయోవృద్ధుడనైతి. కిరీటభారమును భరింపఁజాలకున్నాడ. కాన శ్రీరామునకు బట్టముఁగట్టి విశ్వవిశ్వంభరాభరంబెల్ల భరింప నాతని నియోగింప త్రికాలజ్ఞులగు తమ సెలవు గోరుచుంటి.

వశి— గీ॥ రమణ గుణాఢ్యుడు శ్రీరఘు ♦ రాము బిలిచి
పరగ నీ కోర్కెఁ దెల్పి మీ ♦ రిప్పుడె వేడ్క
నతని సమ్మతిఁ గైకొని ♦ యనల మనము
కార్యమారంభమునఁ జేయఁ ♦ గడగఁ దగును॥

దశ—చిత్తము. ఎవడురా అక్కడ.

సేవ—అయ్యా, సేవకుడు.

దశ—ఓహో! శ్రీరాముని నిటు దోడ్కొనిరమ్ము (సేవకుడు నిష్క్రమించును).

వశి—దశరథ మహారాజా! శ్రీరాముని యభిప్రాయము నెరింగినపిదప నట్టి కార్యమున కుపక్రమించవలెను సుమీ.

దశ—చిత్తము. అదిగో శ్రీరాముడిదే వచ్చుచున్నాడు.

(రాముడు ప్రవేశము)

రాము—త్రికాలవేదులగు మునిపుంగవులారా! అభివాదనము. జనకా ! నమస్కారము.

ముని—విజయోస్తు. విజయోస్తు.

దశ—శీఘ్రమేవ రాజ్యాభిషేక ప్రాప్తిరస్తు. తనయా!

ఆ॥ వె॥ పెద్దవాడనైతి । పృథ్వీభరంబింక
మోయజాలనయ్య । పుత్ర! మరియు
నీకు కీర్తినొసగి । నా కన్నులారంగ
గాంచగోరి పిలువ । బంచినాడ॥

ఇందుకు నీ యభిమతం బెట్టులుండెనో నెరింగింపుము.

రాము—జనకా! నేను నీయభిప్రాయంబు నతిక్రమించి వేరుగ నడతునా! నీ యభిమతమే నా యభిమతము.

ముని—మేలు రామచంద్రా, మేలు. పలుకదగిన మాట పలికితివి.

దశ—మునివరులారా! వింటిరికదా! సుగుణ సమ్మతి ఇక తమయాజ్ఞ యెట్లుండెనో సెలవీయ వేడుచున్నాడ.

వశి—శ్రీరామమూర్తి సెలవయిన వెనుక మాయాజ్ఞ వేరుగనుండునా? శుభస్య శీఘ్రమ్మనినట్లు వెంటనే పట్టాభిషేకమహోత్సవము గావింపుము. నేటికి మూడవ దినమందే శుభముహూర్తము గలదు.

ముని—ఔను రాజా! తప్పక యట్లు గావింపుము. మాకనుష్ఠాన కాలంబగుచున్నది. పోయి వచ్చెదము.

(మునులు నిష్క్రమింతురు).

దశ—రామభద్రా! పట్టాభిషేకోత్సవ ప్రయత్నములు చేయుటకు మనము త్వరపడవలసి యున్నది. పోవుదము రమ్ము.

రాము—చిత్తము. (నిష్క్రమింతురు).

(మంథర ప్రవేశము)

మంథ—(తనలో) ఈ రాజసభలో నేడు జరిగిన ప్రసంగము నంతను ఈ చెంత నుండి నేను వినుచున్నాను. అట్లుపొంచి యితరుల రహస్యములు వినుట నా స్వభావము.

ఇప్పుడు రామునకట పట్టాభిషేకమట. ఇంతటి శుభకార్యము నేను జూచి యోర్వఁగలనా? నాకనులోర్చునా? ఇదిగాక రాముని పేరు వినఁగానే నాకు అరికాలిమంట తలకెక్కుచుండును. ఇపుడేమి సేయుదును?

తే॥ గీ॥ రాము డనఁగను నామది । రగులుచుండు
రగిలి నేనేమిచేయుదు । రాజసుధీరు
నేమి సేయుదు? నావల్ల । నేమికాదు?
తొల్లి ననుమోదె సభలోన । నుల్లసముగ॥

అప్పటినుండియు రాముని వంచింపవలెనని మనమునఁ దలఁచుచుంటిని. సమయము రాదయ్యె. చిన్నప్పటినుండియు నాస్వభావము దుస్స్వభావమైనను సమయము రానిది దుస్స్వభావ మక్కరకు వచ్చుఁగాయని మిన్నకుంటి. నా స్వభావమేమన.

సీ॥ నామాటలను విని । నమ్మినవారికి
సిగపట్లు పట్టఁగాఁ । జేయఁగలను
అనతికాలంబులో । వినతులు గావించి
బుద్ధికలంగఁగాఁ । బోరఁగలను
అరచేత వైకుంఠ । మటుచూపి నమ్మించి
గురుశుభంబులు చెడఁ । గొట్టఁగలను
దాంపత్యములు వీడ । దంపిపెట్టి రగిల్చి
బలె సెబాసన వేరు । పరచఁగలను

తే॥ గీ॥ తల్లిబిడ్డల నెడబాపి । దయలమాపి
అన్నదమ్ముల నేస్తంబు । సున్నఁజేసి
తలల పగఁగోయునంతటి । దౌష్ట్యమైన
జేతులారంగఁ బొంగుచు । జేయఁగలను॥

కైకేయికి సైతము నాలో సగమంశమున్నది. ఎట్లయిన రామునికి పట్టము గట్టకుండఁగ జేయించెద. ఇంక జాగుసేయరాదు. కైకయాంతి పురంబునకుఁ జని కలవి లేనివి కల్పించి కయ్యము బెంచెద.

(అని నిష్క్రమించును.)

ద్వితీయరంగము - కైకమందిరము.

(కైక మందిరమున ముసుగిడి నేల పరుండును. దశరథుడు ప్రవేశించును.)

దశ— (తనలో) విద్యుత్కాంతులీను నా దేవేరి సౌధరాజ మేలొకో యంధకార బంధురమై నేఁడు కన్పట్టుచున్నది.

ఉ॥ సారస హీనమౌ కొలను ♦ శారికలార్పని పంజరంబు ని
స్సారము జెందు చందురుడు ♦ నాహిణిలేని తురంగశిక్షమేల్
సారసవైరిలేని సుని ♦ శం బడవిన్ విరజల్లు చంద్రికల్
పోలికనుండె నంగణపు ♦ పొల్పుసుమంతయు గాన మిప్పుడున్॥

(ఆశ్చర్యముతో) యేమీ యొక్కచేటికైన గానరాకున్నదే!

(దిక్కులుచూచి)

తే॥ గీ॥ కోపమునబూని కైకేయి ♦ కోర్కెలేమి
దీరనట్టుగ శయనించె ♦ దీనదశను
రత్నమణిమయభూషల ♦ రక్తిపిడి
మైల వలువలు ధరియించి ♦ మందిరమున.

దేవేరి యిట్లుకినుకం బూను కారణ మేమైయుండును. (ఆలోచించి) సహజ కోపస్వభావులకు అన్నియు నేరములుగనే కన్పట్టును. (దగ్గరజేరి) దేవీ,

చ॥ అలుకవహింపనేల మలి ♦ నాంబరముల్ ధరియింపనేల ని
శ్చలముగనుండ నేల మెయి ♦ చాయ గృశింపంగ గుందనేల చిం
తలంబడి కాగ్రినేలం గల ♦ దానివచింపగ జాగికేల స
ల్లలిత ముఖాబ్జమిత్తరి వ ♦ శత్వము వారంగనేల భామినీ॥

మదగజయానా! దీనవదనారవిందవై చింత క్రాంత చిత్తముతో వంతలకు లోంబడనేల? నీ కపరాధమొనర్చిన దుష్టస్వభావు లెవ్వరైనను సరే తప్పక శిక్షించెదను. దాచక చెప్పుము.

సీ॥ సవతులు నిన్ జూచి ♦ చౌకచేసిరో చెప్పు
శిక్షింతువారలం ♦ జింతమాని
దాసదాసీజనుల్ ♦ తప్పు చేసిరటన్న
తలలు దుర్గించెద వారి ♦ తలపుదీరంగ
పాటింపకయె పెరల్ ♦ మాట మీరిరటన్న
దండించెదను వారి ♦ దత్తణంబ
యాభరణములపై ♦ నాశయుండిన జెప్పు
కోర్కెదీరంగ దెత్తుం ♦ గాదువలేక

తే॥ గీ॥ లేక నాయెడ నపరాధ ♦ లేశమున్న
జెల్పి క్షమియించి బ్రోవుమీ ♦ తెల్లముగను
తప్పులన్నియు సైరించు ♦ మొప్పులుగను
వగలంబొగులంగనేల నో ♦ వనజవదన॥

(అని పట్టుకొనబోవును) (9 అనుబంధము)

కైక—(కోపముతో)

తే॥ గీ॥ పురుషు లెన్నెన్నొ మాటలిం ♦ పుగను జెప్పి
యక్కరలు దీర నావల ♦ నతివ మొగము
జూచరను సామ్య మిచ్చోట ♦ నేడుదెలిసెఁ
జనుము కౌసల్యయింటికి ♦ జనుము చనుము॥

దశ—ఓహో. ఇదియా నీ కోపకారణము! ఇందువదనా,

తే॥ గీ॥ పేరునకు నెంచ కౌసల్య ♦ పెద్దభార్య
ప్రేమయంతయు నీకడ ♦ పెరుగుచుండు
యాసునను బల్కుదు గాని ♦ యిప్పుడేను
సర్వమును నీదికాదె ని ♦ శ్చయము సుమ్ము॥

కైక—ఈ యుక్తులకేమి లెండు.

దశ—ఇందు యుక్తులేమున్నవి? నీవడిగిన ప్రాణముసైత మిచ్చింతును.

కైక—ప్రాణములనైన నిచ్చెదరా.

దశ—ఆహా. ముమ్మాటికి తప్పక యిచ్చెదను.

కైక—మంచిది. నాథా! తొల్లి నే సంగరవిజయము గాంచినప్పుడు వరములిచ్చెద నని పల్కియుంటిరిగదా.

దశ—అవును, యిచ్చెదనని పల్కియుంటి.

కైక—అప్పుడు నేనావరములను వలయునప్పుడు కోరెదననియు సత్రితెఁ దయసేయ వలయుననియు కోరియుంటిని. అందులకు దేవరవారు అంగీకరించిరి నాటివర ములు నేడీయవలయు. ఇచ్చెదరా?

దశ—సఖీ! యింతమాత్రమునకా యింత గొడవ? తప్పక యిచ్చెదను.

కైక—నాథా యిచ్చెదనని చేతిలో చేయివేయుడు!

దశ—తన్వీ, చేతిలో చేయివేయవలయునా? ఈ దశరథుఁ డాడితప్పువాఁడా? దశర థుఁడే కాదు, ఈతని వంశజు లెవ్వరైన నసత్యము లాడియుండిరా? ఇదిగో యిటువినుము. (10 అనుబంధము.)

ఉ॥ భానుఁడు త్రోవదప్పినను ♦ భానుకులంబు కలంత జెందినన్
సూనులు మాపులైన ధన ♦ శూన్యత గల్గిన రాజ్యమంత ని
ర్మానుషమై చనం బోయినను ♦ మానక వార్ధిధులింకిపోయినన్
చానరొ బల్కువాఁడనె దయ ♦ సత్యపువాక్కులు జిహ్వఁ గోసినన్॥ 31

కైక—నాథా, అట్లయిన నాకీ వరములీయవలయు.

తే॥ గీ॥ పట్టభద్రునిఁజేయుఁడీ ♦ భరతు నొకట
పంపి రాముని వనములఁ ♦ బదియునాల్గు

వత్సరములుండఁ బంపుడీ ♦ వసుమతీశ
నేను గోరెడువరము లి ♦ వేను రెండు॥ 14

మనోహరా! నాకీ రెండువరము లొసఁగుఁడు. అంతియె చాలు. తృప్తి నొందెద.

దశ—హా! రఘురామా! నీలమేఘశ్యామా! సజ్జనస్తోమా! నా చిన్నితనయా! నిన్నేగతి నెడఁబాయుదురా తండ్రీ! (కోపముతో) ఓసీ! మాయలాడీ! యెంత ఘోరము గావించితివే! కైకా! నీ పల్కులు వినినది మొదలు నాగుండె లవసిపోవుచున్నవే. వేరొండుగోరుము. కాదన్న,

తే॥ గీ॥ నీవు గోరినయట్టులె ♦ నిక్కముగను
పట్టభద్రుని జేసెద ♦ భరతసుతుని
రామచంద్రుని వనికంపి ♦ బ్రతుకజాల
రెండవ వరంబుకోరకు వే ♦ రొండు వెదకి॥

అయ్యో నీమాట తలఁచినంతనే నాగుండె వకావకలగుచున్నది.

కైక—నాథా! మీరు వరము లియ్యకున్న నాకంత చింతలేదుగాని ఇక్ష్వాకు కులమున మీరు జనించి యనృతమాడి కులమంతయు నపవిత్రము జేసెదరని మనమున గుందుచుంటిని.

తే॥ గీ॥ అనృత మాడుటకంటె వే ♦ రఘములేదు
స్వాంతమందు నిజంబె యుం ♦ చంగవలయు
సత్యమును మీరు విడనాడ ♦ జగతిజనులు
నవ్వరే చుల్కఁజేయరే ♦ నాథ మిమ్ము॥

నాథా! మిమ్మేమైన నే వరములఁ గోరియుంటినా! తమంతట తామే యొసఁగెదమంటిరి. పిదప వగలఁబొగిలిన నేమి లాభము?

దశ—ఆహా కైకా! యెంత అవివేకవుదానవే! లోకోద్ధారకుండగు శ్రీరాముని వనముల కనుపుమని పట్టుబట్టితివి. హా! రామా! జితభార్గవరామా! నిన్నెట్ల రణ్యమునకు బొమ్మందు నోయీ! నాచిన్నియన్నా! నీవు సింహాసన మధిష్ఠించి రాజ్యము చేయుచుండ కన్నులారఁజూతు ననుకొంటినిరా. తండ్రీ! కుహకీపాపి కైకయగు నీ పిన్నమ్మచే ఘోరాటవుల పాలుగ వలసివచ్చెనా! హాహా!.

తే॥ గీ॥ కొల్వులోపల నాముద్దు ♦ కొడుకి నిన్న
నేల నేలుమటంచును ♦ నేడువల్క
మరల నీరేడు వర్షముల్ ♦ మమ్మువీడి
యడవుల జరించుమంచు నె ♦ ట్లాడు నకట!॥

హా! దైవమా! యినకులోద్ధారకుని కాంతారాంతర వాసునిగాఁ జేయ

నెంచితివా? హా! తండ్రీ! తండ్రీ!

గీ॥ వైరము వహించ మేమెంతె । వారమయ్య
బాలు నీకిత్తు కానల । పాలుజేసి
క్రూరు నిటువంటి వానిని । కుమతి నన్ను
నేల బ్రతికించి తీవు స । ర్వేశ భువిని ॥

ఉ॥ చంపుము దైవమా యిపుడు । సత్వర సన్నిక జాలి బూనకే
పెంపు వహించు సూర్యకుల । వీరుని కానలకంపఁబూని నా
కొంపనుముంచె కైక, యిట । కోమలగాత్రుని రామమూర్తినిక్
బంపి యికేల ప్రాణముల । పైభ్రమ? యింట మెలంగు టెట్టులో?

హా! తండ్రి రామా!

గీ॥ నన్ను విడనాడి పోదువా । సన్నుతాంగ
నిన్నుఁ గన్నాని కైకేయి । సిలిఁదప్పి
నగ్గినిడికొనె కనులలో । హద్దుమీరి
నన్నుగావర వేవేగఁ । జిన్ని తండ్రి ॥

హా! కౌసల్యా గర్భవారాసిసోమా! రామా! (అని మూర్ఛిల్లును)

(తెరజారును.)

(రాముడు ప్రవేశము)

రాము—(తనలో) నా పినతల్లి కైకమ్మ నా తండ్రియగు దశరథేశ్వరుని రెండు వరములు కోరెనట. అందు మొదటిది భరతుని రాజ్యాభిషిక్తుని జేయుటయు, రెండవది నారచీరెలు ధరించి నేను పదునాల్గు వత్సరములు కానలఁగాలము గడుపుటయు. నాజనకుడు సత్యవాక్య ధురంధరుఁడగుటచే అందులకు సమ్మతించి నాయుమ్మకోర్కె దీర్చెనట. ఇప్పుడు నేను జనకు నాజ్ఞవహించి పదునాల్గు వత్సరము లరణ్యమందు వసింప నేగవలయు గాన నా జననిని దర్శించి నాయమ్మ యనుమతివడసి మౌనివేషము ధరించి పోయెద. ఈ కర్ణకఠోరమగు వార్తవిని మాయమ్మ కౌసల్యాదేవి యెంత విలపించునో గదా. అయినను జెప్పక తప్పదు. జాగుసేయక పోయి సెలవు గోరెద.

(రాముడు నిష్క్రమించును.)

తృతీయ రంగము - కౌసల్యా మందిరము.

(మునివేషమున రాముడు పునఃప్రవేశము)

రాము—అమ్మా! నమస్కారము.

కౌస—తనయా! రాజ్యాభిషేకమస్తు. (చూచి) ఏల వికారవేషము ధరించితివి తండ్రీ?

రాము—ఇంకను మా యమ్మకు తెలియదు గాబోలు. ఈజాడ తెలియఁగించిన శోకమును మితిలేక ననుభవించును. అయినను చెప్పకతప్పదు. చెప్పెదగాక! అమ్మా నేను (11 అనుబంధము)

చ॥ జనకుని సత్యవాక్యమును । ధర్మస్థలినిల్పగ నాత్మనెంచి కా
ననముల కేగఁగా దలఁచి । నాకు సమస్తస్ఫూర్తి నల్పువాడ నో
జనని! శుభోన్నతుల్ గనగ । జాలిన దీవనవెల్లనిచ్చి న
న్ననునయమొప్ప బంపుము । రయమ్మున కైక వరమ్ము దీర్పగన్॥

అమ్మా పిన్నమ్మగారికి మాజనకుఁడు తొల్లి రెండువరము లిచ్చియుండె నట. అందు మొదటిది భరతునకు బట్టము గట్టుమనియు, రెండవది నారచీరలుధరించి నన్ను కానల కనుపుమనియు కోరెనట. అందుకు తండ్రిగారు చింతాక్రాంత మనస్కులై యుండుచుండిరి. జనకుని సత్యవాక్యము నిలుపుచు పిన్నమ్మగారి మనోరథము దీర్పఁదలచి కానల కేగెదగాన సెలవొసంగుము తల్లీ.

కౌస—హా దైవమా! నా నోముఫల మీరీతిగా ఫలింపజేసితివా? నేను చిరకాలము గొడ్డురాలుగానుండి కన్నుల కరవుదీర నొక్కపుత్రుని గన నోరువలేక పోతివా? హా! తండ్రీ! సుగుణాభిరామ!

మత్తకోకిల (12 అనుబంధము.)

కౌస— ఏలరాజ్యము లేలసంపద । లేల తేరు లికేలరా
బాలచంద్రునిబోలు నిన్నిఁక । బాసినంతనె పుత్రకా॥
రాము— కాలకర్మముచే లభించెడు । కష్టకాలము దప్పునే
వేలరీతిగ నేడ్చెదేలను । వేగమానుము తల్లిరో॥
కౌస— కన్నతండ్రి పురంబువీడియు । కానకంబున కేగఁగాఁ
దిన్నగామది నెట్టునిల్పుదు । ధీనిధీ దగఁ దెల్పుమా॥
రాము— ఎన్నగా పితృవాక్యపాలన । నెంచనట్టి కుమారకుం
డున్ననూ మరి లేకయుండిన । నొక్కటేకద తల్లిరో॥

(అంతట లక్ష్మణుడు కోపముతో ప్రవేశము)

లక్ష్మ—ఆ యేమీ! యెంతదూరము తిరిగినను మా యన్నగారు కన్పింపరు! కానల కేగియుండిరో (ఇటుచూచి) హా! రామా! నీలమేఘశ్యామా! మిమ్ము దర్శించుభాగ్యము ఈ మందభాగ్యునకు లభించునా? ఓసీ! ద్రోహీ! కైకా! నీ సుతునకు బట్టముఁగట్టవలెనా? (13 అనుబంధము)

చ॥ పరపర వ్రేలితో నీసుతుని । బాహుబలంబున, నిన్ను జ[illegible]
గరకరి వా యొనర్చుపలికి । నన్నిపి యడమువచ్చునాం నే

మరకతము గాలబాఱి మెదను ♦ మాయలమారి యికెందు జొచ్చెదా
ఎరబరికట్టు కోకిలల ♦ నేఁ గడనేర్చక యుండువాఁడనే?

రామ:—అన్నా లక్ష్మణా! నీవిట్లు భీకరాకృతినిబూన కారణమేమి చెప్పుమా?

లక్ష్మ—అన్నయ్యా.

సీ॥ కైక నిన్నడుబట్టి యీ ♦ ఖడ్గమునకు
నర్పణముచేసి కసిదీర్తు ♦ నవసరముగ
దోసకార్యమ్ము కొడిగట్టె ♦ మోసకారి
యెంతకైన హంతకులు స్త్రీ ♦ లినకులేశ॥

అన్నయ్యా! కైకయిట్టి కృత్రిమ వరములు గోరవచ్చునా? యిట్టి పాపిని ఖండించినను పాపమనరాదు. అన్నయ్యా! సెలవొసంగుము. కైకను ఖండించి వచ్చెదను!

రామ:—అనుజా లక్ష్మణా! ఏల యిట్లు బలికెదవు?

(14 అనుబంధము.)

ఉ॥ భూతమునీకు సోకినదొ ♦ పూర్తిగ పైత్యము నెత్తికెక్కెనో
పాతకమంచునాక మధు ♦ పానముచే మదికప్పియుంటివొ
మాతనుగూర్చి యిట్టులభి ♦ మానమువీడుచు దూలనాడెదా
లాతిమె యిట్లు పల్కుటకు ♦ లక్ష్మణ! యిప్పుడి చేయఁబాడియే?

లక్ష్మణా! భరతుడు నాయెడ నధిక భక్తుడు. అట్టివాని నిందించుట నీకు తగవుకాదు. ఇంక శాంతమూనుము.

(అంత దశరథ, సుమిత్ర, కైక, సీతలు ప్రవేశము).

రామ:—తమ్ముడా మన జననీజనకులిటు వచ్చుచున్నారు. నమస్కరింతము రమ్ము.

లక్ష్మ—చిత్తము.

దశ—కుమారులారా!

తే॥ సీ॥ వనములందుండు డంచు న ♦ వ్వనజభవుడు
ఫాలతలమున లిఖియించె ♦ పాపి మీకు

రామ:— ధాత నిట్టుల దూషింప ♦ దగునె తండ్రి!
పూర్వమందు నేజేసిన ♦ పుణ్యమిదియె॥

సుమి:—హా! తనయులారా! పదునాలుగు వత్సరములు మీరు ఘోరాటవుల దిమ్మరుచుండ మేమీరీతిగా నీ యయోధ్యయందు సుఖమనుభవించువారము మిమ్ము బాసిన పిదప మాకీ సౌఖ్యభాజనమేల తండ్రులారా!

రామ—అమ్మా సుమిత్రా!

తే॥ గీ॥ పదియు నాల్గు వత్సరములే ♦ పగిదిఁజూడ
పదియునాలుగు దినములౌ ♦ పడతిమాకు
సుమి— తండ్రి యీలాగుబల్కుట ♦ తగదు తగదు
వర్షములు రోజులెట్లగు ♦ వనరుహాక్షి॥

తండ్రీ నీపితృభక్తియే నిన్ను గాపాడు. పోయిరమ్ము.

రాము—అమ్మా! కౌసల్యా! సెలవొసగుము.

కౌస—మంచిది తండ్రీ! పోయిరమ్ము. నీ సత్యమే నిన్ను గాచుగాక.

రాము—(కైకనుజూచి) తల్లీ కైకమ్మా! సెలవొసగుము.

కైక—శీఘ్రమే పోయిరమ్ము. సత్యమునిలుపవలెనుగదా ?

రాము—సోదరా లక్ష్మణా! నిన్నెడబాయవలసి వచ్చినది. నిలువుము. శాంతముతో నుండుము. నేనింక పోయివచ్చెద.

లక్ష్మ—ఏమీ! నిన్నెడబాయుటా! యిచట నిలుచుటా! శాంతమున నుండుటా! ఎంత చిత్రము. అన్నా యిన్నిమాటలేల? నేను నీతోడనే వచ్చెదను. నీవు గట్టిగ నెడబాయుమనునెడ నే నీశరీరమునే యెడబాయుదును.

రాము—(తనలో) ఈతనిరాక ననుమతింపక తీరదు. కానన్న నీ సౌమిత్రి నిజముగ మేనుదొరంగగలడు. (ప్రకాశముగ) మంచిది సోదరా, నీవును వచ్చెదవా? యింట నుండవా? అయిన రమ్ము. చాల కష్టము సుమా.

లక్ష్మ—అన్నా తమరే కష్టములకోర్వ నే నోర్వజాలనా? వచ్చెదను.

సీత—(తనలో) నానాథుడు నన్ను విడచి కాననభూమికి బోయెదరు గాబోలు! నా నాథుని బ్రార్థించి పదసేవజేయు నీ దాసురాలిని దోడ్కొనిపోవునట్లు సెలవు కోరెదను. (ప్రకాశముగ) నాథా మీదాసురాలిని నైతము గొని పోవ బ్రార్థించెద. దేవరవా రనుగ్రహింతురుగాక. (15 అనుబంధము)

రామ.—దేవి. (16 అనుబంధము)

సీ॥ కఠిన కంటకమయ ♦ కాననంబులెగాని
జనులుండు పట్టణ ♦ సమితిగాదు
శరభ శార్దూల ని ♦ ర్ఘర నాదములెగాని
పరువగు శుకపిక ♦ ధ్వనులుగావు
కంద మూలాదుల ♦ గాల్చి తినుటెగాని
షడ్రసోపేతాన్న ♦ సరణిగాదు
చీకాకుగానుండు ♦ చెట్టుచేమలెగాని
వర్తింప కేళికా ♦ వనముగాదు

తే॥ గీ॥ పడఁతి నీ నేడ యడవుల ! నడచు టెడ
బడలెదవు ఇమ్మి యచ్చట ! నడుగు లిడఁగ
మగుడివచ్చెద గడువు వే ! మరలి చనఁగ
భామ! నీమది గన్గోలు ! పడక నిలుము॥

మరియు నో భూజాతా! జలజమిత్రుని ధాకలకును సలిలధారల చలికిని నోర్చి చరించవలయు గాన నీ విప్పటనే దాసదాసీ జనంబులతో నుండుము.

సీత—నాథా.

సీ॥ న్యాయమా యిది సాంద్ర ! దాయమా పరిబాయ
శ్రేయమా నీకిది ! శ్రీనివాస
నేరమా యిటుబాడ ! భారమా నాయెడ
వైరమా నీకు నో ! వనజనయన
చందమా కనుల కా ! నందమా యిది జనా
నందమా నింద నా ! కుం దనర్ప
కోపమా రాసేయు ! పాపమా కృపజూపు
నాపయి, నన్ను మీ ! దాపుజేర్చి
తే॥ గీ॥ ధైర్యమును వీడనిప్పుడు ! గార్యమౌనె
జాలమేలను? జనకభూ ! జాతకిపుడు
హస్తమున వెంటవచ్చెన ! ట్లానతిమ్ము
రామ రఘురామ పట్టాభి ! రామనామ!

రాము—దేవి! యేమి యిట్లుకోరెదవు? ఇంత సాహసము చెల్లునా?

సీత— ద్వి॥ ఓ రాజరాజేంద్ర ! యో రామచంద్ర
ఈ రామ నిటువీడు ! టెట్టిన్యాయమ్ము.

రాము— జానకీ! యిటులాడ ! సరసమే భువిని,
కానన దిరుగాడఁ ! గారాదు స్త్రీలు.

సీత— అగ్నిసాక్షిగను న ! న్నమరుల యెదుట
లగ్నంబునందు ఘా ! లాక్షునివిల్లు
విరచియు బెండ్లాడి ! వేడ్క నయోధ్య
పురి జేర్చి యిటువీడి ! పోవంగదగునె.

రాము— నీ నుడి సత్యమే ! నిన్ను నే వనికి,
మానిని! కొనిపోవ ! మనసొప్పకుండె.

సీత— మిముువీడి భూజాత ! మితిలేనిచింత
గామున్కైన తనువును గోల్పోక మనునె.

కౌస— హా! సీత యెటులాడ । గానోర్వగలము
మా సన్నిధినినుండు । మా ప్రాణధనము
(రాముని జూచి) హా రామ! హా రామ! । అయోధ్యారామ
కారడవులకేగు । కదలిపోయెదరె!
లక్ష్మ— అమ్మరో సెలవు మా । కతివేడ్కనొసఁగు
సమ్మతి బోదుము । సత్కృపజూడు
దశ— నేను పాపుడ తండ్రి । నీయెడ జాల
మానుగ కైకతో । మంతనమాడి
నిన్ను గోల్పోయితి । నిమిషంబులోన
చిన్నగా వనికేగి । తిరిగి రమ్మిటకు
సుమిత్ర— రామ! లక్ష్మణ! సీత! । రయమున దిరిగి
క్షేమమ్ముగా రండు । క్షితినేలుకొండు
రామ— చిత్తము మాయమ్మ! । శీఘ్రమే తిరిగి
వత్తుము నీదయ । వలన నయోధ్యకు
దశ— శాశ్వత మీరలె । సీతతోగూడి
ఇచ్చటికే రండి । హితమటి యండ్రి!
కైక— నాథా! యీ రద్దియేల? ఇంత నగచుచు మీరిచ్చు వరములు మాకేల?
తే॥ గీ॥ వరము లీయంగలేదని । పల్కు చాలు
చాలు నంతియె సత్యంబు । సాగిపోదు
బ్రతికియుండిన బలుసాకు । బడసితినుచు
భరతుడును నేను వనికేగి । బ్రతుకలేమె॥
దశ— కైకా యింతపని జేసితివి. ఇంకను నీకోర్కె దీరలేదా?
రాగమాల

సీ॥ శ్రీరాగమున జిక్కి । చింతసేయక కైక
కోరిన వరములు । గానుమటంటి
మోహనాకార! నీ । ముద్దుమోమునుజూచు
భాగ్యహీనుండనై । బ్రతుకనుంటి
భూపాల పుత్రుల । పుడమినేలక వన
భూమినేలుమటంచు । పోవుడంటి
తోడి వారలకారు । దౌర్భవలెనుండు ని
న్నరయంగన్నులులేక । నడలుచుంటి

తే॥ గీ॥ భూరికల్యాణ మందంచని ♦ పురజనములు
సంతసించిరి యెంతలో ♦ వంతగంటి
భైరవీపతికృపచేత ♦ పరమపురుష
సుఖము చేకూరుమీ రందఱ ♦ జూడుమంటి॥

రాము—తండ్రీ!

ఉ॥ అమ్మనుదూర కయ్య యిది ♦ యంతయు నావిధి కర్మమయ్య జూ
(తల్లులతో) సమ్మతి మాకు దల్లులరు ♦ చాలిన సాధ్వులు లేరుగాన చి
న్నమ్మను దూరకండి మది ♦ వ్యాజముగానక యుండు డమ్మరో!
యిమ్మగ దమ్ముడే ధరణి ♦ నేలగ జాలెడు పాత్రుడౌననన్॥

తలిదండ్రులారా! చిన్నమ్మయగు కైకమ్మగారిని మిగుల గౌరవముగా జూచుచుండుడు! ఆయమ్మపై గానంతయైన సీసు జూపకుడు. అమ్మా! కేకయ రాజపుత్రీ! భవదిచ్ఛానుసారముగా సెలవొసంగుము.

కైక—కుమారులారా! నావరములు చెల్లించుటచే నాచంద్రార్కము ఖ్యాతిగాంతు దురుగాక.

రాము—చిత్తము. పోయెదము జననీ—దేవీ, లక్ష్మణా! పోదమురండు.

కైక— గీ॥ తరి లక్ష్మణ! కైకేయి ♦ కూళయనుచు
కినుక బూనకు సుఖము మీ ♦ కును ఘటించు
(సీతపై చెయివైచి) నేడు మాయత్త కైకేయి ♦ చూడలేక
మిమ్ము వనికంపెననుచని ♦ మదిం దలంపకు॥

భూజాతా! సుఖముగా పోయిరమ్ము.

సీత—చిత్తము.

(అని అందఱు నిష్క్రమింతురు.)

ద్వితీయాంకము సంపూర్ణము.

శ్రీ

సంపూర్ణ రామాయణము.

తృతీయాంకము.

ప్రథమరంగము - కైక అంతఃపురము.

(భరత, శతృఘ్న, వశిష్ఠుల ప్రవేశము.)

భర—ఏమీ? పట్టణరాజమంతయు శోభదఱిగి వెల్వెలబాఱియున్నది. రాజమార్గము లన్నియు భీతిదాయకంబున కాలవాలమై యొప్పుచున్నవి. నగరియం దెచ్చట జూచినను మంగళతూర్యధ్వనుల సవ్వడిలేక కాళరాత్రివలె నిశ్శబ్దముగ నున్నది. ఏమికతమై యుండునోపు? మాతల్లి నారసి గ్రహించెదగాక!

(కైక ప్రవేశము.)

భర—తల్లీ! పట్టణ మిట్లుండుటకు గారణమేమి చెప్పుమా.

కైక—కారణమా.

చం॥ వరములు రెండు, నీగురుడు ♦ వైభవలీల నొసంగె పూర్వమీ
దిరమతి నవ్విఁగోరుట కి ♦ దేతఱి, నిన్నిట పట్టభద్రునిన్
సరసుల రామలక్ష్మణుల ♦ సత్వర కాననసీమ కంపుచున్
స్థిరముగ మన్వవర్షముల ♦ ద్రిమ్మరఁ బంపుదటంచు, వేడితిన్॥

ఇట్లు కోరియుంటిని. అందులకు మీ తండ్రిగా రంగీకరించి సీతారామలక్ష్మణుల నరణ్యమునకు బంపిరి. వారు పోయిన సప్తదివసంబులకు మీ తండ్రిగారు దివికేగిరి. ఇప్పు డిప్పట్టణ మేల నేలిక లేక యరాజకమై శోభ దఱిగియుండె. నా వరద్వయమున నొందుదిరి. ఇఁక రెండవది నిన్న రాజ్యాభిషిక్తుని జేయుటకు మిగిలియుండె. రాజ్య మిట్లరాజకంబుగా నుండ రాదు? కావున నీవు సత్వరము రాజ్యభారమును గ్రహింపుము.

భర—ఓసీ! చండాలి ?

(17 అనుబంధము.)

ఉ॥ నాలుక వ్రియ్యలెప్పుడగు ♦ నాథునిఁబంపితి, వన్నవమ్మలన్
బాలను సీతనుఁ గవనికి ♦ బంపితి యిచ్చట నెట్లు నిల్చితో
తాలిమి రామలక్ష్మణుల ♦ తాపసరూపెటుఁజూచితీవు? మా
పాలిటి మృత్యుదేవతగ ♦ వచ్చితి వక్కట మోటు రక్కసీ!
తే॥ గీ॥ సిగ్గులేక యీరాజ్యంబు ♦ సేయుమనుచు
జెప్పుచుండిన నినుజూడ ♦ చేటుగల్గు
ముండ రక్కసి! గదచేత ♦ మొత్తి నిన్ను
విందుఁజేయుదు జూడుమీ ♦ విహగతతికి॥

అయ్యో దైవమా! పరమ పాతకియగు నీకై కడుపున జన్మించుట నా పురాకృత కర్మమేకదా? ఓసీఘాతకీ! యింత కార్యంబుజేసి యిందరి యెదుట నెట్లు తలయెత్త సాహసించితివె?.

చ॥ బుధులగు రామలక్ష్మణుల ♦ భూసుర పూజ్యుల, వీడి నేనటుల్
పదపడి యయ్యయోధ్యపురి ♦ పాలనజేయఁగలాడ? మీదిజా
కథ గనలేక ఘోరతర ♦ కార్యముజేసినదాన వైతివే,
మదమున కన్నుమిన్నగక ♦ మర్మముబెట్టితి వోసిరక్కసీ॥

ఓసీ! నీవు నాపాలిటి కనుభూతమవుగాని తల్లివిగావు? నీ తనువు నీ కరవాలముచే ఖండించెద జూడుము. (నరకబోవును).

శత్రు—(అడ్డమువచ్చి)

(18 అనుబంధము.)

తే॥ గీ॥ శాంతము వహించు మోయన్న, ♦ శౌర్యమూని
అమ్మ నిటుఁజంపు టన్యాయ ♦ మార్యవినుతి!
మాతృవధదోషము లభియించు ♦ మనకు గాన
నిట్టి క్రూరకార్యము సేయు ♦ టేల? వలదు.

అన్నయ్యా! నామనవి నాలకింపుడీ! ఇక్కార్యమునకు సాహసించిన రామచంద్రుఁడు మాతృహంతకులమగు మనలజూడ నిచ్చగింపడు.

కైక—నాయనా భరతా! నీకుగాను

మ॥ పరుషం బుంటకుము బాడుసేసితిని నే ♦ పాపంబు నార్జించితిన్
వసతులన్ శూన్యముగాగ నేనిపుడు దవా ♦ ర్యంబైన నిందన్ భువిన్

వనవిహారంగ వహించి తిప్పఁగిడి, నా ♦ ప్రారబ్ధమిట్లయ్యెఁగా
గసవుఁగ మేయఁగఁబోయె బుద్ధిహీనమి, దుః ♦ ఖంబొంద నేమయ్యెడుఁ?

అయ్యో? మంథర దుర్బోధలచే నాకెట్టి సంకటములు కలిగినవి? వీని మ్రోలనిలిచితినేని నన్ను బ్రతుకనీయదు. నే వేగమ చని కౌసల్యాదేవి పాదములపైఁబడి నన్ను క్షమింప వేఁడుకొనియెద.

గీ॥ పరుల సౌఖ్యంబులనుజూచి ♦ పాపమతులు
గీడు సేయంగఁజూతురు ♦ గూఢముగను,
దాన నాశమ్ముగల్గు, త ♦ ధ్యమ్ము, గౌర
వమ్ము, కీర్తి, సుఖమ్ము, పూ ♦ జ్యమ్ము సుమ్ము॥

నే నిప్పుడేపోయి కౌసల్య నాశ్రయించెద. (నిష్క్రమించును.)

భర—మాయన్న కానలకేగు కాలమున నన్నెంత దూరెనో కదా! నేనెట్టు లాతని గాంతు? క్రోధస్వామియగు లక్ష్మణస్వామి నాపై నెట్టి యాగ్రహము జూపుచుండెనో? ఎట్లయినను నరణ్యములకుంజని సీతారామలక్ష్మణుల బ్రార్థించి మరల పురప్రవేశము గావించెద. తమ్ముఁడా? సుమంత్రామాత్యాది పౌరులకొందర నాయత్తపరచుము. నేను కౌసల్యాదేవి కడకేగి ఆయమ సెలవునొంది వచ్చెద. అయ్యో దైవమా? కౌసల్యాదేవి నన్ను జూచిన తోడనే, పట్టభద్రుఁడా, వచ్చితివాయని శిరమునేలవైచుకొనవలసినదే కదా? హావిధీ! పురజనులెల్లరు నన్నెంత దూరుచుండిరో కదా! యెవరెట్లనుకొనిన నేమి? సర్వాంతర్యామియగు శ్రీరాములకే సర్వము దెలియును. సోదరా! సుమంత్రాది మంత్రులను నింక కొందర పురజనులను ముందు నడిపింపుము.

శత్రు—చిత్తము. (నిష్క్రమించును).

ద్వితీయ రంగము—చిత్రకూటప్రాంతారణ్యభూమి.

(సీతా రామ లక్ష్మణులు నారచీరలతో ప్రవేశము.)

(19 అనుబంధము)

రాము—తమ్ముఁడా లక్ష్మణా! యీపుడమిజాత కమఁడప్పు నడుచుటచే నొడలుబడలి తనువు తెలియక నిదురించుచున్నది చూచు? కనుక నే నిద్ర సుఖమెఱుంగదని నుడివెదవు?

సీ॥ అంతిఃపురంబుల ♦ నలరెడు సీతన్వ
కాంతారభూముల ♦ గ్రిందవలసె
కనకాంబరంబులు ♦ కట్టుచుప్రాణేశ
వల్కలములధరిం ♦ పంగవలసె
హంసతూలికపాన్పు ♦ నందు బండెడు సాధ్వి
కఠినేలను నిద్రిం ♦ గాంచవలసె
పంచభక్ష్యాన్నముల్ ♦ భక్షించు భామిని
కందమూలములతో ♦ కుందవలసె

తే॥ గీ॥ నరుణకాంతి మెరుంగని ♦ యతివమిన్న
మండుగాడ్పు నెండలో ♦ నుండవలసె
చెలుల గానంబులకు సంత ♦ సిలెడుచాన
ఝిల్లికాధ్వనులకు నుల్ల ♦ సిల్లవలసె॥

లక్ష్మణ—ఔరా! పాప మింతను మేల్కాంచియుండలేదు. నడచుటవలని శ్రమ చేతనేకదా? (పైనజూచి)

సీ॥ పూర్ణేందువదన నీ ♦ భూపుత్రిగాదకే
జగముబ్రోచెడి సూర్య ♦ చంద్రులార
జనకరాట్పుత్రి నీ ♦ సాధ్వినిబ్రోవరే
యతి కృపారసముంచి ♦ యమునులార
దశరథుకోడలి ♦ దన్విఁబోషింపరే
వనవాసులౌ మూని ♦ వర్యులార
రాముని దేవేరి ♦ రక్షింపగాలేరె
శిలంబుగల్గు ది ♦ క్పాలులార

తే॥ గీ॥ నగములార! సుభారవ ♦ ఖగములార
భిల్లదారలార! లతామ ♦ తల్లులార!
యడవిజనులార! మోరాజ ♦ హంసలార!
కావరే సీత నిటమీద ♦ కనికరమున॥

లక్ష్మ—అన్నయ్యా! సర్వసుఖము లనుభవించు ఈ జనకజ మిగుల సుకుమారి యగుటచే కష్టముల కోర్వజాలక యిట్లు బేలయయ్యో? (ఆకసమువంకజూచి) అన్నయ్యా! అటు జూడుడు.

(సీత లేచి కూర్చుండును.)

గీ॥ ధూళి దశదిశలను నిండె ♦ దోహదముగ
వినగనయ్యెడు కలకలా ♦ వేశరవము

శత్రులెవ్వరో భాగాగ్ని ♦ భావ, గ్రొవ్వి
వచ్చుచున్నట్లు తోచె నీ ♦ వనమునకును॥

(మరల పైకిఁజూచి) అన్నయ్యా! నిక్కముగా నిట్లే జరుగునని నిశ్చయించి తిని.

సీత—మరదీ, లక్ష్మణా?

గీ॥ తిండియును నిద్రయును లేక ♦ యుండు నీకు
నిట్లు విపరీతముగ దోఁచు ♦ నేమొ కాని
నీవు వచియించినది చూడ ♦ నిక్కమనుచు
బుద్ధి దలపోయఁజాల నో ♦ ముద్దు మరది॥

లక్ష్మ—అమ్మా జానకీ? మీరిట్లు సెలవీయవలదు. నిక్కముగా శత్రువు లెవ్వరో వచ్చుచున్నారు. (అని నలుదెసలుఁజూచి) తెలిసినది, తెలిసినది. అన్నయ్యా! యేమి యీ కాలమహిమ? (20 అనుబంధము.)

ఉ॥ పన్నుగ మింట నుత్తరపు ♦ వైపున నెర్రని ధూళిగప్పె జూ
కన్నన కైకజుండు, రణ ♦ రంగమునన్ మనలం జయింప న
త్యున్నత సైన్యసంఘముల ♦ నొయ్యన తోడ్కొనివచ్చుచుండె నో
యన్న! యనుజ్ఞ నిమ్ము తని ♦ నాహవభూమిని ద్రుంతు జయ్యనన్॥

అన్నయ్యా! వానికేమి యపచార మొనరించియుంటిమి? రాజ్యరమను ఏకచ్ఛత్రాధిపత్యముగా నేలుకొమ్మనినను వానికిఁ దనివిసనక మనల జంపనెంచి వచ్చుచుండె. కానల బ్రతుకుదమన్నను నీ దుష్టాత్ముఁడగు భరతుఁడు మనల బ్రతుకనిచ్చునట్లు లేదు. దేవా! వాఁడు రాజ్యమేలు సమయమున మనమున్న యెడల మనలచే నెట్టి హీనకార్యముల చేయించుట కుపక్రమించునో కదా? అన్నయ్యా! భరతుఁడు నీచస్వభావుఁ తో ముచ్చటించుటకైన నిచ్చగొనఁడని పలుమారు బలికియుంటిరే? ఇప్పటికి వాని చరిత్రమంతయుఁ దెల్లమయ్యెనా? అయిన నిప్పుడు మిగిలినది లేదు.

రాము—తమ్ముఁడా! క్రోధోద్దీపితమానసుఁడవగుటచే, గుడ్డివానికి దగంబంధకారబంధురంబైనట్లు, భరతుని నిర్మలమనఃపద్మము గుర్తెరుగక విపరీతముగా బల్కుచుంటివి. ఎన్నిసారులు వలదన్నను క్రోధమును బెంచుచుంటివిగాని తగ్గించుట లేదు. లక్ష్మణా! యిదియే కడసారి మాట! యిటు వినుము?

చ॥ భరతుని, ధర్మవర్తనుని ♦ భవ్యచరిత్రుని భక్తియుక్తునిన్;
బరుసము లాడుచుంటి విది ♦ భావ్యమె పాపము కాదె లక్ష్మణా!
ధరణిని నాకొసంగుటకు ♦ దాన్నిట వచ్చుచునుండె బ్రాద్ధనల్
బరువడి సేయుచున్ హృదయ ♦ పద్మమునన్ ననుఁ బొల్చి భక్తితోన్॥

లక్ష్మణా! శాంతివహింపుము. మరియు నేటి ప్రభాతమునఁగనిన స్వప్నమందు మన భవనమంతయు భస్మమైనట్లును పరివారమెల్ల సమసిపోయినట్లును నమంగళములఁ గంటిని. ఇందలి చెడుగులు వెంటనే ఫలించునని తోచుచున్నది. (అనిదీనతఁ జూపును)

సీత—నాథా! ధైర్యమూనుడు. పరమేశ్వరు డీ యమంగళముల వమ్ముచేయుగాక!

లక్ష్మ—ఈ స్వప్నఫలములు పుత్రశోకమున మునిగిన తండ్రిగారిపై బారవుకదా? భరతుఁ డిటే వచ్చుచున్నవాడు. అన్నయా! భరతుడు వచ్చులోగా ప్రాతఃకాల కృత్యంబులఁ దీర్చుకొనుటకు నదీతీరమునకుఁ బోదము.

రాము—అట్లనే చేసెద? నేడేలనో నామానస మమితశోకమును బొందుచున్నది. కారణ మేమైయుండును.

(నిష్క్రమింతురు.)

తృతీయరంగము - అరణ్యము.

(కైక, కౌసల్య, సుమిత్ర, భరత, శత్రుఘ్నులు, గొందరుపౌరులు ప్రవేశము.)

భర—అమ్మా కౌసల్యా!

సీ॥ అపరంజిగద్దెపైఁ ♦ నధివసించెడువాడు
దర్భాసనంబున ♦ దనరుచుండె
పీతాంబరములచేఁ ♦ బెంపుగాల్పెడివాడు
వల్కలధారియై ♦ వరలుచుండె
సమహంసతూలికా ♦ శయ్య నుండెడివాడు
కఠినంపు నేలపైఁ ♦ గ్రాలుచుండె
నమృతాన్నరసముల ♦ నారగించెడివాడు
కందమూలములతోఁ ♦ గడుపుచుండె

తే॥గీ॥ నడవులందున దిరుగాడ ♦ నరిగె బడము
లట్టి సుఖభోగి నిటుచేసె ♦ కట్టడివిధి
యొండసోకున కసుగంది ♦ యుండెమోము
కాల విపరీతమున గష్ట ♦ కాలమబ్బె॥

అహా దైవమా! నన్నింత పాపినిగాఁ జేసితివి. నా సోదరుని యిడుముల జూచుచు జీవించవలసివచ్చెఁగదా?

(లక్ష్మణుడు ప్రవేశము.)

లక్ష్మ—(భరతుని కౌగలించుకొని)

తే॥ గీ॥ నీ స్వభావము గనలేక ♦ నేనుమిగులఁ
దిట్టితిని, జంపఁబూనితి ♦ చెట్టనగుచు
నీసువృత్తముఁ గనుగొంటి ♦ నింకమీఁద
నాయొనర్చిన తప్పులె ♦ న్నకుము భరత॥

సోదరా! ఆగ్రహాగ్రహమావరించి మేనుమరచి నీయందపచారమునెంచిన యీ మూర్ఖుని క్షమింపవలయు.

భర—అగ్రజా! లోకోద్ధారకులగు మిమ్ము నిట్టి కష్టముల గల్పించిన నన్ను మీ శరధారలచే ద్రుంపక నన్నే క్షమింపుమని పల్కుచుంటిరా? (అని పదములపై బడును.)

(రాముడు, సీత ప్రవేశము.)

భర—అన్నా! నమస్కారము

('21 అనుబంధము.)

గీ॥ లేశమైన దుర్దోషంబు ♦ లేదులేదు
నీపదాబ్జముల్ నమ్మితి ♦ నిక్కముగను
దాముఁడొగిఁజేయు తప్పులు ♦ దండమిడఁగ
దీరునను సామెతను మీరు ♦ స్థిరపరుపగ॥

దేవా! మాతల్లి యొనరించిన కార్యమే నెరుంగనైతి. నేనెరిగియున్న తమశత్రుడు పాత్రుడ

రాము—సోదరా! నీయందణుమాత్రమైన దోషము లేదని నే నెఱుంగుదును. నీ వంతగా జింతింపఁబనిలేదు. ఇపు డీ ఘోరాటవుల కేలవచ్చితివి? మన జననులేల సర్వాభరణవర్జితలై కన్పట్టుచున్నారు? తండ్రిగారికి కుశలమేగదా?

భర—(తనలో) అయ్యో! యేమిచెప్పుదును? (ప్రకాశ) అన్నయ్యా! పుత్రవియోగ దుఃఖభరముచే నాయనగారు దివికేగిరి.

రాము—హా! తండ్రీ. (మూర్ఛబడి కొంతసేపటికి లేచి)

గీ॥ పుత్రశోకభరమ్మున ♦ బుడమివీడి
స్వర్గమున కేగితో కటా ♦ జనక వేగ
నీవుమరణించుటాలించి ♦ జీవములను
ఘాయుండిన వేగఫీదరే ♦ ఘంటినకట॥

లక్ష్మ—అయ్యో తండ్రీ! పాపాత్ములమగు మమ్ము జూడ శంకించి స్వర్గము జేరియుంటిరా? హా! జనకా!

కౌస—నాయనా రామచంద్రా! మీతండ్రిగారు తమకు పూర్వమందు సంభవించిన శాపమును జెప్పుచు హా! తనూభవా! హా ఇనకులేశా! హా! రామచంద్రా! అనుచుమిగులశోకముతో బ్రాణముల విడచిరి

రాము—హా! తండ్రీ. దశరథేశ! (అని మూర్ఛిల్లును.)

వశి—కుమారా! రామచంద్రా!

చం|| సలిలములందు బుద్బుదము ♦ చంచలమై నశియించునట్లు భూ
స్థలిగల జంతుసంతతులు ♦ జచ్చుచు బుట్టుచు నుండజూడవే
తెలియుని వాని చందమున ♦ దీనతనొంది కృశించుటొప్పునే
మలినము నొంద నీమనసు ♦ మాన్యులు మెత్తురె చాలు రాఘవా!

రామచంద్రా! ధైర్యమూని ముందు నిర్వర్తించు కార్యముల నుపక్రమించుము.

రాము—చిత్తము.

సీత—అత్తయ్యా!

గీ|| కానలకు వచ్చునప్పుడు ♦ కనకమయ వి
భూషణాంబరములతోడ ♦ బోలుచుమిమ్ము
గంటి పార్వతివలె; నేడు ♦ కట్టడివిధి
జూపె మిమ్మిట్లు విధవాత్రి ♦ బాపగలమె||
ఎట్టి బెడిదంపు టిడుములు సంభవించె హా!

కౌస—అమ్మా భూజాతా! యిట్లు విలపించెదవు? నిక్కముగా బాపాత్ములము మేమే. కాకున్న మీచెంతనుండు భాగ్యము లభింపకుండుటయు, హృదయేశు గోల్పోవుటయునా? ఇట్టివిపత్పరంపరల జిక్కిమిగుల విలపించుచుంటిమి తల్లీ!

వశి—కుమారులారా! యెంతకాలము చింతించినను పితృశోకము చల్లారదు. స్నానమాచరించి పైతృకమున నుపక్రమించుడు.

రాము—

గీ|| మానిచంద్రిమ మీయాజ్ఞ ♦ మౌళిదాల్చి
జనకునకు నేను బురిసెడు జలమువినుచు

లక్ష్మ— తండ్రి నిన్నిపుడేరితి ♦ ధన్యుడౌదు
రగిలె శోకాగ్ని నామది రామచంద్ర||

అయ్యో గురువరా! తండ్రిగారి మనోరథ మీరీతిగా దీర్చగలను?..

భర—అగ్రజా! నాయందుగల దోషములు క్షమించి తమరాక కెదురు చూచుచున్న రాజ్యభారమును స్వీకరింపవలయునని యీ దీనుని ప్రార్థన.

కైక—తండ్రీ రామచంద్రా! యీ దురాత్మురాలి దోషముల క్షమించి రాజ్యభారమును గ్రహించి మాకుముప్పు తప్పింపుము.

రామ—అమ్మా! తామిట్లు సెలవీయఁదగదు. మాజనకుని మానస మేవిధమున దృప్తి నొందించగలను. చంద్రునికొక్క నూలుపోగన్నట్లు వారియాజ్ఞ నెరవేర్చెద.

భర—అన్నయ్యా! నేనును మీ సేవ జేయుచు వనములనుండెద.

వశి—కుమారా! అట్టి కార్యమునకు సాహసింపకు. నీకొక్క రహస్యము జెప్పెద వినుము.

గీ॥ రక్కసుల రూపుమాప శ్రీ ♦ రాముఁడిపుడు
వనమునందున బదునాల్గు ♦ వత్సరంబు
లుండవలెగాని నీవటు ♦ లుండరాదు
రాము పాదుకలనుగొని ♦ రాజ్యమేలు॥

నీ వధికభక్తుండవు. కాన శ్రీరామ పాదుకలంగొని సింహాసనంబునం దిడి నీవు యువరాజ్యాధికారము వహించి బూజనీయంబుగా రాజ్యంబు సేయుము. ఇందుల కెవ్వరును మారుపల్కరాదు.

రామ—గురునాజ్ఞ కందరము బద్ధులమే కదా? (అని పాదుకలిచ్చును.)

(భరతుడు పాదుకల శిరముపై నిడికొని)

భర— (22 అనుబంధము.)

ఉ॥ రాముని పాదుకల్ గొలుతు ♦ రాజ్యము సేయుదు మీయనుజ్ఞచే
బ్రేమముతోడ భూప్రజల ♦ బిడ్డలరీతిగ బ్రోచువాడ శ్రీ
రాముని నామసంస్మరణ ♦ రక్తి నొనర్చెద నెల్లవేళలన్
గామితముల్ ధరిత్రినిడగా ♦ నదిగాకిక వేరెయున్నదే!

త్రిలోకాధ్యక్షులగు నో రామచంద్రా! నీ పదదాసునికి సెలవొసంగవేడుచుంటి.

రామ—మంచిది సోదరా! పురప్రవేశము గమ్ము.

భర—గురుజనులారా! పురంబున కరుగుదము. యిచ్చట జాగుచేయరాదు.

(అంత కౌసల్య, కైక, సుమిత్ర, వశిష్ఠ, సుమంత్ర, భరత, శత్రుఘ్నులు నిష్క్రమింతురు.)

రాము—తమ్ముడా లక్ష్మణా! మనయునికి పురజనులకు దెల్లమయ్యె. గాన మీదట మనమిచ్చోటనే యున్న పురవాసులు మాటిమాటికి మనల దర్శింపవచ్చి మన వ్రతమునకు భంగము గావింతురు. మన మిక దండకారణ్యముజేరి యొక కుటీరమును నిర్మించుకొని కాపురముందము రమ్ము.

లక్ష్మ—చిత్తము.

రాము—భూజాతా! పోదమురమ్ము.

సీత—చిత్తము (నిష్క్రమింతురు) (అవనిక జారును)

తురీయరంగము—పర్ణశాల, సీతారామలక్ష్మణుల ప్రవేశము.

రాము—తమ్ముడా లక్ష్మణా! పూజ్యుఁడగు జటాయు దర్శనము లభించినది. దుష్టులగు జంబుకుమారాది రక్షసులఁ బరిమార్చితిమి. ఇక నీ యరణ్యమందు రక్షసులున్నట్టు గన్పించదు. మన మీ పర్ణశాలయందు జానకిని బహుజాగ్రతగాఁ గాపాడవలయును సుమా!

లక్ష్మ—చిత్తము.

(అంత శూర్పణఖప్రవేశము.)

శూర్ప—(కోపముతో) నాకుమారుని బరిమార్చిన రాజాధముం డీ యరణ్యంబున గాపురంబుండెనని మునిజనులచే విని యీ యరణ్యమంతయు ద్రిమ్మరితిఁ గాని వానిజాడఁ దెలియదయ్యె! నాదుష్టుఁడిప్పుడు కనుపించిన తొలిముద్దగ గబళించెద? ఓరీ రాజాధమా! యెందుంటివిరా? (అని కేకలువేసి నాల్గుమూలలు జూచి) ఈ ప్రాంతమున మనుష్యులున్నట్టు ఘ్రాణేంద్రియము జెప్పుచున్నది. నా యధముండే యిందు గాపురముండవచ్చు. అటుపోయిచూచెద. (రాముని సమీపించి) ఆహా! యేమి వీని సౌందర్యాతిశయము. వీనిజూడగనే దుఃఖమును, కోపమును దీరుటయేగాక! వీనిపై మోహ మగ్గలమగుచున్నది.

సీ॥ కమలదళంబుల ♦ కాదను కండోయి
గన్గొనగల్గెన ♦ గ్గలపువలపు
చంద్రుని హసియింప ♦ జాలెడు నెమ్మోము
గన్గొన దమకువెచ్చ ♦ గాడొడంగె
లతల సొరుకమించి ♦ యతిమోదమిడు కేలు
గవ గన మరుకేళి ♦ గవయుదోచు
హరిమధ్యమును గాంచి ♦ పరిహసించగఁ బూను
మధ్యంబుగన్గొన ♦ మమతఁ గొలుపు

తే॥ గీ॥ కాంతులీనెడు నీదేహ • కాంతిఁజూడ
నిందిరానీలంబులను గెల్చు • నితనిసాటికు
మోహమగ్గలమయ్యె నా • బుద్ధియందు
వీనిఁగూడిసుఖించెద • వేయునేల?॥

(అని దగ్గరఁజేరి)

సురుచిరాకారా! నీ నివాసస్థానమెయ్యది? నీతలిదండ్రులెవరు? నీ నామధేయమేమి? పరిపూర్ణముగా నెఱింగించితివేని పదపడి నా వృత్తాంతం బెఱింగించెద?

రాము—మాది యయోధ్యాపురంబు. తత్పురాధీశుఁడైన దశరథేశ్వరుని తనయులము. ఈబిడ నాసతీమణి మమ్ము సీతారామలక్ష్మణులందురు. ఇదియె మా వృత్తాంతము.

శూర్ప—రాజా! నేనొక రహస్యమెఱింగింతు వింటువా?

రాము—వినఁదగిన రహస్యమైనచో నట్లనే వినియెద.

శూర్ప—నేను

చ॥ బలిమిని బట్టి దేవతల • బాములఁబెట్టెడి దైత్యభర్తకుఁ
జెలియలఁ; బేరుశూర్పణఖ • జెప్పెడిదేమియు లేదు గాని నీ
చెలిమినిఁగోరి వచ్చితిని • చేరగరమ్మికఁ నీవనంబులోఁ
గలిసి సుఖంబు గాంచుదము • గాలము బుచ్చుట యింక భూవరా!

(అని పట్టుకొనఁబోవును)

రాము—ఆ. ఆ. ఛీ. ఛీ. (అని తొలఁగును)

శూర్ప—రాజా! నన్నుఁ గూడితివేని యెల్లవిధముల నీకు మేలొనఁగూర్చగలవాడను. ఖరాసురుఁడిటనే యధిక సేనాసమేతుండై యుండె. నీ విట్లొనర్చితివేని నేను నీవిద్యామొందు. (అని చేయి బట్టుకొనఁబోవును.)

రాము—ఛీ. నాదాపుఁజేరకు (అని తొలఁగును)

శూర్ప—ఓయీ!

ఉ॥ రూపమునందు మేల్మిగల • రూపసి నన్ను వరింపుమింక నీ
పాపపు జాతిమానిసిని • బాయుము జాగొనరించితేని సం
తాపముగల్గునమ్ము త్వరి • తంబుగ నీచెలి సోదరుల్ బడిఁ
గోపము బూంచి మ్రింగెదను • కోరికఁ దీర్పఁగ రమ్ము వేడుకన్!

నీసోదరుని నీయాలిని మటుమాయఁజేసెద! ఇందుకు సమ్మతించుము. పదపడి యేకాంతమున మదన శరాకరాళముల మనముల కొన్ని సుఖింతము.

రాము—శూర్పణఖా!

గీ|| అన్నివిధముల మేలు ల • క్ష్మణ్ణ నీవు
కోరినటులైన నతఁడు చే • కొనును నిన్ను
మన్మథక్రీడలను దేల్చి • మనుచుఁగాన
నీకుఁదగుజాణయాతఁడే • నిక్కమబల||

కావున! నట్టి రూపవయోలావణ్య సుగుణములు గల లక్ష్మణ కుమారునిగోరుము.

(అంత శూర్పణఖ లక్ష్మణునిచెంతకుబోయి)

శూర్ప—బావా లక్ష్మణా! వింటివా మీయన్నగారిమాట!

లక్ష్మ—ఓసీ రక్కసీ!

ఉ|| మూడు జగంబులందధిక • పూజ్యుడు రాముఁడటంచు బల్కుటల్
చేదెకో నీవెఱుంగవె వి • శేషము నన్ వరియించ దేలనే,
పొందవటంచు నందముల • పోవు వటంచునుగాంచి యాతఁడున్
గాఢపుప్రేమ నిన్ వలచుఁ • గా నదిగానక యిట్లుబల్కెదా||

కావున నో శూర్పణఖా! నిన్ను రాముఁడుగోరి యుండుటచే నాకు వదినవైతివి గావున మారుబల్కక రామునికడకుం జనుము.

సీత—(నవ్వును).

శూర్ప— గీ|| నన్ను గన్గొని నీవిట్లు • నవ్వ నేల?
సరసమెరుఁగని యట్టి నా • సవతి నీకు
పొగరు కనులకు నెక్కె జు • మ్మ గణితముగ
మ్రింగెదను జూడుమో సీత • మిట్టిపడకు||

(అని సీతపై బడ రాముడు పట్టుకొని తమ్మునిజూచి)

రాము—లక్ష్మణా!

క|| క్రూరులు దుష్టాత్ములు నగు
వారలతో నవ్వ బల్కుట • వలదెప్పుడు ని
ష్కారణముగ నేరము లిడి
యీరామను మ్రింగజూచె • నిటు క్రోధమతిన్||

ఇట్టి మిట్టిపాటుగల యీరక్కసిని విరూపింజేసి పనుపుము. ఓసీ శూర్పణఖా! మా లక్ష్మణ కుమారుని వెంటజనుము నీకోర్కెదీర్చును.

లక్ష్మ—చిత్తము. రాకసి రమ్ము!

(నిష్క్రమించి మరల వచ్చును)

శూర్ప—(ముక్కు చెవులుగోసి రక్తముతో) ఓరోరీ! రక్కసులెల్ల మాయల మారులన్న రక్కసులనుమించి రాజులే మాయలమారులైరి? నన్ను నమ్మించి వంచించెనే? కానిమ్ము. వీరి పనిపట్టెద. వీరలజూడ కోపమును మోహమునుగూడ నన్ను పీడించుచున్నవే? అయినను గానిమ్ము. జగజ్జేయ ప్రతాపశాలియైన మాయన్నయగు రావణునకుజెప్పి వీరలపని బట్టించెద. ఇంక నా యాటలు వీరల మ్రోలసాగిరావు. జాగుసేయక యిప్పుడే లంకాపురికేగి మాయన్నను దర్శించెద.

(అని రామునిజూచి పండ్లు కొరుకుచు నిష్క్రమించును.)

రాము—తమ్ముడా లక్ష్మణా! రాక్షసాంగనం జూడుము. ఎంత నెట్లుకుకుచున్నదో! యేమీ దాని మాయ! యింక మన మున్నంతవరకీ వనము చాయ వచ్చువా?

సీత—నాథా! ఆ పార్శ్వముజూడుడు. కురంగమెట్లు గంతు లిడుచున్నదో. ఆహా యేమి దాని కివి?

(అనుబంధము).

గీ॥ చంద్రుడు ధరించు నిత్తికి । శంభుచేతి
లేడికిని బుట్టినటువంటి ♦ లేగ యనగ
కనక కాంతిని మించి యీ । కాననమున
చేర వచ్చుచున్నాడు బల్ ♦ చిత్రగతుల॥

నాథా! యెట్లయిన నాకాబంగారులేడిని బట్టితెచ్చి నాముద్దు చెల్లింపుడు.

రాము—దేవీ! యిది యెంతపని.

గీ॥ పట్టితెచ్చెద లేడిని ♦ ప్రాణమతిని
జూచుచుండుమి యికమీద ♦ సుందరాంగి!
పరగ నాజంక చిక్కక ♦ పారువార
చయ్యనంబెత్తు నామృగ ♦ చర్మమైన॥

అచలాత్మజా! నీ వడిగిన వస్తువుదెచ్చి యిచ్చుట నాకు ప్రీతిన కావున యిప్పుడే తెచ్చి యిచ్చెద. అనుజా! లక్ష్మణా!

(24 అనుబంధము.)

గీ॥ దేవికోరిన కోర్కెల । దీర్పవ్రతము
బట్టియుంటినిగ ననా ♦ పయిడిలేడి
బట్టితెమ్మంచు వేడునీ ♦ పద్మగంధి
ముచ్చటం దీర్పగానిదె ♦ పోవువాడ॥

కావున నీవు జానకిని జాగ్రత్తగ జూచుచుండుము.

లక్ష్మ—అన్నయ్యా! యిది నిక్కముగా మృగమని తలంచి పోవుచుంటిరా?

చ॥ దనుజులు మాయబన్నెదరు । తద్దయుదానినెరుంగజాల రో
మనుజవరేణ్యా! నామదికి । మాయమృగంబనితోఁచెఁ జూడఁగాఁ
గనకమృగంబు నింతదను । కన్నరె యెందును గాంచియుంటిమే
మనలనుమోసపుచ్చ నిట । మాయలుబన్నిరి రాక్షసాధముల్॥

అన్నయ్యా! మన మింత కాలమునుండియు వనములఁ దిరుగుచుంటిమి గదా? యిట్టి మాయలమారిమృగమును గనియుంటిమా? ఎవ్వరిచేనైన విని యుంటిమా? ఈ మృగము నిక్కముగా రాక్షసమాయయే సుమీ?

రామ:—అన్నా! లక్ష్మణా! అట్లయిన,

గీ॥ పసిడిమృగము నిజంబైన । బట్టితెచ్చి
యిచ్చెదను దేవికిప్పుడే । యిచ్చదీరఁ
గాక మాయామృగంబైన । వీకఁద్రుంచి
హితమొనర్చెద జగమున । కింపుగల్గ॥

కాన నేను వచ్చువరకు జానకిని భద్రముగా గాచియుండుము. అల్లదే పొదచాటునకు బోయినది. దానిఁ బట్టి తెచ్చెద.

(అని రాముడు నిష్క్రమించును.)

సీత—(కొంచెముదూరమునుండి) మరదీ లక్ష్మణా! మీ యన్నగారింకను రారైరి. కారణమేమి? నాముద్దులేడి దొరకినదికాదు కాబోలు.

(తెరలో) హా! సహోదరా! లక్ష్మణా! చచ్చితి! చచ్చితి!

సీత—(తొట్రుపాటుతో) మరదీ లక్ష్మణా! వింటివా?

గీ॥ ఆలకించగ మీయన్న । యార్తరవము
హా! సహోదర లక్ష్మణా । యనఁగవినవె?
కీడు చేకూరె రాముని । జాడఁజూడ
బొమ్ము రక్షింప శ్రీరాము । భూపునిపుడు॥

లక్ష్మ—అమ్మా! రఘూత్తమునకే విపత్తును చేరదు. వాసవపద్మజ రుద్రాదులైన నామహాత్ము నెదిరింపజాలరు. దనుజాధముండు కోలచే నేలంగూలి నన్ను బిలుచుచుండెగాని యా మహాత్ముని పల్కుగాదు ముమ్మాటికి నమ్ముము.

సీత—లక్ష్మణా! (25 అనుబంధము)

చ॥ దిగులు మనంబునం బొడమి ♦ దీనతవేడ దయావిహీనతన్
బగతునిరీతి సూక్తులు ♦ బల్కెద వాక్కుని చావుగోరితో
మగువలపాటి యోజనలు ♦ మానసమందు దలంచ వక్కటా
నగవక యెట్టులాగుదు న ♦ వారిగ దుఃఖము పొంగిపొర్లగన్॥

ఓయీ లక్ష్మణా! (26 అనుబంధము)

గీ॥ అనుజుడను నేనటంచని ♦ యధము డొకడు
రాజ్యసామ్రాజ్య సంపత్తి ♦ రహినిగోరియె
కపటబుద్ధిని నీవిప్డు ♦ కానకటుల
నగ్రజుని చావుగోరితో ♦ యదనుగాంచి॥

ఓరీ కిరాతా! రాముడు గతించిన పిదప నన్ను గ్రహించ నెంచి నీ యన్న క్షేమమారయకుంటివి గదరా. కపటహృదయా! కనుకనే పెద్దలు సవతుల బిడ్డలు పగవారని నుడివియుండిరి.

లక్ష్మ—శివ శివా! యెట్టి యెట్టిందపువాక్యము లాలింపవలసివచ్చెను. (ప్రకాశముగా) అమ్మా జానకీ!

ఉ॥ తల్లివి నీవు నాకు, మరి ♦ తండ్రియు నా గుణముల్ గ్రహింప కి
ట్లుల్లమునందు తామసము ♦ నూని ప్రలాపము లాడఁజెల్లునే?
తల్లడమందకింక గుణ ♦ ధాముని, రాముని, చెంతకేగి యా
సల్లలితప్రచారు నిటు ♦ చయ్యన దోడ్కొనివత్తు నమ్మరో॥

(27 అనుబంధము)

తల్లీ! ఈ ఘోరారణ్యమందు భీకరమృగములు పెక్కుగలవు. కాన వానిఁజూచి బెగ్గిలకుము. దానవు లనేకమాయలు పన్నెదరు. అట్టి మాయలకు లోనుగాక పర్ణశాలయందే యుండుము. నేను పోయివచ్చెద. సెలవొసంగుము. తల్లీ! నే నీ యాశ్రమమున సప్తరేఖల గీచెదను. నీవా రేఖల మిగిలి వచ్చిన రామాజ్ఞ మీరినట్లే. నీవట్లుఁజరించితివేని మోసమువాటిల్లు. పద్మజ రుద్రాదులువచ్చినను రాకుము. పోయెద. (నిష్క్రమించును).

సీత—హా దైవమా!

గీ॥ హరిణి యాచాయ రానేల ♦ నంతబతిని
నేను బొమ్మననేల, న ♦ ద్దాని వెంట
దాను బోనేల, నంత నా ♦ ర్తారవంబు
వీనులన్బడనేల నా ♦ విధివిగనక
మనము నొవ్వంగ బల్కనా ♦ మరది చనియె॥

అయ్యో దైవమా! యినకులోత్తముని కేమియుప్పు చేకూరెనోగదా! లక్ష్మణుడు నైతము పోయియుండె నింకను వారురారైరి.

(28 అనుబంధము)

ఉ|| రాముని బ్రోవ వేగముగ ♦ రారె యమాహాసుర వర్యులార! మీ
రా మునిచంద్రపాలకున ♦ యమ్మునతోడ్పడ రారె దిక్పతుల్
కామిత మిచ్చునావరుని ♦ గావరె బ్రోవరె కాననమ్మునన్
దామసిలంగ నేనికను ♦ తాళ్మిని నిల్పఁగఁజాల గావరే||
అయ్యో దైవమా! పతిభిక్షపెట్టి నన్ను కావుము

(అని కన్నులుమూసి కూర్చుండును.)
(రావణుడు సన్యాసివేషమున బ్రవేశము)

రావ—జే, శంకర్ భగవాన్.
సీత—యతిశేఖరేంద్రా! వందనములు.
రావ—కల్యాణమస్తు! కల్యాణమస్తు! కాంతా.
ఉ|| ఎవ్వతెవీవు? ఎందునికి? ♦ యెవ్వడునాధుఁడు? ఒంకిపీడి నీ
ఎవ్వని కేల వచ్చితి వ ♦ దేమొకొ తెల్పుము కామినీమణీ!
క్రొవ్వున నిన్నుబట్ట మద ♦ గోరిక జూతురు రాక్షసాధముల్
రవ్వన నాకు దెల్పుము జ ♦ శీ విధి మెల్ల మరాళగామినీ!
సీత—అయ్యా! సంయమీంద్రా!
సీ|| జనకభూమీశ్వర ♦ తనయను నాపేరు
జానకియందురు ♦ సన్నుతింప
ధర నయోధ్యాపురీ ♦ ధాముడౌ దశరధ
క్ష్మానాధుకోడల ♦ మానిచంద్ర
శౌర్యోన్నతుండగు ♦ శ్రీరామచంద్రుని
యర్ధాంగినయ్య ♦ సంయమివరేణ్య
తండ్రియానతి బతి ♦ దండకాటవిలోన
ననుగూడి వసియించె ♦ ననుజుతోడ
తే|| గీ|| కనకమృగమొండు గన్పడ ♦ కాననమున
నేను గోరిననాథుండు ♦ దానిబట్ట
నరిగె తడవైన తమ్ముండు ♦ నరయఁబోయె
వారికాపద రాకుండ ♦ వరములిమ్ము||

తండ్రీ! ఋషీంద్రా! యిట్లాబంగరులేడిని బట్టబోవ హా! లక్ష్మణా! యను నార్తనాదము వినవచ్చె. వెంటనే శస్త్రాస్త్ర సమేతుండయి లక్ష్మణుం డన్నగారికి సంభవించిన ముప్పుం దప్పింపనేగియుండె. ఇంతవరకు రారైరి. త్రికాలవేదులగు తమకెరుకపడని యంశముండదు. నా నాథుని జాడఁదెల్పి నా చిత్తమునగల చింత బాపవేడుచుంటి. (అని నమస్కరించును)

రావ—(తనలో) ఆహా! ఇదియే మంచిసమయము. ఇప్పుడీ భూజాతను నరద ముపై నిడుకొని లంకకేగెద. (ప్రకాశ) సీతా! యిటువినుము.

చ॥ కలశభవుండు తాత గురు ◆ గస్త్యుడు విశ్రవసుండు తండ్రినా
నిలయము హేమరత్నమణి ◆ నిర్మితమై వెలుగొందులంక యీ
యిలగల దానవప్రతతి ◆ నింపుగనేలెడివాఁడ ధారుణీ
స్థలినను మీరు బల్లిదుఁడు ◆ చానరో లేఁడట రావణాఖ్యుఁడన్ ॥

నీరూపలావణ్యము విని మదీయ సఖీజనంబులవీడి నీకొరకై వచ్చియుంటి. మదనుం డదనిదియని పరితాప మొందఁజేయుచుండె. సఖీ! ఈ కాంతారంబున నీ రాజాధమునిఁ గూడి నీవేమి సుఖమనుభవించెదవు? రామణీయకములగు నుత్తుంగహర్మ్యములయందును, కుసుమితలతాకుంజ పుంజముల నీడను ముదమార విహరించుచు నాలంకయందు దకలంకముగ సుఖించరమ్మ. రమణీమణీ!

సీత—(కోపముతో)

గీ॥ కమలజుని వంశమునబుట్టి ◆ ఘనతపీడి
యిట్లు బల్కెదవేలరా ◆ మిట్టిపడుచు?
హస్తిమశకాంతరంబొప్ప ◆ నరయు రామ
చంద్రునకు నీకుఁజూడ రా ◆ క్షసవిహీన!

ఓరీ! నీవు మునివనినమ్మి తెరుఁగక యర్ఘ్యపాద్యంబులిడి మోసపోతిఁ గదరా?

రావ—సీతా! నా నిజరూపము జూడుము. (అని నిజరూపు జూపును.)

సీత—(మూర్ఛిల్లును) (యవనికపడును)

పంచమరంగము - అరణ్యమందొక భాగము.

(రామ లక్ష్మణుల ప్రవేశము.)

రాము—అన్నా లక్ష్మణా! మీవదిన నొంటిగా విడచి యిట్లేల వచ్చితివి? అయ్యో! ఘోరారణ్యమున నాయింతి యేమయ్యెనోగదా?

సీ॥ రక్కసులజంపినారమ ◆ రణ్యమందు
వారలేదీని మాయల ◆ బన్నినారొ

జనక సుతకెట్టి యాపద ♦ సంఘటిలెనొ
యొంటరిగ సీతనుంచి రా ♦ నుచితమగునె?

లక్ష్మ—అన్నయ్యా! మీరా కురంగమును బట్టవచ్చిన కొన్ని నిముసములకు హా! లక్ష్మణా యను నార్తనాదము వినవచ్చెను. అట్టినాదము విని భీతిల్లి దేవి నన్ను మీ క్షేమమరయుటకై పొమ్మని పలికెను. నేను "త్రిలోకపూజ్యులగు మాయన్నగారి కెట్టి యాపదయు చేకూరదు. ఇది యంతయు రాక్షస మాయయని పల్కితి; నందులకామె సమ్మతింపక నన్ననేకరీతుల ముల్కుల మించిన పల్కులు బల్కజొచ్చినది అందులకును మీయాజ్ఞ మీరినవాడ నగుదునని మిన్నకుంటి. అదిగాంచి దేవిగారు మీకాపద చేకూరినదని దుఃఖించుచు నోటవచింపరాని మాటలుసైతము బల్కినది. అట్టి కర్ణకఠోర వాక్యములాలింపజాలక మీచెంత కేతెంచియుంటి. దేవరవారీ తప్పుక్షమించ ప్రార్థితులు. (అని నమస్కరించును.)

రాము—లక్ష్మణా! నా శౌర్యసాహసము లెరింగియు నాదేవి పొమ్మనినతోడనే వచ్చుట నీకు తగునా? స్త్రీలు భీతచిత్తలగుటచే ననేకవిధములం బల్కెదరు. ఇంతలో నీవడిగని యిట్లుసేయుటేల? మరచితిని. కురంగరూపధారి దనుజాధముండే. వాడు నన్నలయింపనెంచి చాలదవ్వరిగెను. అంత నేను నిక్కముగా రక్కసియని నిశ్చయించి వానిం బరిమార్చితిని. అన్నా లక్ష్మణా! సీత యేమయ్యెనోగదా? పర్ణశాలకు బోదమురమ్ము.

షష్ఠమరంగము - పర్ణశాల.

(రామ లక్ష్మణులు పునఃప్రవేశము)

రాము—తమ్ముడా లక్ష్మణా! ఎట్టి యాపద చేకూరినది. ఈ పర్ణశాలయందు జానకిని గాంచమైతిమే! పిలువుము.

లక్ష్మ—వదినగారు! వదినగారు! జనకరాజతనయా! ఏదీ పల్కుటలేదే. శ్రీరామ మనోహారిణీ! తల్లీ!

రాము— సీ॥ రేఱేడులేనట్టి ♦ తారాపథమభాతి
శారికలేని పం ♦ జరముకరణి
సారసహీనకా ♦ సారంబుపోలిక
గనదివ్వెలేని యం ♦ గణముమాడ్కి
కుసుమఫలంబులులేని ♦ సుందరవనిగతి
పసిబిడ్డలేని భ ♦ వనము కరణి

కలకంఠకంఠి లేని ♦ కమ్రమావివితాన
నినుదులేనట్టి దు ♦ ర్దినము పగిది
తే॥గీ॥ భూరితరమౌర్విలేని కార్ముకమువలెను
నాదమగు తంతువు లేని ♦ వీణభంగి
జానకీదేవి లేనట్టి ♦ జాడఁజూడఁ
పాడుబాటినటుండె నీ ♦ పర్ణశాల॥

అయ్యో లక్ష్మణా! యెట్టియాపద చేకూరినది! దుష్టదానవు లెవ్వరైన సీత నెత్తికొనిపోయిరో లేక క్రూరమృగంబుల వాతపడెనో యెఱుంగమైతిమి గదా!

సీ॥ హరిణాక్షి సీతఁ గా ♦ రడవిని గంటిరే
నమ్మకాడరె హరి ♦ ణమ్ములార
మదగజ గామినీ ♦ మార్గాన బోయిన
సరణిగాంచితిరె గ ♦ జమ్ములార
హరిమధ్య యిప్పుడీ ♦ తెరవునఁ జనినట్టి
క్రమ మెఱుంగరె మృగేం ♦ ద్రమ్ములార
కలకంఠ కంఠిని ♦ క్రీడ బొడగన్న ని
క్కమ్ము దెల్పరె పయి ♦ కమ్ములార
తే॥ గీ॥ కనికరమున జక్రస్తని ♦ చనినజాడ
గాంచినఁ జెప్పరె చ ♦ క్రమ్ములార
దయను భూజాత పోయిన ♦ దారిగనిన
సరగునఁ దెల్పరారె భూ ♦ జమ్ములార॥

హా! సీతా! యేమైతివి? రాముఁడేమి జేయునో యని యే లతలచాటున నైనఁ దాగియుంటివా? లక్ష్మణా! యాపార్శ్వమందు వెదకుదము రమ్ము. (కొంతదూరము నడచి) అయ్యో! యెంత వెదకినను గానరాకున్నదే? హా సీతా! జనకజాతా!

సీ॥ ఈకానలోఁగాన ♦ నేకాన గననౌన
మీనలోచన సీత ♦ గాన నకట
యీవంక లేదాయె ♦ నేవంకకేగబోదు
పంకజాక్షిని జూడ ♦ నింక నకట
భూసుత నినువీడి ♦ భాసుర గతినిక
వేసారి క్లిష్టు జీ ♦ వింతు నకట

(లక్ష్మణునిజూచి) కడగండ్ల పాల్జేసి • విడనాడి వచ్చితే
పుడమిజాతను జూడ • బోవ మకట

తే॥ గీ॥ అయ్యో యింకేమి జేయుదు • నతివ నెట్టి
రక్కసులు మ్రింగిరో యిట • సురిక్కలేక
పుట్టి నిలుజొచ్చెనో వన • భూమిలోన
తనువు విడనాడెనో కటా • తరుణియకట॥

ఆఁ! యేమి! యీ రాముని వెర్రి! అయోధ్యనుండి యడవులకు వెడలునపుడే పుట్టినింటికి బొమ్మన నట్టిమాట చెవ్వులబెట్టనని పల్కెనే! ఇట్టితరి యిట్టి పని కొడిగట్టునా? వట్టిది వట్టిది. నిక్కముగా నేపాపిచేతనో మోసపోయినది? హా! సీతా! భువనజాతా! లక్ష్మణా! యిక నావైపున జూతము రమ్ము.

లక్ష్మ—చిత్తము. (అని కొంతదూరము నడతురు).

రాము—అయ్యో! యీ యరణ్యమందు నాసతి జాడ తెరింగించి నన్నూరడించు వారు లేరుగదా! హా! భూజాతా!

(29 అనుబంధము)

గీ॥ ఎండ మావులలోని నీ • రింక జూడఁ
గనులు మిరుమిట్లుగొలిపె నా • కలికి మిన్న
చెలియ నెడబాసి నేనెట్లు • క్షితిని మనుట
చెప్పుమా యన్న లక్ష్మణా • సీతజాడ॥

అనుజా లక్ష్మణా! సీతను బాసి నేనొక్క నిముషమైన నిక బ్రతుకజాల.

లక్ష్మ—అగ్రజా! ధీనిధులగు తమకు బేలరీతి వాపోవ తగవుగాదు. ధైర్య మూనుడు. పిదప నీ కాంతారమందు సీతాకాంతను వెదుకుదము.

(30 అనుబంధము).

రాము—ఇంకెక్కడిసీత? నెనుకు టెక్కడ?

(అని కొంతదూరము పోవుదురు)

(అక్కడ జటాయువు పడియుండును).

రాము—అనుజా లక్ష్మణా! చూచితివే?

గీ॥ జానకిని మ్రింగినట్టి యీ । దానవుండు
మనము వచ్చుటగాంచి తా । భ్రమందినటుల
పక్షిరూపంబు దాలిచి । పడిన యితని
చంపెదనుఁ జూడుమీ యొక్క । శరముచేత ॥

(అని శరమెత్తును).

జటా—ఆశ్రితజనశరణ్యా! రామచంద్రా! నేను జటాయువనువాఁడ. మీజనకుండగు దశరథేశ్వరుని ప్రియసఖుఁడ అయ్యా! మీరిరువురు నింటలేని యదనుగని రాక్షసాధముఁడు జానకిని తన యరదంబుపై నిడికొని పోవుచుండె. నట్టితరి నామహాదేవి యనేకవిధముల దైవమును గూర్చి వాపోవుచుండె. అప్పుడు నే నా యార్తనాదము విని నాయసురునితో ననేకవిధములఁ బోరి వాని ఛత్రంబు మహీస్థలింగూల్చితిని. చాపము ద్రుంచివైచితిని. తురంగముల తుత్తుమురుచేసితిని. వానిరథమును రూపుమాపితిని అయ్యో రామచంద్రా! యిట్లాదనుజుని యనేక విధముల పరిభవము చేసితిని పిమ్మట క్రోధమానసుండై వాఁడిగల విశిఖంబుల నాపైఁబరపి నాపక్షముల ద్రెంచి సీతామహాదేవిని గైకొని గగనమార్గమునఁ జనియె. పక్షవిహీనుండనై రుధిరస్రావముచే మేనెల్లదడిసి యిచ్చటబడియుంటిని.

రామ—అయ్యా! ఖగకులేంద్రా! రక్కసివాతంబడి సీత నన్నేమనియెను? నాదనుజాధముం డెందుఁ జనియెను? వానినామం బెద్ది? ఆదురాత్ముం డెవనిపుత్రుడు? వానిబలదర్పమేమి? సత్వరము జెప్పుము వానిని బట్టి యిప్పుడే త్రుంచివచ్చెద.

జటా—అయ్యా! రామచంద్రా! వాఁడతులితవైభవసంపన్న బలాఢ్యుఁడు. వాని పేరు రావణుఁడు. సీతామహాదేవింగొని దక్షిణాభిముఖుండై చయ్యనఁ జనియె. వానిరూపము పదిశిరంబులచేతను నిరువది కరములచేతను జూడ భీతిగల్గును.

రాము—పక్షిరాజేంద్రా! వాని వాసస్థానమెయ్యది?

జటా—రఘుకులేంద్రా! శతయోజన విస్తీర్ణమగు లంకాపట్టణము. వానిని సంగ్రామంబున దునిమి విజయలక్ష్మినిం బడసి సీతాసమేతుండవై రాజ్యంబు పాలించెదవు. మనమున దిగులొందకుము. అయ్యో! ఈ యుదంతము నీ కెరిగింతమని యింతదనుక నా ప్రాణవాయుల నిక్కబట్టితి. కాని యిక మనఁజాల. నా మేన ప్రాణములు లేచిపోవుచున్నవి. రామ రామ రామ (అని క్రిందపడి తన్నుకొనిచచ్చును.)

రాము—లక్ష్మణా! ఏమిదీ యీకాలవైపరీత్యము. అక్కరకు వచ్చువానికే యాపదవచ్చుట?

సీ॥ జనకుఁడుచచ్చినఁ జావఁగవ, । జానకిఁ బాసిన వంతనొంద, నా
జనకుని మించుప్రేమగల । చక్కని రాజ విహంగమక్కటా
దనుజునిచేతఁ నొంపబడి । తా దివికేగెను మీదికార్య మీ
ఘనుఁడగు పక్షిరాజునకు । గాంక్షనొనర్చెద నగ్నిసత్కృతిన్ ॥

సౌమిత్రీ! మనకుపకారము సేయ నెంచి మృతినొందిన యీజటాయుమృతి జూడ సీతావియోగమును మించియుండె. మనకీ పక్షీంద్రుఁడు దశరథుని యట్ల పూజ్యుండును మాననీయుండును. కాన నీ విహగేంద్రున కగ్ని సంస్కార మాచరించవలయు.

లక్ష్మ—చిత్తము! దేవరవారి యాజ్ఞ శిరసావహించెద.

రాము—లక్ష్మణా! పక్షీంద్రుని దహనభూమికి గైకొనిపోదము రమ్ము.

రామ — లక్ష్మ—(పక్షినెత్తుకొని పోవుదురు).

(యవనికపడును)

తృతీయాంకము సంపూర్ణము.

శ్రీ

సంపూర్ణ రామాయణము.

తురీయాంకము - ప్రథమరంగము.

ఋష్యమూక పర్వతము.

(హనుమంతుఁడు, సుగ్రీవుడు, కొందరు వానరులు ప్రవేశము)

(31 అనుబంధము).

సుగ్రీ—ఓయీ పవనాత్మజా! ప్రచ్ఛన్నవేషధారులగు యువకు లిటు బాణబాణాసనముల ధరించి వచ్చుచుండిరి. వారలీవనమున కేల వచ్చుచుండిరో యెచ్చటనుండి యెచ్చట కేగుచుండిరో? సత్వరమున గ్రహించిరమ్ము. వారిం జూడ చూడ వాలి పనుపున వచ్చినట్లు నాకు సందియము తోఁచుచున్నది.

హను—అయ్యా సుగ్రీవా! వారలు వాలి పనుపున వచ్చువారలుకారని తలచెదను.

సుగ్రీ—కానిమ్ము! వారలు నిజముగా మునులైనచో ప్రియమార నీవు వారలం గలిసి నాతో సఖ్యమగునట్లు చేయుము. పొమ్ము. నేనీగిరి గహ్వరమందు నివసించియుండెద. సత్వరమ రమ్ము.

(ఇద్దరు నిష్క్రమింతురు).

ద్వితీయ రంగము - నగప్రాంతము.

(రామ, లక్ష్మణ, హనుమంతులు ప్రవేశము).

హను—అయ్యా! రఘుకులేంద్రా! యీగహ్వరముననే కపికులేంద్రుఁడగు సుగ్రీవుఁడుండె. రండు పోదము.

(సుగ్రీవుఁడు ప్రవేశము).

సుగ్రీ—ఆర్యులారా! వందన మాచరించుచున్నాఁడ.

హను—అయ్యా, కపీంద్రా! వీరలు

గీ॥ దశరథుని పుత్రులినకులో । త్తములు జన్మ
రామ లక్ష్మణులను పేర । రాజిలుదురు
కర్మవశమున వచ్చిరి । క్కడికి వీరు
శౌర్యధనులయ్య మైత్రికి । సరసులయ్య॥

సుగ్రీవా! ధర్మజ్ఞుండును, సత్యసంధుడును, పితృవాక్య పరిపాలకుండును, నధికబలపరాక్రముండును, ఆశ్రితజనవత్సలుండును నగు నీ రామచంద్రుని సఖ్యంబు గల్గెగాన నీ మనోరథంబు సఫలంబు కాగలదు వీరలు జనకాజ్ఞ నిలుప నడవికేతెంచి యుండుండ తనపత్ని రాక్షసాపహృతయైన కారణంబున నాసతికొరకు వనముల దిమ్మరుచుండిరి. వీరు మహానుభావులు. వీరి చెలిమిచే నీకు మేలు చేకూరు. ధైర్యమూనుము.

సుగ్రీ—అయ్యా రామచంద్రా! మీకును కాంతావియోగమే సంఘటిల్లినదా?

రాము—అయ్యా కపీంద్రా! నా దుఃఖమునకు మేరయే లేదు.

సుగ్రీ—ఇనకులతిలకా!

గీ॥ రావణుని యరదమునందు । రాజవదన
యొంటుభోరున నేడ్చుచు । నుండి తనదు
రత్నమయ విభూషణంబుల । రామచంద్ర!
చేలమునఁ గట్టివైచెమా । చెంతబడఁగ॥

అంత నే నానగల యుత్తరీయంబును భద్రపరచితి. దేవరవారి యనుజ్ఞయైన నా భూషణాంబరంబుల దెచ్చెద.

రాము—అయ్యా! శీఘ్రమ్ము!

సుగ్రీ—చిత్తము.

(నిష్క్రమించి మూటతో బ్రవేశించి రామునకిచ్చును.)

రాము—(మూట చేతబట్టుకొని) అనుజా! లక్ష్మణా!

చం॥ జనకజ మేని భూషలివి । జానకిదాల్చిన యుత్తరీయమే
యనుజ గనుంగొనంగ మది । నాపగరాని వగల్ జనించెనా
దనుజునిచేత జిక్కువడి । దానినిబోవుచు భూషణావళుల్
తనమది గుందుచుఁ విడచె । ధారుణిపై గనుమింకతమ్ముడా!

ప్లవంగేశ్వరా! వాడేదిక్కుగబోయియుండె జెప్పుము? వానితల వ్రక్కలు జేసెద. సత్వరముగా బల్కుము. (కొంచెమూరకుండి) సుగ్రీవా! వానినేవిధముగాఁ బరిమార్చగలము? మరల నా దేవి నెట్లుగాంతును?

సుగ్రీ—అయ్యా! దుఃఖించకుఁడు. వానిని రణమందు ఖండించి, భూబాలను దెచ్చెదను. ధైర్యమూనుడు.

రాము— గీ॥ నీవు కోరిన కోర్కెల ♦ నేను దీర్తు
జానకిని దెచ్చు జాడల ♦ నరసి తెల్పు
సుగ్రీ— మీరు నేనును గూడిన ♦ మేదినీశ
కష్టతరమైన కార్యము ♦ గలుగగలదె॥

సీతను దెచ్చియిచ్చు భారము నాయది మీరు చింతింపకుడు. దేవా! నా మనవి చిత్తగించుడు. (62 అనుబంధము)

మ॥ బలిమిన్నా సతి బట్టి దోచుకొని కో ♦ పంబూని కిష్కింధలో
పల నన్నున్నసియింపనీక వనికిన్ ♦ బారంగ దోలెన్ మహా
బలుడౌ వాలి; యతండు చంపుననినే ♦ ప్రాణంబుపైఁ దీపిచే
నెలనాగన్ విడనాడియుంటి నకటా ♦ యీ ఋష్యమూకాద్రిపై॥

రామచంద్రా! ఇట్టి యిడుమలకు లోనై కులాంగనను బాసి, కుందుచుండిన యీ యనాథను గావుము. (అని పాదములపైబడును.)

రామ —కపిచంద్రా! లెమ్ము భీతిల్లకుము. దుర్నీతిపరుండగు వాలిని నా నిశితసాయకములచే ఖండించి నిన్ను కిష్కింధాపురమున కభిషిక్తునిగా జేసెద. ఎట్లయినను నీవు వాలిని కయ్యంబున కాహ్వానంబు జేయుము. జాగుసేయక కపిసేనతో కిష్కింధకుం జనుము. నేనును నీవెంటనే వచ్చి వాలిని దూలగొట్టెద.

సుగ్రీ—చిత్తము మహాప్రసాదము. (అందరు నిష్క్రమింతురు.)

(యవనిక పడును.)

తృతీయరంగము - అరణ్యము.

(వాలిసుగ్రీవులు, శరములతోడను, రామలక్ష్మణులు చెట్టుచాటునను గన్పట్టుదురు)

సుగ్రీ—ఓరీ! భాతృద్రోహీ!

ఉ॥ ఆలిని స్వీకరించితివ ♦ హా! రణభూమికి రమ్ము సత్వరన్
గాలనశిమ్ముచే నిటులఁ ♦ గానలనుండితి నిన్నినాళ్లు నే
నాలముసేయవచ్చితి మ ♦ హాహవమందునఁ గెల్చిపొమ్ము నీ
కాలము దాపరించినది ♦ కాపురముండగ స్వర్గమందునన్॥

వాలి— ఓరీ!

ఉ॥ కానలడాగి డాగి వన ♦ కందములన్ దిని మత్తుమీరి యా
కోనల నేడ్చి యేడ్చి మరి ♦ కొన్నిటికోతులఁ గూడివచ్చు మా
త్రానను జెట్టిజట్టినని ♦ తాకఁగ నామది జంకుపుట్టునే
పానలు లేక లేక నిను ♦ బంపెదఁ గాలునిపిటికిప్పుడే॥

ఓరీ! మాటలచే నేల గాలయాపన చేసెదవు? నీ చేవజూపుము. బాణప్రహారములు వచ్చుచున్నవి కాచుకొనుము. (అని బాణములు వేయును

సుగ్రీ—ఓరీ! నీ బాణముల సంహరించితి. నిక నా యమ్ముల కమ్మదనము జూడుము.
(అని బాణము వేయును.) రాముడు చెట్టుచాటుననుండి బాణము వేయును)

వాలి—(క్రిందబడి) హా! మోసకారీ చచ్చితి, చచ్చితి. ఓరీ సుగ్రీవా! జననమైన పిమ్మట మరణ మెప్పుడైనను మన కెల్లరకు నిశ్చయము. కావున మరణమునకు సర్వజనులు సిద్ధముగా నుండవలసినదే కాని నా యారవ ప్రాణమగు

ఉ అంగదు జూడుమింక కన ♦ కాంగదు సుందరమూర్తి పుత్రునే
బోగులు నంకిమందునిడి ♦ పొల్పుగ ముద్దుల నాడుచుండు నీ
వుం గమనించి శైశము ♦ బుచ్చును సంతసమొప్ప వాని నా
మంగళమూర్తి యా సుతుని ♦ మారుని మీరిన రూపవంతుని॥

అన్యాయము జేసితివిగదా. అయ్యా రామచంద్రా! యిట్టి నాపుత్రు నెట్లుబ్రోచెదరో మీరలే భారకర్తలు. కుఱ్ఱని వయసుతీరునరకు సుగ్రీవుని రాజ్యాభిషిక్తుని జేయుడు. పిమ్మట నా బిడ్డడే గలడు. నేనిదే ప్రాణముల విడుచుచున్నాడ. రామ రామ రామ (అని ప్రాణమువిడచును.)

(యవనిక జారును.)

(అదేస్థలమున అంగద, లక్ష్మణులు ప్రవేశము)

అంగ—హా! తండ్రీ! భువనైకవీర!

ఉ॥ ఎత్తితి వెల్ల శైలము ల ♦ హీనయశంబుగ నేల నేలితో
ముత్తితి వెల్ల శాత్రవ ♦ మూహముల దగు కోరకొమ్ముల
దుష్టుని యుల్లగొట్టితివి ♦ దోర్బల శీలల బిరుగాంచితో
యిత్తరి రామబాణమున ♦ నేగితొ స్వర్గము మమ్ము వీడియు॥

హా తండ్రీ! జగత్త్రైకవీరా!

గీ॥ చిన్నతనమునుండి నన్ ♦ ప్రేమచేత
పెంచితివి తండ్రి నిన్నట ♦ ప్రీతిభూమి
జేర్చి గాంచూని తక్కటా ♦ చింతలుడిగి
కటకటా? యెట్లుచేతు నీ ♦ కట్టడిపని॥

హా తండ్రీ! నిన్నుబాసి నే నొక్కనిమిషమైనను బ్రతుకగలనా? అయ్యో తండ్రీ! కపివీరా! (అని మూర్ఛిల్లును)

లక్ష్మ—అంగదకుమారా! చలరీతి వాపోవుదవేల? యిట్టితరి మనమును రాయిజేసి కొనవలెగాని నీవుచేయదగునా? ఇక చింతింపకుము. నీతండ్రి రామాస్త్ర నిహతుడగుటచే నాకవాసప్రాప్తి జెందియుండెగాన నీ మనమున దిగులు పూ పోనిసి తండ్రి కన్నులంగాంచి మా చంద్రుము. ఇక జాగుసేయకలెమ్ము.

అంగ—చిత్తము. అట్లనే చేసెద. (అని లేచును. యవనిక పడును.)

తురీయరంగము - కిష్కింధాపురము.

(రాముడు లక్ష్మణుడు ప్రవేశము)

రాము—తమ్ముడా లక్ష్మణా! సుగ్రీవుడింకను రాడయ్యె. రాజ్యమత్తతచే స్త్రీలోలుడై మున్ను బల్కిన గడువుమాటయే మరచినాడు. నీవు కిష్కింధకుజని నావచనములు గన్పట్లనుము. (౩౩ అనుబంధము)

చ॥ "తలపవు తొల్లి బల్కినది; తామరసాక్షుల గూడి మత్తతన్
నిలిచి యిటాలసించితివి నీదగు సేనల గూడి రమ్మికన్
దెలిసియు రానిచో వెనుక దీవ్రత వాలినిద్రుంచినట్టి యమ్ములు కలవాచు నమ్మమెద బూనకు మూర్ఖత వానరేశ్వరా!॥

బుద్ధిమంతుడవని నీకు నే నుపకారముసేయ గుతుకాన్ఁచితి కాల మెరుంగవైతివే! నాచెలిమి గాంచినను వానరబుద్ధి మానవైతివిగదా; రామ ప్రసాద రాజ్యగర్వాంధకార! యని" నాసందేశముగా బల్కుము. అందులకు సమ్మతింపకున్నచో నా కార్యమును నేనుదీర్చెద.

లక్ష్మ—చిత్తము అట్లనేపోయెద. (నిష్క్రమించును)

రాము—(తనలో) లక్ష్మణుడు వచ్చులోగా కార్యకృత్యంబుల తీర్చుకొనియెద.

(రాముడు నిష్క్రమించును)

(అదేస్థలమున హనుమత్సుగ్రీవ, లక్ష్మణుల ప్రవేశము,పిమ్మట రాముని ప్రవేశము)

సుగ్రీ—దశరథనందనా! శరణు శరణు (అపరాధము క్షమింపుము)

రాము—ఓయీ సుగ్రీవా! రాజ్యమదాంధకారముచే కన్నుగానక చరించుచుంటివా?

సుగ్రీ—రామచంద్రా! మీకరుణాకటాక్షవీక్షణముచే నాకు సర్వసంపదలు చేకూర స్వామికార్యము దీర్పక యున్నాడనా? కొంతవానరసేనను సీతాన్వేషణార్థము బనిచియుంటిని. మిగిలిన సేనను గూర్చుకొని నేను లంకకేగి రావణు సపుత్ర మిత్ర, మాత్య. పరివారముగ బరిమార్చి సకలకల్యాణ గుణగణ సమేతయగు సీతను గొనితెచ్చెదను దేవరవా రనుగ్రహింతురుగాక.

రాము—మంచిది. శీఘ్రముగా స్వామికార్యము నిర్వర్తింపుము. నేను సౌమిత్రియు మహేంద్రగిరియం దుండెదము.

సుగ్రీ—అట్లనే చేసెదము.

రామలక్ష్మణులు నిష్క్రమింతురు)

సుగ్రీ—ఆంజనేయా! అంగద జాంబవంత సుషేణ గజగవయులం గూడి దక్షిణ నీరధి లంఘించి లంకఁ బ్రవేశించి లోకమాతయగు సీతను వెదకుఁడు.

ఆంజ—చిత్తము సెలవొసంగుఁడు పోయివచ్చెదను.

సుగ్రీ—మంచిది. ఈ రెండుమాసములలో సీతను గాంచి శుభవార్తలెఱిఁగించుఁడు లేకున్న మీకు మానప్రాణములు దక్కవు.

(సుగ్రీవుఁడు నిష్క్రమించును)

ఆంజ—కపిపుంగవులారా! రండుపోదము.

వానరులు—అదెంతపని పోదము రండు.

(అని గంతులువైచుచు అందరు నిష్క్రమింతురు)

(పంచమరంగము—సముద్రపుటొడ్డు)

(హనుమంత, అంగద, జాంబవంత, సుషేణాదులు ప్రవేశము)

అంగ—వనౌకసులారా! సీతాన్వేషణముకొఱకు స్వయంప్రభా గుహాముఖంబు నేనాఁడు విడచితిమో యానాఁడే ప్రాణములపై యాశవదలుకొంటిమి. ఇప్పుడు మనము సుగ్రీవునిచెంత కేగితిమేని మనల బ్రతుకనీయఁడు. ఒకవేళ మిమ్ము బ్రతుకనిచ్చినను నన్ను బ్రతుకనీయఁడు. ఏలనన మాతండ్రియెడఁగల వైరముచేతను రాజ్యరమ నాకొసఁగవలెనను దురుద్దేశముచేతను నింక కొన్ని విషయములు మనమున దలఁచి యింతకూరకార్యము జేయుఁగాన నేనీ నీరధీ తటంబున బ్రాణంబులు విడిచెద. మీరు పొండు.

ఆంజ—అంగదా! యువరాజ్యపదవి నొసఁగిన మీ పినతండ్రి సుగ్రీవుఁడు నిన్ను జంపునా? యేమి నీ వెడగుతనము.

అంగ—అయ్యా! వాయుసూతీ! యేల నీ యౌదార్యపులుకు? సుగ్రీవుఁడు నన్ను నిక్కముగా యీమిషచే జంపును.

సుషే—కపులారా! మనము సీతనారయుక రిత్త ప్రసంగములచే గాలము గడపి పురప్రవేశమైతిమేని, సుగ్రీవునిచే మరణము నిశ్చయము కాన యింక జాగుసేయక కార్యమునకు సాహసింతము రండు.

(అని ముందుకు నడతురు; సంపాతి ప్రవేశము).

సంపా—ఆహా! ఇక్కడ నేఁడెయో పెద్దయాహారము దైవము నాకు చేకూర్చె. ఇంక నీ మృగముల నన్నింటి నొకదాని వెనుక నొకటి నాపొట్ట బెట్టుకొనియెద.

అంగ—వనౌకసులారా!

గీ॥ సీత నెఱుకట యనుమిష ♦ చేత మనలఁ
ప్రాణముఁ దీయఁగా నెంచి ♦ పాపవిధి

ఫాల తలమున లిఖియించె ♦ పాపమనక
రామ లక్ష్మణులైన మ ♦ రేమిచేయు ॥

శ్రీరాముని వనవాసములచే దశరథుని మరణమును, సీతాపహరణముచే పక్షివధయు, వాలి మరణముచే మనకు జావును గల్గె. నిట్టి పెట్టి దంపు కార్యములన్నియు నొక్క కారణముననే గదా కల్గినవి.

సంపా——అయ్యా! మీరెవ్వరు? పక్షి వధయును చున్నారేమి?

అంగ——అయ్యా! మేము ప్లవంగేశ్వరులము. అయోధ్యా పురీశుండగు దశరథ తనయుండు రాముండు తండ్రిపనుపున కానకేగి కొన్నిదినములుండ సీతను రావణుండను రక్కసుండు దొంగిలె. దశరథసఖుండగు జటాయువు సీతాపహరణము జూడలేక రావణునితో బోరి చచ్చె. రావణుండు జానకిని యెందుంచినది వెదకుటకై రామసుగ్రీవులు మమ్ము పనుప నీ వనప్రదేశము లెల్ల వెదకుచుంటిమి. అయ్యా! పక్షీంద్రమా! సీతజాడ నీకేమైన తెలియునా?

సంపా——అయ్యా! జటాయువు చచ్చెనా? హా! సోదరా! మనమేల పంతము వహించవలెన? అయ్యో! నీ మరణవేళ నెంత సంతాపమొందితివో గదా! హా! సోదరా! నాకిక దిక్కెవ్వరు?

అంగ——అయ్యా పక్షీంద్రమా! చింతించకుము పంతమనుచుంటివే నేమది? జరిగిన వృత్తాంతమంతయు సవిస్తరముగా నుడువుము.

సంపా——అయ్యా! మేమిరువురము పంతమూని గగనమార్గమున నెగురుచుండ భానుకిరణ జ్వాలలకు నాపక్షములు గమలిపోయి వింధ్యగిరిపైబడితి. అటబడిననాటి దినములకు నామూర్ఛ తెలసెను. అప్పటినుండియు నేను పుడమిపై పాకి కొండనేటికి జలధిదరికి జేరితిని. మున్ను నిశాకరుండను మునివరుండు జెప్పిన చొప్పున మిమ్ములగంటి. నింక మీకు సీత వృత్తాంతము జెప్పెద గావున నన్ను జలధియందు స్నానము జేయించి యిచ్చో కూర్చుండబెట్టుడు.

వాన——పక్షీంద్రమా! మహా ప్రసాదము.

(లోనికి దీసికొనిపోయి మరల తెచ్చి కూర్చుండబెట్టెదరు).

సంపా——(నాలుగువైపులజూచి) వానరులారా! రామదేవేరియగు సీతామహాదేవిని లంకయందుగల యశోకవనమందుంచినాడు. కావున మీరు నీరధిదాట ప్రయత్నింపుడు. రామనామస్మరణచే నాకు మరల యథాశక్తి కలిగినది. నేనేగెద (అని యెగిరిపోవును).

జాంబ——ఓయీ వానరులారా! మనకు గడువు సమీపించినదిగాన,

ఉ॥ ఎవ్వఁడు రామునాజ్ఞ గ్రహి • యించి శిరంబునఁ దాల్చినట్టి వా
డెవ్వఁడు వార్ధిదాటి వడి • నెవ్వఁడు లంకనుజొచ్చి బారు నిం
కెవ్వఁడు సీతజాడలను • నింపుగఁ గన్గొనఁజాలినట్టి వాఁ
డెవ్వఁడు బోయిరాగలుగు • నెవ్వఁడు జెప్పుడి జాగుసేయకా ॥

గజ—తాతగారు నేను! (34 అనుబంధము).

క॥ పదియోజనములకేగెద
విదితంబుగ నపలబోవ • భీతిజనించుఁ
బదపడి సంద్రముదాటఁగ
మది ధైర్యము లేదు నాకు • మానితచరితా॥

గవా— క॥ చనియెద నిరువది యోజనము
వననిధి లంఘింపగా జ • వంబు లవంబుఁ
గననైతినంచు మిక్కిలి
మనమునను విచారమొదవు • మాన్యచరిత్రా॥

కావున నే నట్టి కార్యమునకు జాలనని పల్కుటకు వగచుచున్నాను.

సుషే—తాతగారు! నేను

గీ॥ ఊహ సేయంగ డెబ్బది • యోజనములు
జనముననె దాటగా నేర్తు • సచ్చరిత్ర
తక్కుగల యోజనంబుల • దాటజాల
ననెడి భీతిమనంబున • నందితయ్య॥

తాతగారూ! నాకు డెబ్బదియోజనములుపోవ ధైర్యమున్నదిగాని తక్కిన ముప్పదియోజనములు బోవ నే నసమర్థుండ.

జాంబ—ప్లవంగేశ్వరులారా! యిటువంటి శతయోజనంబులు శతమైనను నాకు లెక్కలేదు. కాని మున్ను త్రివిక్రమునకు ప్రదక్షిణము సేయునపుడు నా మోకాటియందొక శైలము విరిగియున్నది. ఇప్పటికిని కొలదిదూరము దూకిన కలుక్కుమని బాధించును. అయినను మీరీ కార్యమునకు సాహసించుమనిన సాహసించెద.

అంగ—తాతగారూ!

గీ॥ యోజనశతంబు దాటగా • నోర్తుగాని
మగుడ వననిధి లంఘింప • మాన్యచరిత

శక్తిచాల దటంచు సం ♦ శయము వొడము
సీతజాడల నెట్టుల ♦ జెప్పనేర్తు॥

అయినను బ్రియత్నించెద. సెలవొసంగుడు.

జాంబ—యువరాజా! నీవంతటి సాహసుండవే? కాని నీవు మాకు మూలంబవు. మేము నీకు శాఖాపుష్పఫలంబులము. మూలంబే లేనియెడల శాఖాపుష్ప ఫలంబు లుండునా? నీవు మాకు గురుండవు. గురుపుత్రుండవు, రాజవుగాన నిన్ను లంకకుఁబనిపిన మా గతియేమి?

అంగ—సద్గుణవంతా! జాంబవంతా! మనము రామరామాన్వేషణము జేయవచ్చి యసమర్థులమని పోయిన సుగ్రీవుడు బ్రాణములతోనుంచడు. కాననేనుపోయి యెట్లైన రాము దేవేరిని దర్శించి వచ్చెద. సెల వొసంగుము.

జాంబ—యువరాజా! నీ వీకార్యమునకు సాహసించవలదు. ఓయీ! అంజనీపుత్రా! యేమియు చేతకానివానివలె నూరకుండుట నీకు తగునా? నాయనా! ఆంజనేయా! సముద్రోల్లంఘనము సేయ నీవుదక్క యీ ప్లవంగేశ్వరులయం దొక్కరుండును గానఁబడడయ్యెఁ గావున సీతాన్వేషణము నీ వలనగాదగునని నిశ్చయించితిని. నాయనా! రాము దేవేరిని దర్శింప లంకకు పయనముగమ్ము. నీయట్టి సాహసమూర్తి యీపనికి సాహసింపకున్న నేమియు చేతకాని వారేమిచేయుదురోయి? ఇంక మౌనము వీడి రాముకార్యాసక్తుఁడవుగమ్ము. నాయనా! మనకు సుగ్రీవుడు నిర్ణయించినగడువు కొలదిరోజులలో నేయున్నది. నీవింక జాగుసేయక జలనిధి లంఘించి లంక నిశ్శంకఁజొచ్చి జానకిని దర్శించి రమ్ము.

ఆంజ—చిత్తము తాతగారూ! నన్నింతగా కీర్తించవలెనా? వీరల సాహసము విను టకై మిన్నకుంటిఁ గాని వేరొండుగాదు. ఇపుడు తమ సెలవయ్యె నేని,

(35 అనుబంధము)

సీ॥ వాయువేగంబున ♦ వడిబోదు మీయాజ్ఞ
సూర్యచంద్రాదులు ♦ సుడివడంగ
విరిగి శైలాగ్రముల్ ♦ విపుల వృక్షసమూహ
మెరిగి మింటికిజేరి ♦ యిలబడంగ
వరగిరీంద్రమ్ములు ♦ వడవడ వడకంగ
భూనభోంతరములు ♦ బొబ్బలిడఁగ
తోయధులెల్లను ♦ దూలి పొర్లాడంగ
దిక్కులు పెక్కగాఁ ♦ బిక్కటిలఁగ

తే॥ గీ॥ దాటివారాశి యవలీల ♦ దాటినేను
లంక నిశ్శంకఁజొచ్చి స ♦ ల్లలిత సీత
జాడలెల్లను దెల్పెద ♦ సత్వరముగ
నరుగుదెంచెద సెలవిమ్ము ♦ నధికప్రీతి॥

కపిపుంగవులారా! మీ యాశీర్వాదము చేతను, యువరాజు దీవనచేతను శ్రీరామ మంత్రబలముచేతను, నిఁక లంకఁజొచ్చెద. సెలవొసంగుడు.

జాంబ—ఆంజనేయా! మంచిది పోయిరమ్ము.

ఆంజ—చిత్తము. సర్వము రామమహిమయే

("రామ రామ రామ" అని యెగిరిపోవును)

అంగ—కపిపుంగవులారా! ఆహా! మనయాంజనేయుని జవ మేమని వర్ణింతును? అతనిధాటికు నిలువలేక భూధరంబులెల్ల నల్లలనాడుచున్నవి చూడుడు. ఔరా వాతజాత!

జాంబ—ఔను కపులారా! ఆంజనేయుని వర్ణింప నెవరితరమగును? ఓయీ! అంగదా! ఆంజనేయుని రాక నిరీక్షించుచు స్వయంప్రభా గుహాముఖంబున నుందము రండు.

అంగ—చిత్తము అట్లనే సేయుదము.

(అందరు నిష్క్రమింతురు.)

తురీయాంకము సంపూర్ణము.

శ్రీ

సంపూర్ణ రామాయణము.

పంచమాంకము.

ప్రథమరంగము - కోటముంగిలి.

(ఆంజనేయులు, లంఘిణి ప్రవేశము.)

లంఘి—ఆఁ ఎక్కడి దీ వింతమృగము?

గీ॥ ఎవ్వఁడవుర యిప్పటి కి ◆ టుల వడిగ
వచ్చితివి గొంకులేక? నీ ◆ వధయొనర్తు
చెప్పు వృత్తాంతమంత నో ◆ చెనటికోతి!
విప్పు గంతులు చాలించి ◆ వేగిరంబ॥

ఓరీ! అడవియందుగల ఆకలములుదిని మత్తుచే నిక్కడికి వచ్చితివా? ఇంక నిన్విడచుటలేదు. నీ వృత్తాంతమంతయు వినెదపదము.

ఆంజ—ఓసీ! నేను శ్రీరామదూతను. హనుమంతుడు. మీ లంకాపట్టణంబునగల వాపీ కూప తటాకంబులు జూడవచ్చితిని. ఒక్కపరి లోనికి బోనిమ్ము.

లంఘి—ఓరీ! రాజాజ్ఞ సెలవులేనిది పోవుటకు వీలులేదు.

ఆంజ—నన్ను పోనిచ్చెదవేని లంకలోని టెంకాయ తెచ్చిపెట్టెద.

లంఘి—టెంకాయలు లేవు గింకాయలు లేవు. ఇక పొమ్ము.

ఆంజ—అట్లనే పోయెద (అని లోపలికిపోవ ప్రయత్నించును.)

లంఘి—ఓరీ వెధవా! యెచ్చటికి బోయెదవు? (అని నెత్తినకొట్టును.)

ఆంజ—ఓసీ మొండిరండా! యెంతదానవే! మగవాండ్రి మగనివలె గన్పట్టుచున్నావు.

గీ॥ పడతివంచును నినుజంపఁ ◆ బాపమనుచు
మిన్నకుండిన గని ◆ మితిమీఱియిట్లు

మిట్టిపడుచుంటివా నీడు ◆ మిట్టిపాటు
నడచెదను చూడు క్షణములో ◆ నఘురరండ!

(అని గుద్దును.)

లంఘి—(క్రిందబడి) అయ్యా హనుమంతా! రావణుఁడు సీతను దెచ్చుననియు, సీతాన్వేషణముకొఱకు మర్కటులు వచ్చెదరనియు, ఆ మర్కటునిచే దెబ్బ తిందువనియు, నాటనుండియు నీలంకకు చేటుగల్గుననియు, పిమ్మట రావణుని కుటుంబనాశన మగుననియు, తొల్లి బ్రహ్మదేవుఁడు దెల్పియుండె. అతడు చెప్పినట్లు నీ గుద్దునకు ప్రాణావశిష్టురాలనైతి. గావున నన్ననుగ్రహించి నీవిఁక యథేచ్ఛగా లంకాపురమంతయు గలయఁదిరుగుము. నాకు సెలవొసంగుము.

ఆంజ—ఔరా! మంకిణీ ఎంతదానవే! నీ లంకవాసుల గుండెలలోని గాలమని తలంచు టెరుగవేమి!

(లంఘిణి విశ్రమించును.)

ఆంజ—ఆహా యేమిరా యీ లంకాపట్టణ వైభవము!

హరిణగతి రగడ:- —

ఈ పురివైభవ ◆ మేమనియనదగు
కాపురమిట శ్రీ ◆ కాంతామణికిట
గోపుర మందిర ◆ కోష్ఠప్రహరులు
గోపనలెంకలు ◆ గొప్ప బజారులు
బంగరు గోడలు ◆ పరిసోయగములు
పొంగుచు దిరిగెడు ◆ పొలతుల గోటులు
మాకందంబులు ◆ మాజీఫలములు
శ్రీకకులంబులు ◆ శ్రీ గంధంబులు
పనసలు కమ్మని ◆ బదరీ ఫలములు
అనటుల సంతతు ◆ లట దానిమ్మలు
కర్జూరంబులు ◆ కమలఫంబులు
గొజ్జంగులు సిత ◆ కుముదసంతతులు
నారంగంబులు ◆ నసగజనిమ్మలు
మారేడులు మరి ◆ మల్లెలు మొల్లలు
తేమలవు తీగెలు ◆ ఘుమఘుమ నిమ్మలు
రమణీయంబుగ ◆ రాజిలు తరువులు
పిండెలు ద్రాక్షలు ◆ బెళ్ళుఫలంబులు

గ్రిందు గొలుపు క ♦ న్నవకుపసందులు
కిలకిలలాడెడి ♦ కీరభాషణలు
కలకలఁబల్కు పి ♦ కాలాపంబులు
గోరంకులు మృదు ♦ కూజితములు పలు
పారావతముల ♦ పలుకుబలుకులు
తమ్మితేనియల ♦ ద్రావిన తేటులు
ఝుమ్మని చేసెడి ♦ సొగసగు రుతములు
పట్టణమంతయు ♦ పర్వినమ్రాకులు
దిట్టపునీడల ♦ దనరినతావులు
చల్లదనంబుల ♦ సౌరభ్యంబులు
నుల్లమిగుర్పఁగ ♦ నుత్సాహంబులు.

ఆహా! యెందుజూచినను కలంకము లేకుండుటచేతనే! లంకాపట్టణమని ఖ్యాతిగాంచినది. పురదర్శన లాలసుండనై మైమరచి రాము కార్యము నారయక చరించుచుంటినే? ఏమి నాబుద్ధి మాంద్యము? ఈ సౌధము లందెచ్చట నుండునో రాము దేవేరిని దర్శించెద (అని వెదకుచు) ఆహా! యీ సౌధరాజమేమి? (వినుచు) ఆఁ యేమీ! ఇంద్రజిత్తనియా చెలికత్తె బల్కునది. (చూచి) ఇచట సీతలేదు. ఇంకొక యింటజూచెద. (వినుచు) యేమీ? అక్షయ కుమారుడనియా సేవకుడుబల్కుట. (చూచి) ఇందును జానకిజాడ కాన్పించదయ్యో. అయంగణము చూచెద.

(చూచి) రామ రామ రామ. నేడెంత పాపకార్యమొనర్చితిని.

చ॥ కటకట బ్రహ్మచారినయి ♦ కన్నులఁజూడఁగ రానికార్యముల్
దటుకున గాంచఁగావలసె ♦ దామరసాక్షుల గాత్రమర్మముల్
పటుతరలీల నానొసట ♦ పద్మజుడిట్టుల వ్రాసెనక్కటా
దిటమగు నాదుపాపముల ♦ ద్రెంపగ జేయుత రామనామమే॥

అయింట నెవ్వరో మాటలాడుచున్నారు. పోయి చూచెద (చూచి) ఘోరార పచ్చిమాంసమును దిని సారాయిని ద్రావుచు మత్తుచే గలహించు చుండిరి. యేమీ వీరల దుండగము! (విచారముతో) అయ్యో రామ చంద్రా!

(౮౮. అనుబంధము)

చ॥ తిరిగితి నఁగణంబులను ♦ దిమ్ముతిన్నడి వీధులన్నియుఁ
గలయఁగ మండపంబులను ♦ కాంతల సౌధములెల్ల జూచితిఁ॥

పురమున గోపురంబులను । పొల్పగుమేడల నెల్లగాంచితిగా
హరిహరిగాంచనైతి జన । కాత్మజనెందును నేమిసేయుదుగా॥

అయ్యో దైవమా! నేటికి రెండుదినములనుండి పట్టణమంతయు గలయం దిరిగినను రాముదేవేరిని గాంచనోచనైతినిగదా. హా! రామా! ఇక రావణుని యంతిపురబునకుం జని చూచెదగాక!

(37 అనుబంధము) (అని నిష్క్రమించును)

(ద్వితీయరంగము-రావణుని యంతఃపురము)
(రావణుడు మండోదరి శయనించియుందురు.)

ఆంజ.—(ప్రవేశించి) ఆహా! రాముదేవేరియగు జానకిని నీసౌధమున గాంచితిని గదా! నేనిక ధన్యుడ (మరలజూచి) ఆ! యేమి నాబుద్ధిమాంద్యము! నిశ్చయముగా రాముదేవేరియేయైన,

గీ॥ రావణుని సెజ్జపై నిట్లు । రామరామ
సంతసంబున నుండునా । సత్యశీల?
(చూచి) కాదు కన్గొన రావణు । కాంతగాని
జానకీదేవి గాదు సం । శయమికేల?

అదినిశ్చయముగా రావణుని భార్యయగు మండోదరియే? (ప్రకాశ) అయ్యో! పరమపతివ్రతామతల్లియగు సీతామహాసాధ్విపై నట్టి బెట్టిదంపు వాక్యములు బల్కితిని. శ్రీరామ రామ రామ. యెంతపాపమతిని! నా పాపము రామనామమే పావనము సేయుగాక (వినుటనభినయించి) ఏదేదో ప్రసంగించుచున్నారు. (ఏదోవినియెద) (అని ఒకవైపుననుండును.)

మండో—నాథా! నేడొక విపరీతపుకల గంటిని. ఒకానొక మర్కటుడు మన లంకనంతయు గాల్చినట్లును, అశోకవనమును గూల్చినట్లును, సీతామహాదేవితో ప్రసంగించినట్లును, కలగంటిని. సీతాదేవిని దెచ్చి మన లంకయందుంచినది మొదలు నామానస మేలాగో నల్లకల్లోలమగుచున్నది. మీ కనేకవేల స్త్రీలుండ మనుజాంగనయగు సీతయేల? మాకన్న సౌందర్యవతియా? దేవా! సీతను రామునకిడితివేని మనకు జయముగల్గును. నామనవి వినుడు.

రావ—ఓసీ పిరికిదానా! కోతి గీతి నన్నేమిసేయును?

మండో—నాథా! కోతియేగాదు, వాల్మీకిచే వ్రాయబడిన రామాయణమందు సైతము కోతులచే నీలంక నాశనమగునని వ్రాసియున్నది. మీరు గాంచలేదా?

ఆంజ—ఈమె కోతియనుచున్నది. నారూపము కనుపించుచున్నదా యేమి?

[38 అనుబంధము.

రావ—ఈపిచ్చివాగ్రిలకేమి! రామాయణమును దానిరచించిన వాల్మీకిని చుట్టు జుట్టి గిరగిరత్రిప్పి సముద్రమున బారవైచెద. ఇక మాటలాడకుండుము. నా ప్రతాపమంతయు నెఱిగియుండియు నేమియు నెఱుగని పిచ్చిదానివలెం బల్కెదవేమి? ఇక మిన్నకుండుము. నే నశోకవనమునకుం జని సీత నన్నుగోరునట్లు జేసెద.

మండో—నాథా! నామనవి చిత్తగించుము. అశోకవనమందుగల సీతచెంత కేగితిరేని మనకు తప్పక కీడుచేకూరును. కాన మీరు పోవలదు. ఆ రూపవిహీనురాలితో నేమిపని?

ఆంజ—(తనలో) సీతామహాసాధ్వి యశోకవనమందుండెనని వీరు ప్రసంగించుచున్నారు. ఇక నేనశోకవనమున కేగెద ఇంక వీరేమి ప్రసంగించెదరో చూచెద.

రావ—దేవీ! పురుషుడు పరస్త్రీని మోహించిన కులకాంతలు వద్దనియు, కూడదనియు, చేటనియు, గీటనియు, పెద్దమ్మయనియు ననేకవిధములం బల్కెదరు. ఇంక నీ వేదాంతములు గట్టిపెట్టి మాటాడకుము.

ఆంజ—(తనలో) మూర్ఖుడగు వీనికి పతివ్రతోపదేశము లహితమాయెనే!

రావ—నేనిదేపోయి సీతను వరించెద. అంతయు కాకె యంగీకరింపకున్న బలాత్కరించెద. (అని లేచును)

ఆంజ—(తనలో) వీనికి కాలమాసన్నమైనది.

మండో—నాథా! మీరు పోవలదు. (అని పట్టుకొనును) (39 అనుబంధము.)

రావ—నన్ను నిరుపుము. నేను పోకమానను.

ఆంజ—(తనలో) నీవు పోయిన చావకమానవు.

రావ—సఖీ! సుఖముగా నంతిపురమున నుండుము పొమ్ము. (నిష్క్రమించును)

మండో—హా! యిదియొక వెర్రి.

సీ॥ వినడాయె నానుడి ♦ కనడాయెం గష్టవ
మనడాయెనే కొంక ♦ మనముగుదిరి
వలదంచు నేపల్క ♦ గలవాణిశయుని సీతం
దిలకించబోయెనే ♦ దలపకుండ
హితవాక్యముల వీడి ♦ యతనుకోలకు నోడి
వెతలందుటకు నాయె ♦ వెఱగుబుద్ధి
కాదంచు నీకిది ♦ వాదించి యిది పాడి
గాదంచు బోధింప ♦ ఘనులులేరె

గీ॥ చాలమారుని బారికి ♦ పాలుమాలి
గోలసీతను గన్గొని ♦ చేలకిటి
సోలు నానాథుమదిని గ ♦ గ్గోలు పెట్టి
మేలు నాకొనరింప రీ ♦ కాలమునను॥ (నిష్క్రమించును.)

ఆంజ—వీనికన్న ముందర నశోకవనము ప్రవేశించి వీని చేష్టలు చూచుచుండెద. మేరమీరిన యెడల రామునిచే నొనరింపబడు కార్యమునకు నేనే సాహసించెద. (అందరు నిష్క్రమింతురు).

(అవనికజారును)

తృతీయరంగము – అశోకవనము.

(విషాదముతో సీత, వికారరూపములతో రాక్షసాంగనలు ప్రవేశింతురు.)

సీత—అయ్యో దైవమా. (40 అనుబంధము).

చ॥ పుడమికి బుట్టియుం జనక ♦ భూపుని యింటను బెంపునొంది యా
పుడమిని సూర్యవంశమున ♦ పూజ్యతనొందిన రామమూర్తికిన్
బడఁతుక నయ్యు నే సకల ♦ భాగ్యములందియు నక్కటక్కటా
యుడురుచు రాక్షసాధముని ♦ యాజ్ఞను గుందగనాయె దైవమా!

ఉ॥ తప్పని యెంచ కేను మును ♦ దంపతులన్ బెడఁబాపి యుంటినో
చిప్పలుగల్గె నాకిపుడు ♦ సీనదయాపగ! రామచంద్ర! నా
తప్పును సైచు లక్ష్మణుఁడ! ♦ దాగునె కర్మము లెల్లకాలమున్
నెప్పుడొ రంగ జీవములు ♦ నే నొనరించిన నోములేమగున్?

గీ॥ పరగ లక్ష్మణు దిట్టిన ♦ ఫలము నేడు
గంటి నానాథునింబాయు ♦ గంటినకట
యసురకాంతల దుష్టవా ♦ క్యములనెల్ల
వినుచునుంటిని మొండినై ♦ మనుచునుంటి॥

అయ్యో దైవమా! నాదేహ మర్ధాంగమనుటచే జచ్చుటకైన స్వాతంత్ర్యము సంగవైతివే! నావంటి దురదృష్టురాలు బ్రతికి పుట్టినింటికి మెట్టినింటికి నపయశము దెచ్చుచుండ జంపక చూచుచుండ నీకు తగునా? (చూచి) హా దైవమా! దనుజాధముండగు రావణుండు మరల నిటే వచ్చుచున్నాడు. ఎటువంటి పలుకులబల్కి నన్ను బాధింపనున్నవాఁడో కదా? హా! నాథా! నీయర్ధాంగి కెట్టియాపద చేకూరినది. (అని తలవంచుకొనును). (41 అనుబంధము)

రావణుడు ప్రవేశము. (42 అనుబంధము).

రావ—ఆహా! యేమి దీని సౌభాగ్యము! త్రిజగన్మోహిని యన దీనికే తగును

(ప్రికా) సీతా! యేటికిట్లు నిద్రాహారములుమాని యుండి కృశించెదవు? ఇదిగో యిటువినుము.

సీ॥ ప్రియమైన ఘనమైన ◆ పీతాంబరములుండఁ
గడు మైలపుట్టముల్ ◆ గట్టనేల
కస్తూరి చందన ◆ ఘనసారములు గల్గ
పృథ్వీధూళిని నీవు ◆ బ్రుంగనేల
షడ్రసోపేతాన్న ◆ సారంబులుం గల్గ
నుపవాసములు జేసి ◆ యుండనేల
విరియుపూగుత్తుల ◆ గురుసెజ్జలవి గల్గ
కటికినేలను బండి ◆ కందనేల
గీ॥ విజయ లక్ష్మికి విభుఁడనై ◆ వెలయుచుండ
నన్ను గోరక నీవింక ◆ నరునిఁ గోరి
కందమూలంబులను దిని ◆ కానలోన
గష్టమేలను గడిపెదా ◆ కలికిమిన్న!

ఓసీ వెఱ్ఱిదానా! నరాధముఁడగు రాముని గోరుటచే నీకిట్టియిక్కట్టులు సంభవించినవి. నీ నాథుండెంతదుష్టుఁడు కానిదే కన్నతండ్రి కానలకంపునా? ఇప్పటికైనను తెలివిఁదెచ్చుకొని దుష్టుఁడగు నీపతిమాట దలంపక నాయంతిపురంబునకు రమ్ము.

సీత—(గడ్డిపోచ చేతబట్టుకొని దానిఁజూచుచు) ఓరీ రావణా! యేల నీవిట్టి దుర్భాషలాడెదవు? నీకు జీవములపై నిచ్ఛయున్నచో నిప్పుడు,

చ॥ వినయము మీర నన్ను రఘు ◆ వీరునకిచ్చియు కేల్మొగిడ్చి నన్
గని నను వేగ నెమ్మదిని గౌరవమొప్పగ గాచుఁ బ్రోచురా
వినము మదీయవాక్యముల ◆ వీరుడనంచని వెఱ్ఱివీగ నీ
జనములు ప్రత్యమితుల్లిట ◆ జచ్చుట నిక్కము రాక్షసాధమా!

ఓరీ రాక్షసా! నీకు జీవితముపై నిచ్ఛయున్న, నన్ను రామునకర్పించి శరణాగతవత్సలుఁడగు రఘువీరుని మన్ననలకు లోనగుము. లేకున్న నీకిఁక పుడమిపై బ్రాణంబులుండవు. నామాటవినుము.

(43 అనుబంధము)

రావ—ఎంతదానవే స్త్రీహత్య పాపమని శాంతివహించ మేరమీరి బల్కుచుంటివా? మానవాధముఁడగు రామునకు నిన్నొసంగుటకాక నమస్కారముకూడ జేయవలయుగా! తొందరొందకుము. నిన్నిచ్చి నమస్కారము జేసెదనులే,

సీత—ఓరీ క్రూరుఁడగు నీకు బరసుపతివ్రతలతో బలుక నధికారము లేదు? కాన నీవింక పొమ్ము (అని తలవంచుకొనును)

రావ—ఇది వినయోక్తులతో లొంగునట్లు లేదు. (అని రాక్షసాంగనలజూచి) ఏకజటా! హరిజటా! యేమిచేయుచుంటిరి?

ఏక—రాక్షసేశ్వరా! తమసెలవున కెదురుచూచుచున్నాము.

రావ—రాక్షసాంగనలారా! సీతను రెండునెలలలోపల నా కెట్లయినను స్వాధీనము జేయుడు. అట్లుగానిచో మీ కరవాలములచే ఖండించి వండికొని దండిగా తిండి తినుడు. నే నిదే పోయెద. ఈకార్య మెట్లు నెరవేర్చెదరో!

హరి—చిత్తము. రాక్షసేశ్వరా ఇదెంతపని!

రావ—మంచిది. (నిష్క్రమించును)

హరి—ఓసీ సీతా! మా రాజరాజేశ్వరుడగు రావణుని వరించుము. లేకున్న నా కత్తిచే ఖండించెదను. మాటాడవేమి? (అని కత్తిద్రిప్పును)

సీత—రామరామ యెట్టి కర్ణకఠోరము లాలించవలసివచ్చెను!

ఏక—ఓసీ సీతా! ఇంద్రునికన్న మించినభాగ్యముగల మారాజునువరించుము. లేకున్న నిన్ను బ్రతుకనిచ్చుటలేదు. (అని కత్తిద్రిప్పును) మాఱుపల్కవేమి?

(44 అనుబంధము)

త్రిజట—(నిద్రలేచి) ఓరాక్షసాంగనలారా! శాంతించుడు. రాక్షస కులనాశము సమీపించినది. ఏలయిట్లు వదరెదరు? ... (45 అనుబంధము)

ఏక—సీతా! మాటిమాటికి రామరామయనుట మానుము. ఇకమీద రెండు మాసములు గడువిచ్చితిని. గడువులోపల మారాజును వరించుము. లేకున్న నిన్ను ఖండించుట సత్యము. నమ్ముము.

త్రిజట—ఓసీ ఏకజటా! యేమే యిట్లు వదరెదవు? సీతారాముల మహిమ వినుము. రాములవారు తమ్మునితోడ పుష్పకవిమానారూఢుడై అయోధ్యాపురంబున కేగినట్లును, రావణుఁడు మేనెల్ల రక్తమలందికొనినట్లును, నల్లని వస్త్రములు ధరించినట్లును, తైలపానము చేసినట్లును కలగంటిని. కావున నింక శ్రీరామ జయంబును, రావణ నాశంబును కాగలదు. ఈ మహాసాధ్విని నింక నేమియు ననక నుపచారము సేయుడు. లేకున్న మనకు గతులులేవు.

హరి—ఏమో నీవేచేయుము. మాకు నిద్రవచ్చుచున్నది. (నిద్రింతురు.)

త్రిజ—అమ్మా! సీతా! ఊరడిల్లు మూరడిల్లుము.

అంజ—ఈముండ ఇంకను మేలుకొనియుండినదే! నేనెట్లు దేవితో మాటలాడుదును? తెల్లవారివచ్చుచున్నదే.

సీత—అమ్మా త్రిజటా! యీ నిర్భాగ్యురాలి కింతటి భాగ్యమొదవునా? ఇంక నాకు మరణమే శరణము. (కండ్లు మూసికొనును)

త్రిజ—అమ్మా దుఃఖించకుము నీకు శుభమే చేకూరు. ఆహా! నిద్రవచ్చుచున్నది (పరుండును.)

సీత—(మెడ కురిబోసికొన యత్నించును)

ఆంజ—అయ్యో! సీత చావున కుంకించుచున్నది. అమ్మా జానకీ! నీ నాథుండు సోదర సహితంబుగా ఋష్యమూకాద్రిపై సుఖమైయుండె. నీవు ప్రాణ త్యాగము చేసికొనవలదు.

సీత—(తనలో) ఆం యేమది. కలయా? నిక్కమా? కోతిని స్వప్నమందుగన్న యశుభమని పెద్దలు బల్కుదురు. రామ రామ రామ రామ. ఓరీ రాక్షసాధమా! దొంగవై నన్ను గొనివచ్చినది చాలక కోతిరూపమున నన్నలయింప వచ్చితివా? ఓరీ నీచా!

ఆంజ—అమ్మా! నేను రాక్షసుండను గాను. నిక్కముగ నమ్ముము. నేను రామ దూతను. తల్లీ! నీ సేమమారయుటకై నన్ను రాముండు బంపియుండె. నిక్కముగా నేను శ్రీరామదూతనుగాని రాక్షసుడను గాను.

సీత—ఓరీ! నిక్కముగా నీవు రామదూతవేయైన రాముని రూపలావణ్యములు వర్ణించితివేని నమ్మెద.

ఆంజ—అమ్మణ్ణీ! మహాప్రసాదము. చిత్తగించుము.

గీ॥ నీలములమించు కాంతులు । నిగ్గుదేరు
మేనికాంతులు గల్గున । మేయ యశుడు
దీనజనబాంధవుండు సు । ధీయుతుండు
భూరిభుజ విక్రముండురా । ముండు తల్లి॥

అమ్మా! వానరుండనగు నేను వారిని వర్ణించ నెంతవాడను? మరియు రూపమునందును, గుణమునందును, శౌర్యమునందును, రామునకు వెను దీయుడు రామానుజుండగు లక్ష్మణుండు. అమ్మా! నిక్కముగా నే నీదాసుడ నమ్ముము. (అని నమస్కరించును) తల్లీ నీ నిజేశుండు సకల గుణాభిరాముం డగు శ్రీరాముండు నీ కానవాలొసగిన ముద్రిక యిదిగో గ్రహించుము. (అని ముద్రికనిచ్చును).

సీత—(తీసికొని) అయ్యో రామరత్నమా? యెన్నాళ్లకు నిన్ను గంటిని. ఓ యంగుళీయకమా!

శా॥ కారుణ్యంబున రామచంద్రునకు న । స్కల్యాణముగా జేసి నీ
వీరీతిం బెడబాసి మమ్ములను । నీ వెట్లుంటి విన్నాళ్ళు హా

పారంబింతయు లేని ప్రేమమున నా ♦ ప్రాణేశు నన్గూర్చగా
జేరగావచ్చితి వంతెచాలు నిను నే ♦ జేకొందునో రత్నమా!

ఓ రామరాజ భూషణమా! దేశాంతరమున నున్న నన్నును నానాథుని గూర్చవచ్చితివా? నాయనా కేసరిపుత్రా! నీవు కేసరిపుత్రుడవని సార్థక నామము నిల్పుకొంటివి. అయ్యా! నాకు రాముని క్షేమము దెల్పి నా ప్రాణములనిల్పి పుణ్యము గట్టుకొంటివి. నీ వాక్యగంతున లంక ప్రవేశించి యింతయుఁ దిమ్మరితివి. ఇట్టి ధైర్యసాహసములు గల నీకు నీయధమ దానవులచే భీతిలేదు. ఇకమీద నిశ్చల స్వాంతుడవై యుండుము. అయ్యా! నన్నెప్పుడు రాముడు సాకేతపురి జేర్చును.

అంజ—అమ్మా! నీ కొరకు శ్రీరాముఁడు అన్న పానీయంబులు విసర్జించి మిగుల గుందుచున్నాఁడు. తల్లీ! మీ క్షేమవార్త లెరింగినతోడనే, నాకన్న మిన్నలగు ప్లవంగేశ్వరులగూడి రాక్షసులనాశంబొనర్చి కొలది కాలములో నిన్ను సాకేతపురము జేర్చగలఁడు. చింతింపకుము. తల్లీ! నీ విచ్చట నిలువలేనిచో నా భుజములపైగూర్చుండుము. నిముషమాత్రములో శ్రీరాముని చెంత జేర్చెదను.

(III అనుబంధము.)

సీత—అయ్యా! నీవంతటి సాహసుండవేగాని వట్టి పిరికిదాన. అంతటి కార్యమునకు నేను సాహసింపఁజాల. నీవు మార్గమధ్యమున రక్కసులతో బోరాడు నప్పుడు భీతిల్లి క్రిందపడిమెద, గావున నన్ను క్షమింపుము. మరియు నీవు నన్నిప్పుడు గొనిపోయిన యిది యంతయు దొంగతనముగా నుండును.

అంజ—చిత్తము. మీ యిష్టము. అమ్మా! నే నిట్లనేయుండువాఁడనుగాను. నా నిజరూపమును జూడుము. [అని విశ్వరూపము జూపించుచున్నాడు].

సీత—అయ్యా! యింక నీ భీకరాకృతిని జూడఁజాలను. శాంతి నొందుము, శాంతి నొందుము.

అంజ—అమ్మణ్ణీ నేను,

గీ॥ తడయరాదింక శ్రీరామ ♦ ధరణిపతికి
నిచటి జాడలు దెల్ప నే ♦ నేగవలయు
రాఘవులు నమ్మ నేదైన ♦ రమణియొకటి
యానవాలిమ్ము సెలవిమ్ము ♦ నేనుబోదు॥

సీత—అంజనీపుత్రా! యిదిగో! యీరత్నమునుగొని, నా నాథునకిడి నా యీవిన్నపమును విన్నవింపుము.

సీ॥ పాషాణమును ద్రొక్కి ♦ పడఁతిగాఁ జేసిన
పాదంబులకు నింకఁ ♦ బ్రణతులనుము
తారకమంత్రమై ♦ ధరణిఁ బెంపొందుమీ
రామనామము నమ్మె ♦ రమణియనుము
మిమ్ము మీరెపలుకన ♦ మతిలేని వదినెను
క్షమియించుమంచుల ♦ క్ష్మాసుతనుము
మాసమ్ములో లంక ♦ మసిమొనర్పకయున్న
సత్యము జానకి ♦ చచ్చుననుము
గీ॥ అన్నమును నిద్ర విడనాడి ♦ యున్నదనుము
మిమ్ము హృత్పద్మముల జాలి ♦ నమ్మెననుము
దిక్కెవ్వరు లంకలో ♦ మ్రొక్కెననుము
అంజనీపుత్ర! సీత యి ♦ ట్లాడెననుము॥

మిగులఁ జింతింపుచు నిట్లుగా నుడివినదని విన్నవింపుము.

ఆంజ—చిత్తము. తల్లీ! పోయివచ్చెద. సెలవొసంగుము (పోవుచు) నేను లంకాపట్టణమునకు వచ్చి రిత్తగా పోవుట శూరుడనగు నాకు తగవుగాదు. గాన కొన్ని ఫలంబులఁ దిని యీ వనమెల్ల నల్లకల్లోలము చేసిపోయెద.

(అని నిష్క్రమించును) (యవనిక పడును)

(తురీయరంగము—అక్షయుఁడు, ఇంద్రజిత్తు, మఱికొందరు రాక్షసులు ప్రవేశము)

అక్ష—ఓరీ కోతీ! నందనవనమెల్ల నాశనము సేయుట పౌరుషముగాదు. నన్ను గెల్చి ప్రాణములు నిల్పుకొనుము.

ఆంజ—ఓరీ పిరికిరాక్షసా! నిన్ను వాలమునఁ జుట్టి జలధిలోఁ బారవైచెదఁ జూడుము.

అక్ష—ఓరీ! [47 అనుబంధము]

గీ॥ మేరమీరిట్లు బల్కుట ♦ తీరుగాదు
కదనమందున నిల్వుమీ ♦ కదలకుండ
మట్టుబెట్టెద నిన్నింక ♦ మిట్టిపడకు
కొండ యనుకోర నన్గన ♦ పండుకోతి॥

(అని బాణములు వేయును)

ఆంజ—

ఉ॥ చాలునుచాలు నాపుమిక ♦ చప్పరి తూపులఁగాంచినాడ నా
వాలముతోడ మొత్తెద న ♦ వారితశూరత మీరిలనిల్వఁడీ
బాలుఁడవంచు నెంచి మదిఁ ♦ బాపమటంచని ప్రేమఁజూపనీ
కాలము వచ్చి పిల్వఁగను ♦ గాలుని చెంతకుఁ బోవ ముంగువే!॥

ఓరీ! అక్షయుడా! యీదెబ్బతో నీవుచెల్లు (అనివాలముతో గొట్టును)

(అక్షయుడు క్రిందపడును)

ఇంద్ర—ఓరీ మాయకోతీ! బాలుఁడగు అక్షయకుమారుని జంపుటయా నీ గండుతనము? నష్టము తేర్చి మరీపొమ్ము.

ఆంజ—ఓరీ! నీసోదరునిగతి యేమయ్యెను? నీవును అంతియే; రమ్ము.

ఇంద్ర—ఓరీ! బ్రహ్మాస్త్రముచే నిన్ను గట్టివైచెద జూడుము.

ఆంజ—అటులనా? రానిమ్ము. (48 అనుబంధము.)

ఇంద్ర—(బ్రహ్మాస్త్రము వేయును.)

ఆంజ—రామరామరామ (అని క్రిందపడును. ఇంద్రజిత్తు హనుమంతుని రెక్కలు గట్టును.) (యవనికపడును.)

పంచమరంగము - రావణుని సభాస్థానము.

(విభీషణుఁడు, రావణుఁడు, రెక్కలుకట్టినహనుమంతుఁడు ప్రవేశము.)

ఆంజ—(తనలో) తొల్లి బ్రహ్మదేవుఁడు నీవు బ్రహ్మాస్త్రముచే నేడుగడియలు గట్టబడియుందువు. పిమ్మట నిన్నది వీడునని వరమిచ్చియున్నాడు; కావున నట్లనేకాగలదు. ఇంతలో రావణాసురునితో ప్రసంగించెద.

రావ—తనయా! అక్షయకుమారుని జంపిన కోతి యిదియేనా? ఓరీ వనచరాధమా! నీ విక్కడి కేలవచ్చితివి? నిన్నెవరుబంపిరి? సత్వరముగా జెప్పుము. లేకున్న నిన్ను శిక్షించెద.

ఆంజ—ఓరీ! నేను వాయుపుత్రుండ. రామదూతను. సీతాదేవిని వెదకవచ్చితిని. మరియు నిన్ను జూడదలంచియు, నీతో ముచ్చటించదలంచియు, నీతనయుని బ్రహ్మాస్త్రముచే బద్ధుండనై యిటువచ్చితిని. అది యటుండనిమ్ము. నన్ను బంపినది రాముఁడు. ఆరాముని ప్రతాపము దెల్పెద వినుము.

ఉ॥ శంకరు జాపమున్విరిచె । సాహసు, భార్గవు నోటుబుచ్చె నీ
జంకక పాశబద్ధునిగ । సల్పిన వాలిని గోలగూల్చినా
డింకను రాక్షసాధముల । నెందరినో దునుమాడె, నోర నీ
వంకకు నన్నుబుచ్చె నిక । వారిపరాక్రమ మేమిజెప్పుదున్॥

ఓరీ రావణా! నా ప్రతాపము వినుము.

ఉ॥ తోటలు ద్రుంచివైచితిని । త్రొక్కితిఁ గుద్యములన్ని నుగ్గుగా
మేటియటన్న నీసుతు ని।మేషములోపలఁ జంపివైచితిన్
ఘాటిగ నీదుమస్తకవి । తానముఁ దన్నగ నెంచియుంటి మో
మోటమి సుంతలేదు మరి । యూరక వాగకురోరి రావణా॥

(అని తన్నబోవును. రాక్షసులు బట్టుకొందురు.)

రావ—ఓరీ గర్వపోతా. దూతవగు నీకెంత యధికారముగలదో యట్లుండక మీర మీరుచుంటివి! నిన్నిప్పుడే ఖండించెదను చూడు. (అని కత్తియెత్తును)

విభీ—(అడ్డమువచ్చి) అన్నయ్యా! శాంతమూనుము. నేతనువీడి దూతనుజంపుటచే లోకులు మిగుల దూషించెదరు. కావున యీ దూతకు బుద్ధివచ్చునట్లొక ముద్రవైచి పంపుము.

రావ—అట్లయిన వీనితోకకు తైలములోముంచిన గుడ్డలుచుట్టి అగ్గిముట్టించి పంపుడు. సీతకొరకై వచ్చినకోతికి వాత యిడియని లోకులుమెత్తురు.

విభీ—మంచిది. అట్లనే చేసెదము. (అందరు నిష్క్రమింతురు)

ఆంజ—(లంకతగులబెట్టి పునఃప్రవేశము) ఇప్పటికి లంకాదహనమహోత్సవం బైనది. లోకమాతయగు సీతను మరల దర్శించి సెలవు గోరిపయనమై పోయెద.

(నిష్క్రమించును) (యవనిక పడును)

పంచమాంకము సంపూర్ణము.

శ్రీ

సంపూర్ణ రామాయణము.

షష్ఠాంకము.

ప్రథమరంగము—బయలుప్రదేశము.

(రామ, లక్ష్మణ, సుగ్రీవాంగద, హనుమంత, జాంబవంతాది వానరులు ప్రవేశము)

రాము—అయ్యా! సూర్యసూతీ! ఇక జాగుసేయక లంకాపురిజేర సకలవానర సైన్యంబుల సమకూర్చుము.

సుగ్రీ—చిత్తము.

అంగ—అయ్యా! రఘునందనా రావణుని గర్వాంధకార మున్నకొలది హెచ్చుచున్నది. వానిని సంహరించ సత్వరము సెలవొసంగుము.

సుగ్రీ—కుమారా అంగదా! యింక జాగుసేయక సైన్యంబుల సమకూర్చుము.

అంగ—చిత్తము (అని నిష్క్రమించును)

లక్ష్మ—అన్నయ్యా! మిట్టిపడుచున్న రావణాధము నొక్కకోలనే కూలనేసెద. నాప్రతాపముఁ జూడుము.

రాము—లక్ష్మణా! శాంతించుము లంకాపురప్రవేశమైనపిమ్మట కర్తవ్యమాచరింతము. ప్లవంగేశ్వరులారా! స్వామికార్యము నెరవేర్చ ప్రయత్నించుడు.

సుగ్రీ—చిత్తము.

(అంత విభీషణుండు ప్రవేశము)

విభీ—శరణాగతవత్సలా! రామచంద్రా! శరణు! శరణు!!

రాము—ఓయీ భయపడకు. రక్షించెద. నీవృత్తాంతమంతయు జెప్పుము.

విభీ—అయ్యా, అర్కకులాధినాథా! చిత్తగింపుడు. నేను లంకాపురాధీశుడగు రావణాసురుని సోదరుఁడ, విభీషణుఁడనువాఁడ. లోకమాతయగు సీతను శ్రీరాముల కొసఁగుమని నీతులుదెల్ప మాయన్న రావణుఁడవి యవినీతులుగాదలచి నన్ను పరిభవించి లంకయం దుండనీయక పారదోలె. దేవా!

యీ యనాథయగు విభీషణుఁడు గావవేడుచున్నాడు. (అని పాదములు పట్టుకొనును).

లక్ష్మ—అన్నయ్యా! చూచితివే వీనిమాయ? మనమెట్టి మాయలెన్ని చూచినారము? వీఁడు మనకు మసిబూయ దలచి వచ్చి శరణు శరణనుచున్నాఁడు! కాన వీనికి శరణమొసఁగరాదు. నా మనవి నాలింపుము. ఇదె సెలవైన ఖండించెద.

రాము—సోదరా, లక్ష్మణా!

ఉ॥ స్వామిభరింపుమీ శరణు । పాహియటన్నను గాచునట్టి నా
నేమము వీడఁజాలఁ గడు । నిందల పాలగునట్టి కార్యముల్
నామదిఁజేరనీను నను । నమ్మిన రక్షణమబ్బగాని జూ
రాముఁ డధర్ముఁడంచనరె । రాజులు కీర్తి నశింపదే భువిన్ ॥

తమ్ముఁడా! ముందుగా రక్షించెదనని పల్కితిఁగాన వీని విడిచితినేని లోకుల కొక యవినీతి నేర్పినవాఁడనగుదును. ఎద్దియున తొల్లి రక్షించెద నని రాముఁడే నీతి దప్పెఁగాన మనమెంతటి వారమని లోకులెల్లరు నన్ను దలంచుచు ననాచార కార్యములనే యవలంబించెదరు. అట్టి యధర్మము నకును యనృతమునకును నేను సహించజాల. నితడు పరమభక్తుఁడు. ఈతని వీడజాల (అని విభీషణునిపై జేయివైచును).

విభీ—అయ్యా లక్ష్మణా! మన్నింపుము. రావణాసురుడు సురాసురలచేఁ జావు లేకుండ వరప్రసాదము బడసెనుగాని నరునిచేఁ జావులేకుండ గోరలేదు. వాని జంపు నుపాయమును లంకయందుండు రహస్యములను వెలిబుచ్చెద నన్నను గ్రహింపుడు.

రాము—మంచిది. విభీషణా అట్లయిన నిన్ను లంకకు రాజ్యాభిషిక్తునిగా జేసెద. ఇంక స్వామికార్యము నిర్వర్తింపుము.

సుగ్రీ—అయ్యా! రఘుకులనందనా? విభీషణుని లంకకు రాజ్యాభిషిక్తునిజేసెదమని నుడివియుంటిరి. ఒకవేళ రావణాసురుఁడు మిమ్ముల శరణుజొచ్చిన నేమి జేసెదరు ?

రాము—సూర్యసూతీ! అట్లయినచో నాప్రతిన నెరవేర్చుకొన లంకకు విభీషణుని రాజుగానియమించి రావణాసురునకు నారాజ్యమగునయోధ్య నంతయునిచ్చెద.

సుగ్రీ—చిత్తము.

రాము—విభీషణా! లంకకు జేరు నుపాయ మాలోచింపుము. ఇంక జాగు సేయఁదగదు.

విభీ—చిత్తము. అట్లనే జేసెద. అయ్యా సుగ్రీవా! రండు, సేనలఁగూర్చుక పోదము.

(అందరు నిష్క్రమింతురు). (యవనిక పడును).

ద్వితీయరంగము - యుద్ధభూమి.

(ఇంద్రజిత్తు పడియుండును. రావణుడు విషాదముతో)

రావ—హా! తండ్రీ! అనేక మాయలునేర్చి, యెందరెందరినో దునిమి, కీర్తిగాంచి నేటికీనరాధమునిచే యస్తమించితివా?

ఉ॥ హా! యసురాగ్రగణ్య యమ ♦ రాధిప బాహుబలాపహార! హా!
హా! యువరాజ లోకజిత ♦ హా! సుగుణోన్నత వంశదీపకా
హా! యిట బుష్పశయ్య ధర ♦ యయ్యెఁగదా వుదనిద్ర బోవగా
నాయన! మమ్ము వీడిచన ♦ నాయమె నన్నను లెత్తి చూడరా॥

అయ్యో! రావణ వంశాంకురమా! నీకెట్టిగతి చేకూరినది. తండ్రీ! నీవు లేనియెడ నాకీ లంకాపట్టణమేల? ఈ రథ గజ తురగాదివాహనంబు లేల? హా! తండ్రి నీవులేమిచే లోకమెల్ల నంధకారబంధురమైనది. (మోముజూచి) హా!కుమారా! మేఘనాధా! యింద్రదిక్పాలుర సొంపుమాలించి,చెరలబెట్టి జగములనెల్ల బెగడుపరచి యనేక మాయలుపన్ని పగతుర నెగటార్చి కీర్తిగాంచి, నేడీనరాధముని శితశరప్రకరంబులకు లోనై కీర్తిశేషుడవైతివా? హా! తండ్రీ! యిక నే మనజాల. (కోపముతో) ఓరోరీ నరాధమా? కదనమందు నీ రూపుమాప రావణుండిదే వచ్చుచున్నాడు. తొందరనొందకుము. (అని లేచిపోవును.) (యవనిక పడును.)

తృతీయరంగము - యుద్ధభూమియం దొక పార్శ్వము.

(లక్ష్మణుడు మూర్ఛపడియుండును.)

(రాముడు విషాదముతో) (49 అనుబంధము.)

రాము—హా! లక్ష్మణా! సౌమిత్రీ! ఊర్మిళామనోహరా!

సీ॥ సవతులయందున ♦ జననమొందుటగాని
యొకమాతృబిడ్డలో ♦ యనఁగ బ్రజలు
ఒక్క పళ్ళెరమున ♦ మక్కువ మెసవియు
శయనించితిమి యొక్క ♦ శయ్యపైని
శైశవముననుండి ♦ శ్రమలొందనీక నా
సర్వకార్యంబులు ♦ సల్పితీవు
చిరకాలముననుండి ♦ గురుభావమునఁగొల్చి
వనిలోని ఫలములిం ♦ పెనయ నిచ్చి
తే॥ యింతదనుక రక్షించితి ♦ విప్పుడిచట
నన్ను విడనాడిపోతివా ♦ యన్న కనులఁ

జూడ నెగ్గేమి యొనరించి ♦ నాడనయ్య?
అకట ననురునిచేత ని ♦ ట్లయితివయ్య॥

సుగ్రీ—మహాత్మా! సర్వమెరింగిన మీరే యిట్లు దుఃఖింప మాబోటివారి గతియే మగును? దుఃఖోపశమనము జేసికొనుడు.

రామ:—ఓయీ సూర్యసూతీ! నా కాపదలమీదనే ఆపదలు వచ్చుచున్నవి.

గీ॥ రాజ్యమేలుటలేక న ♦ రణ్యములకు
జనుటయేగాక, ననురచే ♦ జనక సుతను
గోలుపోవుటగాక, నా ♦ కుడిభుజమ్ము
నైన; లక్ష్మణుఁడనిపడ ♦ నయ్యెనయ్యొ॥

విభీ—ఓయీ హనుమంతా! రఘువరేంద్రునకు దుఃఖమంతకంతకధికమగుచున్నది. లక్ష్మణుఁడు మృతినొందెనో లేక మూర్ఛనొందెనో కనుగొన సుషేణునకు దక్క నన్యులకుఁ దెలియదు. కాన నింద్రజిత్తు బాణవేదనకు నిలువలేక నేమూలనో పరితపించుచుండవచ్చును. నీవు శీఘ్రముగా జని యాతనిఁ దోడ్కొనిరమ్ము.

ఆంజ—చిత్తము! ఆతఁడు బాణవేదనచే కదలలేకుండిన నాభుజములపై నిడికొని క్షణమాత్రములో వచ్చెద. సెలవొసంగుడు. (అని నిష్క్రమించును)

రామ—హా! లక్ష్మణా! అతికాయాదిగర్వాపహారా! నన్నెంతదుఃఖమున ముంచితివి?

మ॥ మును గాధేయుని యజ్ఞరక్షణమునన్ ♦ మోపెట్టి నాకండవై
కనులన్ మాయక దుష్టదానవుల వే ♦ ద్కన్ నీవు ఖండించ నేఁ
గని నీయంతటి తమ్ముడుండుటది భా ♦ గ్యంబంచు సేవించ నో
యనుజా! పల్కవదేల నాకిపుడు సా ♦ యంబుండ నీకొప్పదే?

అయ్యో! సోదరా! జనకచక్రవర్తినిజాంగణమున మూర్తిభాసహితంబుగా పెడ్లికొమరుండవై యుండ పరమసంతోషమున జూచిన నేను నీభంగపాటు గూడఁ జూడవలసివచ్చెనే. హా! లక్ష్మణా! లక్ష్మణా!

చ॥ వనమున నేను రాఁగడగు ♦ పట్టున తోడ ప్రియాంగనైన ని
న్గని వలదంచుఁ బల్క విన ♦ కన్ నను మీవెనువెంటనడ్క పొ
మ్మనుచు ప్రమాణముల్ జనని ♦ పైవెసలెక్కకు మిక్కుటంబుగా
నన మదిబొంగి వల్లెయని ♦ యంగన గూర్చుకఁ జేరి యాజిలో
ననుజడ నిన్నుగోల్పడితి ♦ నమ్మలకేమని విన్నవించెదన్?

హా! తమ్ముడా! అయోధ్యకు నేనెట్లుపోదును? పోయిన నాతనయుఁడేడని సుమిత్రామతల్లి యడిగినంతనే నిన్ను ప్రమింగితినని చెప్పనా? హా! తమ్ముడా! నీశోకభారమున మనకులమంతయు నస్తమించునుగదా?

(అంత హనుమత్సుషేణులు ప్రవేశము)

సుషే.—రఘునందనా! జయము జయము.

రాము.—అయ్యా! సుషేణా! యింకెక్కడిజయము. శైశవమునుండియు భక్తిభావమున సేవలుసల్పిన యనుంగుసోదరుండును నా దక్షిణభుజంబును నగు లక్ష్మణకుమారునకు భంగమన్న విచారమానసుండనై యున్న నాకుజయముకల్గునా?

సుషే.—అయ్యా యూరడిల్లు మూరడిల్లుము. (అని లక్ష్మణుని నాడీ లక్షణాదుల బరీక్షించి) మహాత్మా రాఘవా! లక్ష్మణ కుమారుని ముఖకాంతిజూడ పూర్ణిమాశశాంకునిరీతి విరాజిల్లుచున్నది. ఇట్టి తేజముండుటచే నితని మేన బ్రాణములున్నవి. (మరలజూచి) దేవా! యిది నిక్కముగా మూర్ఛ! నామాట నమ్ముడు. ఈమూర్ఛ దీరుట కొకయుపాయముగలదు. చిత్తగింపుడీ. ఈ కార్యమును సాధింప నంజనీ పుత్రుండు దక్క యితరులకు సాధ్యముకాదు. కావున ఆ కార్యమున కాతండు సాహసించవలయు.

ఆంజ.—సుషేణా! స్వామి కార్యము దీర్చ వెనుకాడెదనా? వేగముచెప్పుము. మాళి ధరించి నిమిషమాత్రంబున నెరవేర్చెద.

సుషే.—అట్లయిన వినుము. నీవువరుణాలయంబుదాటి యుత్తరదిక్కున కరుగుము. అందు హిమాలయంబు కనంబడు, దాని కావలిభాగమున హేమకూటము గలదు. దాని కనతిదూరంబున ఋషభాచలంబు గలదు. ఇవియన్నియు నిర్గమించిన మేరుగిరి జేరుదువు. దానిందాటిన కైలాసంబు గనంబడు. దానికి గడుదూరంబున శృంగవంతంబను పర్వతముగలదు. దాని యుత్తరదిశయందు నీలశ్వేత కనకాంబరము లనెడి పర్వతంబులు గన్పట్టు. వాని కావలిభాగంబున లవణక్షీర సముద్రంబులును, శాకద్వీపంబులు గలవు. నీ వా సముద్రంబు లంఘించితివేని చంద్రనగంబును ద్రోణాద్రియుంగలవు. ఆ రెండు పర్వతములమధ్య మహోదయపర్వతంబు కలదు. అందు విశల్యకరణి, సంధానకరణి, సావర్ణకరణి, సంజీవికరణి, యనునవి నాలుగుభాగంబులుగా విభజించియుండు. అందు శ్వేతపర్ణంబులచేతను, మెట్టనిసుమంబులచేతను పచ్చని ఫలంబులచేతను, రాజిల్లు నోషధులుగలవు. అవి నిశీధిసమయంబున పరాక్రమంబులుగను, దివంబున కళావిహీనంబులునై యుండు. గాన నీవు వాని నెట్లయిన సాధించి యిచ్చటికి దెచ్చితివేని రామానుజుండు మనును. ఇది నిశీథ సమయమగుటచే మిగుల నేర్పరితనము వహించి యరుణోదయము కాకమున్నే మెల్లనను దేవలయు. లేకున్న లక్ష్మణునకు ప్రమాదముజరుగును.

రాము.—అంజనీపుత్రా! దుఃఖసాగరమునను న్న నన్ను దరిచేర్పుము.

గీ॥ అనుజసముండవు నాకు నీ । వాంజనేయ
నీకులక్ష్మణుడట్ల యు । స్తోకమతిని

నోషధులఁదెచ్చి తమ్ముని ♦ యొనరఁబ్రతుక
జేసికొనుమయ్య కీర్తియా ♦ర్జించుమయ్య॥

అంజ—స్వామీ! మీరింతగా నొక్కి చెప్పవలయునా? ముహూర్తమాత్రంబున నోషధులఁ దెచ్చెద చూచుచుండుడు. (అని నిష్క్రమించును)

రాము—సుషేణా! నీవు చెప్పినచొప్పున అంజనేయుండరిగె. నచ్చట వాని కపకారి మొదవదుగదా! (లక్ష్మణునిజూచి) అయ్యో సౌమిత్రీ! ప్రమత్తుఁడైన ఇంద్రజిత్తుని చెగటార్చి భూజనుల చింతలెల్ల దీర్చితివని సంతసించితిగదా. ఇంతలో నీకెట్టి యాపద చేకూరినది. అయ్యో! సుషేణా!

ఉ॥ ఒక్కఁడు ద్రోణగుబ్బలికి ♦ నొవ్వగఁజేరునె జేరుబోసుమా
అక్కడి దేవదానవుల ♦ నాజినిఁ గూల్చునె గూల్చుబోసుమా
జక్కవ రేడు రామునువు ♦ సంజివి దెచ్చునె, దెచ్చుబోసుమా
ఏక్కడి మృత్యుదేవ తిటు ♦ లీతనిడాసెనె బాసెబోసుమా॥

సుషే.—దేవా! శాంతింపుడు. మీ రన్నటుల నవిలబలాఢ్యులహర్నిశంబు లచ్చోటఁ గావలియుందురు. అది దెచ్చుటకు హనుమంతునికిదక్క నొరుల కసాధ్యంబు. అది యెరింగి యే నతనిబంపితి. అతఁ డిప్పటికి నోషధీయుతంబుగ మరలి పయనోన్ముఖుండు గావచ్చును.

రాము—అయ్యో సౌమిత్రీ!

ఉ॥ అంబయు దేవి నన్నడుగ ♦ నక్కట యేమనిబల్కువాడ నా
వెంబడి నీవురాక జన ♦ వేమరునే యిటు వెల్వఁజాలనో
యంబయు రాణిసోదరులు ♦ హా! యని నన్నటుదూరువారలో
యంబుజనేత్ర లక్ష్మణుఁడ ♦ యందరు నీకడ జేరువారలే॥

(అప్పుడు అరుణకాంతి మెరయును)

(కోపముతో) ఆ యేమీ! వినిపొగరు చూడు చూడు పాపిష్ఠి. విభీషణా!

(౫౦ అనుబంధము)

చం॥ ఇనకులదీపకుండిపుడ ♦ హీనహతిం స్మృతిదప్పియుండనీ
మనమున నీర్ష్యబూని పడి ♦ మారుతిరాకకు మున్న దోచెనా
ఘనమగు నాశరాగ్ని నిను ♦ గాల్చెద నిల్వుము గాచికొమ్ము నీ
మనమున చింతసేయుమిట ♦ మాయెడ వైరము జూపగల్గుదే!

ఓరీ! శత్రుజనపక్షపాతీ! నీతిదప్పి జ్ఞాతివైరము జూపవచ్చితివా! నిను జెగటార్చి లోకమంతయు అంధకార బంధురము జేసెద చూడు. (అని బాణ మెక్కుబెట్టును).

(తెరలో)

గీ॥ వాయుపుత్త్రకుం డీగతి ♦ వచ్చుచుండ
నోషధులకాంతి యది గాని ♦ యొండుగాదు
సాహసంబున కిపు డవ ♦ సరముగాదు
రామ సద్గుణధామ! సంగ్రామభీమ!!

విభీ—దేవా! జయము. జయము. సౌమిత్రి పునర్జీవితుండయ్యె. ఓయీ సుషేణా! ఓషధులెఱుంగక వాయుతనయుండు పర్వతమునే పెరికి తెచ్చుచున్నాడు. నీవు సత్వరము జని యోషధుల వెదకి తెమ్ము.

సుషే—ఆంజనేయుని పరాక్రమము కొనియాడ నెవ్వరితరము?
(నిష్క్రమించును.)

రాము—విభీషణా! లక్ష్మణుఁడు జీవించునా? యేటికీయాస.
(హనుమత్సుషేణులు పునఃప్రవేశము)

విభీ—కపీంద్రా! లక్ష్మణకుమారుని శీఘ్రముగా మూర్ఛనుండి దప్పింపుము.

సుషే— చిత్తము. (ఓషధుల ముక్కుదగ్గరనిడి) అయ్యా లక్ష్మణా! ఇంక నిద్ర నుండి లెమ్ము.

లక్ష్మ—(లేచి కోపముతో) ఓరీ దనుజాధమా! పారిపోకు. పారిపోకుము.

ఉ॥ రావణ! సంగరమ్మునకు ♦ రమ్మిక జాలము సేయఁబోకు బల్
కావరమూని నన్ను పటు ♦ కాండమునన్ వెసమూర్ఛబుచ్చితో
బ్రోవగనిన్ను శంకరుఁడు ♦ బ్రోడనటంచును యుద్ధువచ్చినన్
లావరిబట్టి కాలుని పు ♦ రంబున కంపెద నీ క్షణంబునన్॥

రాము—అహా! యిప్పుడుగదా నేను ధన్యుఁడ. లక్ష్మణా!
(లక్ష్మణ హనుమంతులపైఁ జేతులువైచి సంతసమున)

ఉ॥ శోకముచేకృశించి గడు ♦ సొక్కినగాత్రము తాపమూర న
స్తోకత కౌగిలించి యిటు ♦ జూచినమీకటి కార్యమూనెనో
(అని కౌగలించుకొనును. ఆంజనేయునిజూచి)
శాక మృగేంద్రచంద్ర మది ♦ జానకిజాడలు దెల్పినాడ వీ
భీకరమూర్తి లక్ష్మణుని ♦ బ్రేమ్మదలిర్పగ బ్రోచినాడవా॥

తమ్ముఁడా లక్ష్మణా! ఓయీ మారుతీ! యిప్పుడుగదా నావ్రతము ఫలించినది. ఇక నాకేమికొరంత. అయిన నిటువినుండు. మరియు నో వాయునందనా! లక్ష్మణా!

శా॥ ఓరీ రావణ క్రూర! దుష్టమృగతు ♦ ల్యా! యింతకాలంబు దు
ర్వారక్రోధవిధిన్ మదించి జగము ♦ ల్బాధించి తీవింక మ

త్వరోగ్రాసి నురంబుచించి శిరముల్ ♦ ఖండించి నిజ్జాడి హృ
ద్వారంబెల్ల నడంచి శీఘ్రముగ భూ♦తప్రీతిగావించెదన్॥

ఉ॥ ఈసరి దానవాధముని ♦ నే ననియందున ద్రుంపనైతినా
భాసురమొప్ప బక్తిరథ ♦ పార్థివపుత్రుడ గాను కైకజుల్
దోసవిహీను లిద్దరికి ♦ దోహలి లక్ష్మణు కగ్రజుండగాన్
వాసిచెలంగునట్టి రఘు♦ వంశమునందునఁ బుట్టలేదుగా॥

(తెరలో రావణాసురుడు)

రావ—ఓరీ నరాధమా రామా! పారిపోక నిలువుము.

విభీ—స్వామీ! దనుజాధముఁడు క్రోధోద్రేకమానసుండై దేవరబలంబుల నురుమాడి మిమ్మెదిరించ నిటే వచ్చుచున్నాడు. ఇంక దేవరవారు రణసన్నాహమున నుండురుగాక.

సుషే.—ఆంజనేయా! ద్రోణగిరిని మరల దాని నిజస్థానంబున స్థాపితముజేసిరమ్ము. లేకున్నచో హానికల్గును.

ఆంజ—చిత్తము. అలాగే. (అని నిష్క్రమించును.)

రాము—ఓయీ విభీషణా! మీసోదరుం డెంతమూర్ఖుఁడోయి!

గీ॥ కొమరు లాప్తులు మంత్రులు ♦ సమరమునను
మామకీన శరాహుతి ♦ మడసిరెల్ల
తానుగూడ నశించగఁ ♦ దరలెనిపుడు
మీరు నెరగలిఁ బడవచ్చు ♦ మిడుతవోలె॥

ఈ దురాత్ముఁడు నాచేత హతుఁడగును సుమా!

విభీ—దేవా! లోకకంటకుఁడగు నాతఁడు జచ్చుటే శ్రేయము.

(ప్రవేశము రావణుడు) (51 అనుబంధము)

రావ—ఓరీ! భీకరాకారుఁడగు రావణుని జయించవలెననియేనా వచ్చినది? నిన్ను జయించ నేను గావలెనా? మొన్న నాకుమారుండగు మేఘనాథుఁడు నాగాస్త్రము ప్రయోగించ దానిచే బంధీకృతుండవై గుడ్లుతేల్చి చూచుచుంటివి గాని దాని నుపసంహార మొనరింపవైతివే! ఔరా కోతిమూకలఁగూడి నేనొక వీరుండనని వచ్చితివా? నీవు క్షత్రియవంశ సంభూతుండవే యైన నన్ను దురమందు గెల్చి మరలిపొమ్ము.

రాము—ఓరీ! దానవాధమా! క్షత్రియాంశసంభూతుఁడ నగుటచేతనే క్షత్రియధర్మము గుర్తెరిగి యుద్ధమునకువచ్చితి. కాని నీవలెయబలలను ముచ్చిలుటకు రాలేదు.

రావ—ఏమిరా! నీ శ్రీరంగనీతులు? జగదీశ్వరుండగు రావణుని గుర్తెరుంగవా? ఓరీ

ఉ.॥ కోతులఁగూడి వృక్షముల ♦ కొమ్మకు కొమ్మకు నెక్కిదూకుటల్
భూతలమేలువాఁడనని ♦ భూరిశరమ్ములఁ గేలఁదాల్చుటల్
హేతువులేక వాలిఁ బడ ♦ నేసి మనంబున సంతసించుటల్
ఖ్యాతి వినాశహేతువగు ♦ కార్యము లియ్యవి రాచనీతులే?॥

ఆహా! యెంతరాజధర్మవేత్తవురా. (52 అనుబాధము)

రాము—నీవు నన్ను గేలిచేయుచుంటివా? నీరాచధర్మమేమి!

ఉ.॥ స్త్రీలను బల్మిబట్టుటలు ♦ ఛీ; యని వారలుబల్కరోయకన్
జాలగ సంతసించుటలు ♦ జారతఁగూడ ప్రధానమంచెదన్
జాలగనమ్మ దిమ్మరికి ♦ సాటియెజూడఁగ సాధులీభువిన్
గూళతనంపుచేష్టలకుఁ ♦ గూడుదు వీవిల రాక్షసాధమా!॥

రావ—ఓరీ! సిగ్గులేక బల్కుచుంటివా? నీవు కలుషాత్ముండవని యెఱింగియేకదా! నీతండ్రి నిన్ను కానలకంపి నీతమ్మునికి రాజ్యమిచ్చినది? ఇదిగాక అడవులందుగల యాకలముల మెక్కి యెమూలనో బడియుండలేక తగుదునని యుద్ధము సేయవచ్చితివా?

రాము—ఓరీ! సత్యసంధుండగు మాతండ్రిగారు మున్న పల్కినపల్కుల నిల్ప కానల సంచరించుచుంటిగాని యొండొకకారణముగాదు. భరతుఁడు నాయ దొక యధర్మము నిరూపించి యిట్లు జేయలేదు. మరియు,

చ.॥ తలపక వేదశాస్త్రముల ♦ దగ్ధముజేయుచు మౌనివర్యులన్
బలిమిసఁబట్టి హవ్యముల ♦ భక్షణజేయుచు వారిమొత్తుచున్
గలయికఁబెట్టి విప్రులఁ జొ ♦ కాటవుగోవుల దస్కరించుచున్
సొలయికఁ నాడుబిడ్డల మ ♦ నోజ్ఞత జంపెదు క్రూరులుంటచేన్॥

అట్టిలోకకంటకులఁ బరిమార్ప మాతండ్రిగా రనుజ్ఞ యొసంగుటచే, వచ్చితిని. వారియాజ్ఞపరికార మీ దోషములన్నియు నీయందు బొడచూపుచున్నవి. మరియు కాలమాసన్నమైనవానియందు బొడకట్టులక్షణములు నీయందే బొడకట్టుచున్నవి. కేవలమధర్మస్వరూపుఁడవు. జగత్కంటకుఁడవునగు నిన్ను వధించుట నా కవశ్య కర్తవ్యము.

లక్ష్మ—ఓరీ దానవాధమా! ఇంకనైన దెలివిదెచ్చుకొని యీరాముఁడు భగవంతుఁడని ముమ్మాటికి నమ్ముము.

రావ—ఓరోరి నలువురముగ్గుర బక్కరక్కసుల జంపినంతమాత్రమున నీయన్న భగవంతుం డగునా? నీయన్న భగవంతుండేయైన యొరుల సహాయమేల కోరును? కోరనేపో. కోతులా యీ భగవంతునకు సాయము? ఊరడు భగవంతుఁడని యూన జనులెల్లరు నమ్మి చెడిపోదురుగాన యిట్టి నీచపు బల్కులు బల్కకుము.

లక్ష్మ—అన్నయ్యా నన్ను పాతరోగి పీడించినట్లు పీడించెడి వీనిపీడలకు నన్ను పాలికును మీ బాణప్రహారము లనెడు యోషధుల నుపయోగించి వీనివ్యాధి కుదిర్చి లోకుల రక్షించెదరుగాక.

రాము:—ఓరీ పిశితాశనా! నేనే నిన్ను జయించవలెనా? నాకు సాయమగు కోతియే,

ఉ॥ లోకనుజట్టి మున్ను నిను । తోయధు లేడును ముంచె, కోతియే
జోకదలిర్ప నీసుతుల । జోదులఁజంపెను మున్ను, కోతియే
నీక సముద్రముఁ గడచి । నీక సమస్తముఁగాల్చె కోతియే
భీకరమైన నీతలలు । భిన్నముగానటుదన్నెఁగోతియే॥

ఓరీ! నిన్నన బనిలేదు.

గీ॥ ముదిమిచే మదిజెదరిన । మొదటివేల్పు
నిన్ను సృజియించె లోకుల । వన్నెదరుగ
నైన గానిమ్ము త్వరలోన । నాజినిన్ను
బిలుకుమార్చెదఁజూడు ని । ర్భీతిచేత॥

ఓరీ! నీవు నలువచే సురాసుర గరుడగంధర్వాదులచే జావకుండ వరంబు కోరితివిగాని, నరులచేతను వానరులచేతను జావకుండునట్లు గోరలేదు. అది గ్రహించి నే నిటులాగ్రగణ్యుండగు దశరథేశ్వరునకు సుతుఁడనై జన్మించితి. దేవతలెల్లరు నీకొరకై వానరులై జన్మించిరి. ఈ వృత్తాంతమంతయు తొలి నారదుండు నీ కెరిఁగించినను మదాంధకారముచే కన్నుఁగానక నాకే యుపకారమొనర్చితివి. ఓరీ నిశాచరా! ఇప్పుడైన నది గ్రహింపజాలక మేరమీరి పేలుచుంటివి. నీయెడ కారుణ్యమువీడి నిన్ను దునుమాడుటయే నాకు గర్తవ్యము.

ఓరీ! దానవాధమా!

గీ॥ వలిమలల్లుఁడో లేక న । వ్వనజభవుఁడో
జలజనాథుఁడో నిన్ను ర । క్షణము సేయు
దలచివచ్చినరానిమ్ము । దర్పమడచి
నా శరాళికి నిన్నర్ప । ణంబు సేతు॥

రావ—(కోపముతో) ఓరీ పశువా! నీప్రగల్భములతో నేమిపని? నీవు దశరథుని కొమరుఁడవేమైన నన్ను గడతేర్చిపొమ్ము. లేకున్న తొలగిపొమ్ము.

(తెరలో)

రావణాధముడు జావవలెను! చావవలెను! రఘుకులరత్నమా! శీఘ్రముగ,

గీ॥ సాహసముజూపుమిదె మంచి । సమయమయ్య
రణముజాలించి శ్రీరసు । రామచంద్ర

దానవారణ్య ఘోరదా ♦ వానలంబు
నైనబ్రహ్మాస్త్రమును మంత్రి ♦ మూనిబంపు॥

రావ—ఓరా! సురలుకూడ వీనికి సాయము నొసంగ సాహసించినారే! కానిమ్ము. ఈనరాధముని ముందువధించి పిమ్మట దేవతలతోఁ బెనఁగెద. (అని శరము వేయును)

రాము—(కోపముతో) ఓరి జగత్కంటకా! దేవహింసనా! ఇదుగో బ్రహ్మాస్త్రమును బ్రయోగించుచున్నాఁడను.

చం॥ మదమున గన్నుమిన్నఁగక ♦ మామ్యులఁగష్టము బెట్టుటెల్లనే
నిదివర కచ్చటచ్చట వి ♦ నే మరియూరకనుంటిఁగారణం
బదిగదియుంగ నీవు జన ♦ కాత్మజ దెచ్చితి వింతలోన నీ
కదనమునందు లక్ష్మణుని ♦ గుందఁగఁజేసితివౌర యిప్డు నా
మది నదనంచు నెంచి యను ♦ మానము ఏసితి నిన్నుద్రుంపఁగన్॥

(అని బ్రహ్మాస్త్రము వేయును)

రావ—శివ శివా! (అని క్రిందపడును)

లక్ష్మ—సూర్యనందనా! ఇంక హతశేషంబులను దునుమాడదము రండు.

సుగ్రీ—చిత్తము.

(అందరు నిష్క్రమింతురు. యవనికపడును.)

తురీయరంగము—లంకాపట్టణము

(రామ, లక్ష్మణ, హనుమత్సుషేణాంగదుల ప్రవేశము)

(53 అనుబంధము.)

రామ—లక్ష్మణా! రావణవధచే లోకమంతయు భయంబు మాని విభీషణ పట్టాభిషేకమహోత్సవము జరుపనెంచి పురజనులెల్లరు సంతోషస్వాంతులైరి గదా!

లక్ష్మ—చిత్తము. దేవరవారు సంకల్పసిద్ధులు గదా! దేవరవారికి మారినకార్యమేదిగలదు?

రాము—లక్ష్మణా! విభీషణుఁడింకను సీతను దీసికొనిరాక జాగుసేయు కారణమేమైయుండును?

లక్ష్మ—అన్నయ్యా! అదుగో జనకజసమేతుఁడై పుష్పకవిమానారూఢుఁడై వచ్చుచున్నాఁడు.

(అంత విభీషణుఁడు సీతతో ప్రవేశము)

సీత—లోకకంటక దశకంఠకంఠవిలుంఠనా! దశరథనందనా! నమస్కారము (అని పాదముల పట్టుకొనబోవును) (54 అనుబంధము)

రాము—(కోపములో) జానకీ! నాకు కడునప్పుడు నుంషము. నన్నంటుట కష్టా

లవుగావు చేలయున. (55 అనుబంధము)

గీ॥ కోమలులయందు నొప్పుల ♦ కుప్పవైన
నిన్ను రక్కసి గొనిపోయె ♦ సన్నుతాంగి
వాని మోహముదీర్చక ♦ వదలెఁగాన
నందఱిటఁజూడ నిన్గాన ♦ నిందగాదె?

మరియు నోసీతా! ఇందుగలవారు వీరు. ఇటుజూడుము.

ఉ॥ ఈతఁడు సూర్యసూతి, మరి ♦ యీఘనుఁ డంగదు డంగనామణీ!
ఈతఁడు లక్ష్మణుండు, మరి ♦ యీఘనుఁ డంజనిపుత్రుఁడౌ జుమా;
ఈతఁడు లంకనేత, ప్లవ ♦ గేశ్వరు వైద్యుఁడితండు, చూడుమా
ఈతరి వీరిలో నొకరి ♦ నిష్టముదీరఁగఁగోరుభర్తగా॥

(తెరలో)

పాపము శమించుగాక! పాపము శమించుగాక! సీతామహాదేవి సాధ్వీశిరోమణి! ఆమెపై నిందమోప లోకములు క్రుంగిపోవును. సత్యము. సత్యము.

సీత—తల్లీ! అశరీరవాణీ! నాచరిత్రయంతయు నుడువుము. నాథా నన్ను స్వీకరింపకపోయినను అశరీరవాణి సత్యవాక్యములనైనా స్వీకరింపుడు.

రాము—నే నశరీరవాణిని నమ్మను. నిన్నును నమ్మను.

సీత—కరుణాకరులని పేరుగాంచి నాయెడ నింత కాఠిన్యమూనుట చూడ నాకర్మమని తలంచెద. నాథా! పరిణయమైనదాదిగా నన్ను ప్రేమమీర గాచి నా గతి యంతయు నారసి నేడు నాపై దోషమారోపించినచో లోకులూరకుందురా? దేవా! మీ పాదములసాక్షిగా ముమ్మాటికి నేను నిరపరాధిని. ఇంకను నమ్మరేని యీ యపవాదు నేభరింపజాల. కాన మీఖడ్గముచే జంపుడు. లేకున్న నగ్నిప్రవేశమయ్యెద. అనుజ్ఞ యొసంగి వేడుచుంటిని.

రాము—జానకీ! నీవు సుచరిత్రవే గావచ్చును? కాని నీపై మోహముచే నారక్కసి నిన్నుగొనిపోయె. నీపై భ్రాంతిగలవాడనై మందమతిచేత నిన్ను మరల రావించితిని. ఈపట్ల నిన్ను గ్రహించితినేని యీ లోకులెల్లరు నన్నునిందించెదరు. ఇదియటుండ లోకమున కొక యనాచారమునకు కుదికిపట్టు జూపినవాఁడనగుదును. కాన నిన్ను ముమ్మాటికి స్వీకరింపనొల్లను.

సీత—నాథా! నన్ను మీరనుగ్రహించకున్న నాకు మరణమే శరణము. కాన పావకునిలో నైక్యమయ్యెద సెలవొసంగుడు.

రాము—మంచిది! అట్లనే సేయుము. ఓయీ హనుమంతా! నీవుపోయి కాష్టముల బేర్చి యగ్నిని బ్రజ్వరిల్లునట్లు జేయుము.

అంజ—స్వామీ! లంకయందుండినను యీమె పాతివ్రత్యమునే యాచరించినది.

రాము—(కోపముతో) చాలుచాలు. నాకు నీవు నీతులు నేర్పవచ్చితివా? ఇనకులోత్తము లధర్మమునకు లోబడరు.

లక్ష్మ—అన్నయ్యా! చిత్తగించుము. జానకి మహాసాధ్వి ఈమెపై నిట్టి కూ్రగ మాపాదించ దగదు. కాన నీ పవిత్రురాలిని గ్రహింపుడి.

రాము—(కోపముతో) మీరందరు నాకు నీతులుజెప్పనక్కర లేదు. మీధర్మోపన్యాసము లింగకట్టిపెట్టుడు. యేమీ ఆంజనేయా నీకిష్టములేకనా యేమి? ఆలోచించుచున్నాడవు. నాయాజ్ఞ యనాచరణీయమని సందియంబుగల్గిన యాకార్యము నేనే నిర్వర్తించుకొనియెద. నీవు పొమ్ము.

ఆంజ—(చెవులు మూసికొని) హరి హరీ! స్వామియాజ్ఞ యెట్టిదైనను నెరవేర్చవలెనుగదా. (నిష్క్రమించును.)

యవనిక పడును.

(పంచమరంగము. మండుచున్న అగ్నిగుండము.)

(సీతా రామలక్ష్మణ, సుగ్రీవాంగదాదులు ప్రవేశము.)

సీత—

చం॥ ఇనకుల వార్ధిచంద్రమ న ♦ గేశ్వర శ్రీ రఘురామచంద్ర నే
ననయము నీ పదాంబుజము ♦ లాత్మనుతించు చహర్నిశంబులన్
మనమున మిమ్మదక్క నొరు ♦ మాటదలంపని దాననైన నీ
యనలుఁడు చల్లనై యిట స ♦ హాయము జూపి బ్రసన్ను డయ్యెడున్॥

(నమస్కరించును)

రాము—మంచిది, అట్లనే గానిమ్ము.

సీత—

చం॥ స్థిరమతులార! యోసకల ♦ దిక్పతులార! త్రిమూర్తులార! కి
న్నరవరులార! కింపురుష ♦ నాగకులోత్తములార! దేవఖే
చరవరులార! సిద్ధముని ♦ సత్తములార! సుసాధ్యులార! భా
స్కర యమ్మృతాంశులార! గురు ♦ కారణ భూతములార! బ్రోవరే॥

గీ॥ మీరలందరు సాయ మ ♦ మేయమతిని
సేయఁగల బ్రార్థనము మది ♦ జేయుదాన
గాన నే సాధ్వి నగుటేజ ♦ గాన నెఱుఁగ
నట్టి పుణాత్ము లెవరని ♦ యందునకట॥

తండ్రీ పావకా! నానాథుఁడు నాయెడలేని దోషము నిర్ణయించి నిందపాలొనరించె. నిట్టి యపఖ్యాతి నొందుటకన్న మరణమే శరణము. ఓ పవన నెచ్చెలీ!

ఉ॥ రాముని నామమంత్రము తి । రమ్ముగ నే జపియింతు నేని స
త్ప్రేమ మనారతంబు రఘు । వీరుని యందు ఘటింతు నేని యా
భూమిజ నైతి నేని పర । పూరుషులన్ మదినెంచ నేని నా
నోములు నీమముల్ వ్రత మ । నూనత వెల్లడిఁ జేయు మిత్త్రుఁడా॥

చం॥ అనలుడ! సందియంపడక । నాహృదిగాఁ గొనుమయ్య వేడుకన్
నను మహనీయులందరుఁ గ । నన్ గరుణారస మంచి సత్వరన్
మనుకుల మూర్తి రామునకు । మానినిగాఁగను జన్మ జన్మ మం
దని మదినెంచి నీయుదర । మందునఁ జొచ్చెద హవ్యవాహనా॥

(56 అనుబంధము)

(అని అగ్నిగుండమునందు దుముకును. అగ్ని చల్లారును)

రాము—అయ్యో! మైధిలికి బ్రమాదము సంభవించినది లోకమునకు భీతిజెంది నేను నిరాకరింప సీత యెంతపనిజేసినది. అన్నన్నా! అయ్యోసీతా! యీప్రళయాగ్ని చల్లార్పనా? సాధ్యమగునా? అయ్యో నేనాలోచించునంతలో సీత నీరగునుగదా. ఛీ. ఇంక బ్రియకాంతతోడ నేనును కృశానుని జేరెద. (అనిలేచును) ముందుకుజూచి యేమి యీవింత!

ఆ॥ వె॥ అగ్ని చల్లనైన । యట్టులగన్పట్టు
జ్వాలలేవి సీత । జాడఁజూడ
జిత్రమయ్యె నాకు । సీతచరిత్రంబు
కలయొ లేక భ్రమయొ । గాంచనిపుడు॥

(అంతట అగ్నిదేవుఁడు సీతతో ప్రవేశము)

అగ్ని—రామా! రవికులసోమా! సకలాంతర్యామివైన నీవు జెడునిరీతి నిట్టి యనాచారము లాచరించితివేమి? పతివ్రతామతల్లియగు యీతల్లిస్పర్శచే వీతిహోత్రుండనగు నేనే పవిత్రుండనైతి. ఇంకనీవు శంకించక యీ సాధ్వీశిరోమణిని స్వీకరింపుము. నాపలుకులుగూడ నసత్యమని తోచిన మిమ్ము స్తోత్రముచేయ విమానారూఢులై యింద్రాదిదేవత లిటువచ్చుచున్నారు.

(అని నిష్క్రమించును)

(అంతట బ్రహ్మేంద్ర మహేశ్వర దశరధులు ప్రవేశము)

బ్రహ్మ—దశావతారధారీ! జయతు జయతు.

రాము—సర్వసృష్టిధీరా! పితామహా! వందనములు.

శివుడు—రావణాంతకధీరా! జయతు జయతు.

రాము—గిరిజామనోహరా! హరా! వందనములు.

ఇంద్రు—దనుజాంతకా! వందనములు.

రాము—నాకపురాధీశ్వరా! స్వాగతము.

ఇంద్రు—రామా! సంగ్రామభీమా! నీవిజయమున కమందానందహృదయారవిందుఁడై నీతండ్రి దశరథేశ్వరుఁడు వచ్చియున్నాఁడు.

రాము—(తత్తరపాటున జూచి) పుత్రశోకమున దివికేగిన తండ్రిగారి కిదే నమస్కారములు.

దశ—తనయా! రాజ్యాభిషేకమస్తు.

లక్ష్మ—తండ్రీ! సుమిత్రాపుత్రుఁ డిదే వందనము లాచరించుచున్నాఁడు.

దశ—వత్సా! దీర్ఘాయుష్మంతుఁడవు గమ్ము.

సీత—స్వర్గనివాసులగు మామగారి కిదే వందనములు.

దశ—కల్యాణీ! పూజ్యులగు పుత్రులను బడయుము. (రామునితో) నారాయణా! ఈమె చరిత్రమంతయు నెఱింగియు నిట్టులాడుట నీవంటి ధీనిధులకు తగునా?

రాము—తండ్రీ! యిందుఁకు నన్ను క్షమింపుము. ఏలనన అసురాలయమం దిన్ని దినంబు లుండఁగనున్న యీ సీతను గూడి నే నయోధ్యఁ జేరఁ బౌరులెల్లరు నిందఁజేయుదురను తలంపుతో నిట్లొనర్చితి. అగ్నిదేవుఁడు సైతము యీమె పాతివ్రత్యమునకు సంతసించి సర్వము నెఱింగించి చనియె. కాని యీమె యందు దోషమున్నదని యిట్లొనరించలేదు. ఇందువిషయమై జానకికూడ సంతసించవలెను.

సీత—నాథా! భవదీయ సన్నిధానమే నాకు ముదావహము.

బ్రహ్మ—రామచంద్రా! లోకకంటకుండగు రావణాసురుని సంహరించి, సర్వజంతుజాలమునకు మేలొనఁగూర్చితివి. ఇంక నీ వయోధ్యకుం జని పట్టాభిషేక మహోత్సవ మొనరించుకొనవలయును.

రాము—చిత్తము.

ఇంద్రు—దేవా! నే చేయవలసిన కార్యమున్న సెలవొసంగుఁడు. నిర్వర్తించెద.

రాము—అయ్యా! శచీధవా! నానిమిత్తము కొందఱు వానరులు మృతినొందియుండిరి. వారి కమృతవృష్టిచే బ్రాణదాన మొసంగుము. ఇదియే నాకోరిక.

ఇంద్రు—చిత్తము, కుంభకర్ణునిచే మ్రింగబడిన వానరులు దక్క, తక్కిన వారు పునర్జీవితులయ్యెదరు గాక!

దశ—లోకమాతా! సీతా!!

గీ॥ పతియె దైవతమగు నెందు । పడఁతులకును
పతియె బంధువు ప్రాణంబు । పరమహితుఁడు
గాన శుశ్రూషఁ జేయు నీ । క్ష్మాతలమున
సతివ చరితము గొనియాడ । నర్హమగునె?॥

మరియు, భుజబలాఢ్య సంపన్నులును, పరమపవిత్రులును, ధీనిధులునగు, బుత్రులబడయుము.

శివు—దశరథనందనా! మేము స్వర్గమునకు బోవుచున్నారము. కమలగర్భుడు విధించినట్లు నీ రాజ్యమునకు బోయి, పట్టాభిషిక్తుడ వగుము.

రాము—చిత్తము.

(బ్రహ్మేంద్ర దశరథ మహేశ్వరులు నిష్క్రమింతురు).

రాము—విభీషణా! జాగుసేయక యయోధ్యకు బ్రయాణము కమ్ము.

విభీ—చిత్తము. కౌబేర పుష్పకవిమాన మిదివరకే సిద్ధము జేసితిని. దేవరవారు దాని నారోహింతురు గాక.

రాము— మంచిది. దానినెక్కి యెల్లర మయోధ్యకు పోవుదము.

విభీ—చిత్తము. మహాప్రసాదము.

రాము—ప్రియకాంతా! జనకజా! (సీతపైన జేయివైచి)

సీ॥ సుందరి నీవయి ♦ నిందమోపితినని
కుందకు నీమది ♦ మందగమన
కొందరజ్ఞులు ముందు ♦ నిందింతురంచు నీ
చందంబు జేసితి ♦ కుందరదన
యిందు నిక్కపుటీలు ♦ నందరకునుజూపి
వందితురాలవై ♦ ఇందువదన
పొందుగా నిను వేడి ♦ బృందారకులుముదా
నందులై చనిరిర ♦ విందనయన
గీ॥ డెందముననున్న చింతల ♦ సందియముల
నందముగ వేడ దరుచర ♦ బృందసహిత
మందర మయోధ్యకరిగి యా ♦ నందముగను
నుందమికరమ్ము బంధుగుల్ ♦ సందడింప॥

(యవనికపతనము. అందరు నిష్క్రమింతురు).

షష్ఠమరంగము.

(అయోధ్యానగరము- పట్టాభిషేక మంటపము).

(సీతా, రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులును, వశిష్ఠ విశ్వామిత్రాది మునీశ్వరులును, సుగ్రీవ, విభీషణ, హనుమదాంగదాది వానర ప్రముఖులును, మరికొందరు పురజనులును ప్రవేశము.)

విభీ—కర్పూరము వెలిగించి,

మంగళమహాశ్రీ వృత్తము.

మంగళము రామునకు ♦ మంగళము మైథిలికి ♦ మంగళము పూజ్యులకు వేగ
మంగళము మత్తరను ♦ మారుకొను రక్కసుల ♦ మాఱకుడు రామునకు వేడ్క

మంగళము మౌనికుల । మండితున కెల్లదగు । మంగళము వానరుల కెల్లలగా
మంగళము భక్తులకు । మంగళము రాజులకు । మంగళము మంగళ మహాశ్రీ॥

రాము—(లేచి) ఓ సభాస్తారులారా !

చ॥ నెలనెల మూడువానలిల । నిక్కముగా వరిషించుగాత, ని
య్యిలగల సస్య సంతతులు । నింపుగ పంటల నిచ్చుగాత స
త్పరమ పతివ్రతామణులు । భక్తినినాధులగొల్తురిగాత నే
యలజడిలేక భూమిపతు । లందరునన్ సమదృష్టిజూచుతన్॥

భరతవాక్యము:—

ఉ॥ వేడుకమీర బండితులు । వేలకొలంది రసధ్వనుల్ దగన్
గూడిన గ్రంథరాజముల । గూరిమితో నొనరింతురి గావుతన్
గూడురు కోటయాహ్వయుడు । కూర్చిన శ్రీరఘురాము సత్కథన్
బాడిన యాడినన్, భవవినాశము । మోక్షము, గల్గు ధారుణిన్॥

(యవనిక పడును)

షష్ఠాంకము సంపూర్ణము.

గద్య.

ఇది శ్రీరామచంద్రకరుణాకటాక్ష లబ్ధకవిత్వ భారద్వాజసగోత్ర బోధాయనసూత్ర
గూడూరువంశ పయఃపారావార రాకాసుధాకర మల్లేశ్వరపౌత్ర నిరంతర శివా
రాధన వేంకటశివ కవీశ్వ రాంబమాంబికా సుపుత్ర సుజనమిత్ర
కోటీశ్వరనామధేయ ప్రణీతంబైన

శ్రీ

సంపూర్ణ రామాయణము
సంపూర్ణము.

శ్రీరస్తు

సంపూర్ణ రామాయణము

అనుబంధము

1 బిలహరిరాగము—ఏకతాళము.

విశ్వా— పనుపవా - దశరథా - నావెంట - నీజంట
నేగొంట - నీజంట - పనుపవా
లోకంబులన్ - వడంకన్ - జేయుకౌశికున్ - మెరుగవా-
జాలము - వీడియు - బాలురబంపుము
వేళాయె - బోయెద - వెడగులుచాలించి॥ పను ॥

2 కమాసురాగము—ఏకతాళము. డైలాగు.

రాము— జనకామమ్ముల బిలువగనేలాకో - మనములోన
నేమాటనుదలచితో - అజాడునేనున్ - యెరసియు
దానిన్ - యెవలిగానున్ - శిరమునదాల్తుము॥ జన ॥
లక్ష్మ— మానియెవ్వరో మాకును దెల్పుము - మాటలాడగను-
మము నేజూచును - మనమునదా ఘనముగయో-
చనలను సే - యుచునుండెనిటన్ ॥మా॥
దశ— కౌశికుడిటడు క్రితువును జేయన్ - కామరూపులు
దనుజులుదానిన్ - ధ్వంసముసేయన్ - దానినిగాయన్ -
త్వరగను జేరెన్ - మిమ్ములగోరెన్ ॥కౌ॥
విశ్వా— జాగుచేసెదవు సమ్మతిలేదా - సరగున దెలుము -
సభికులువినగన్ యేగెద;యీాదన్ - జాగునువీడన్ -
నేనిక వేదన్ - నిన్నికజూడన్ ॥జా॥

3 బేహాగ్ రాగము—ఏకతాళము.

రాము— సెలవానగు మాకింకనో - జనకా ॥సెల॥
జన్మముగాధియు - సంయమియాజ్ఞయు -

తిన్నాగవినియుండెదర - మన్ననలను బొందెదర ॥శి॥
మదిలోనగుంకకా - దిగులూను బొందకా
మొదలోన హర్షించుమా - సదయుత మముబంపుమా ॥శి॥

మధ్యమావతిరాగము—ఏకతాళము.

అహల్య— కౌసల్యాసుత - కాననమందున - ఘనతనరాయిగ - గల్గిననన్నిక॥
కావుమన్నిక - ఖరకరవంశ - కంబుజాముఖ -కరు
ణాసాంద్రా - సుందరాననా - సురనుతపాత్రా -
సూరిజనార్చిత - సుచరితరామ ॥కౌ॥
రక్కసిమూకల - నుక్కగగూల్చిన - భీమానినువడి
గొలిచెదరామా ॥కౌ॥
గౌతమవర్యుచే - గలిగినశాపము - కాననమందున
ఖండనజేసి - రాతిగనుండిన - నాతిగనన్జేసి - రక్షణజేసిన
రామ - శ్రీరామా ॥కౌ॥

5 బేహాగ్—ఏకతాళము.

విశ్వా— శివువిల్లునెక్కిడెదున్ - హాయ్ - హాయ్ ॥శివు॥
అష్టాదిక్పతులార - స్పష్టముగా - గాంచుడి ॥శివు॥
మౌనిపుంగవులార - మా రామచంద్రుడు ॥శివు॥
కౌశికమౌనీంద్ర - కరుణించి సెలవిమ్ము ॥శివు॥
జనకజరాజేంద్ర - సభికులుతోషింప ॥శివు॥
హే! లోకనాటకధారీ - పరబ్రహ్మస్వరూపా - కృపగనవే;
(విరచి)
శివువిల్లునే విరచితిన్ - హాయ్ - హాయ్ - శివు॥
దివ్యామతులు నాడు - తేజవ తిలకింపుడీ॥ శివువిల్లు॥

6 అందరు

శ్రీరామరామ - జానకీరామ
అయోధ్యరామ - ఆహవభీమ - శ్రీరామ
కోదండరామ కోర్కెలధామ
పట్టాభిరామ - పావననామ - శ్రీరామ
జలధరుని విల్లు - సరగూనద్రుంచి
యిలలోన కీర్తి నందినరామ - శ్రీ॥

7 పరశురాముడు—బేహాగ్ - ఏకతాళము.

పరశురాముడంచు నేను - పరగియుండ - పుడమిపొందు
వీరుడెవడు - కనలిన ॥పర॥

రాముడైన - గీముడైన - భీముడైన - గానివాని
కదనమందు - కదలకుండ - మెదలకుండ - కశియించుదీర్చెదరా॥ పర॥

8 మంధర

రాజ్యాధిపత్యము - జేసిననాకెంతో - కోపము - రాము - రాజ్య
కౌసల్యకు హాయ్
తోషం - భరతునదే దౌర్భాగ్యం
కైకకు ప్రాడిగం- భరతుని సేవకేం॥ రాజ్య॥
ఆహాహా! కైకజా - కార్యముచెడెనయ్యా భూమిజా!
కౌసల్యకు మదమిటహెచ్చెరా - యికరాముడె రాజటజూడరా
యువరాజట లక్ష్మణుడెన్నరా - కైకకునాకురా
కష్టమువచ్చెరా॥ రాజ్య॥

9 డైలాగ్

కైక— ఓరోర - చాల్లే - తలపులు దెలిసెరా
పురుషుల నమ్మగ దగదిక పోమ్మా ॥ఓ॥
అక్కరదీరెరా - అతివలజూడరా - ప్రక్కకురాకరా
నక్కయుపోవరా - పురుషులకిదియురా - పరువగనదియురా
అరుగుముజూడరా - ఆకౌసల్యరా॥ ఓ॥

దశ— ఓహోహాహో - ఇదియేం - కోపము - సఖియా
ఆహాహా కైకా - అంతయునీదెకా॥ ఓ॥
పేరుకునదియే - పెద్దది సుమిత్ర
పెరిగెను స్త్రీపై - మరుగకు ప్రేమా
యిట్లులుబల్కుట - ఇదినీకు తగునా
గట్టిగనమ్ముము - కర మిటుదెమ్మా॥ ఓ॥

10 డైలాగు.

దశ— తరుణిరో నమ్ముము - తగ వేలనింకను
కోరినవరముల - కోనుమిదె యిచ్చెద॥ త॥
భానుడు శశియుల - బాటుదప్పిన
సూనులు - రాజ్యము - శూన్యతనొందిన
భానుకులంబెల్ల - భంగమునొందిన
మానిని - సత్యము - మానను మానను
పట్టభద్రుజేయుదిలా - భరతపుత్రు నొక్కటరా
పట్టువిడిక రాముడనికి - పదియునాలుగేడులా

బంపుదు వేగమొ-యింపౌను నాకింక
యివియేను వరములు-యింతియేజాలును॥ పట్టభద్రు॥ .

11 బేహాగ్—ఏకతాళము.

రాముడు — నాదు-జనకాజ్ఞమీరక-సత్యమునిల్పగను-నే-కానలకేగెదను॥నా॥
కైక వరములదీర్చగను- నాదు వందనములగొను-జనని-
దీవనలొసగినను-పనుపుము-వేగముగ-భయమింక వలవదిక॥నాదు॥

12 జైలాగు.ఫీలురాగము—ఏకతాళము.

రాము— అమ్మయిక మదిలోన-దిగులునుబొందకే_
దిగులునుబొందకే-వగచేతగుందకే॥అమ్మ॥
కౌస— తండ్రియెటు నినుబాసి-ధరమీద నిల్తురా
ధరమీద నిలుతురా-తాళగజాలరా॥తండ్రి॥
రాము— కాలకర్మ దప్పిచనగ-ఘనులకు దరమటే
ఘనులకు దరమటే-మునులకు వశమటే॥అమ్మ॥
కౌస— యేలయిటు వనికేగ-యేలక భూమినిన్
యేలకభూమినిన్-వెలగజేసినన్॥తండ్రి॥
రాము— జనకుని యాజ్ఞనేను - ఘనముగదీర్తుగా
ఘనముగ దీర్తుగా - మనమును బొంగగా॥అమ్మ॥

లక్ష్మణుడు— 13 ఇంగ్లీషునోటు—ఏకతాళము.

కసిదీర్చెదన్ - అసిధారచేన్ - వెసబోవనేన్ - పసమీరగన్-
భరతున్ - గిరతున్ - భస్మముచేతున్ - కైకన్ - గినుకన్-
గసిమసిజేతున్॥కసి॥
మదంబంతేన్ - మహిన్ తగ్గన్ - జనుల్ చూడన్ - శిబాసనగన్-
మాయలమారిసీ-మర్మముదెలిసేను-మంచిది సౌమిత్రిదుంచడే॥కసి॥

రాముడు— 14 ఇంగ్లీషునోటు—ఏకతాళము.

భూతమునీకిటు - పూనెనో బలుకను
పాతకమెంచక - పానముజేసితో॥భూ॥
సత్యముబల్కుము - పైత్యముబుట్టెనో
నిత్యములేని యీ - నీతేలగల్గెనో
మాతనుగూర్చియు - నీతినివిడిచి
భాతిమెబల్కుట - భావ్యమాలక్ష్మణా॥భూ॥

సీత— 15 బేహాగ్ రాగము—ఏకతాళము.

నన్నింక గొంపోగదే - కానకు॥ నన్నింక॥ఇన్నాతినిన్ వీడకే-
శ్రీరామ - శ్రీరామ॥ నన్ని॥

మిమ్ములపీడినే - నిమ్మహియుండనే| సెలవిచ్చిగాంపోగదే - పాపిశ
పీడుట - బాడియకేట - ఘనమానింద్రి - చంద్రానుతా॥ నన్నింక॥

రాముడు— 16 మలయమారుతము—ఏకతాళము.

అచలాత్మజా - యేటికోరికే॥ అచ॥
ఘోరకాననముల్ - జేరియుండవలె - నరులందులేరు-
నానాజంతుసమితి ॥అచ॥
కందమూలముల _ గాసిబొక్కవలె
కుందరదన - కూడునీళ్ళులేవు ॥అ॥
నడువజాలకవు - బడలిపోయెదవు
యుడురాజముఖి - యుంపుమింటికడ ॥అచ॥

భరతుడు— 17 ఇంగ్లీషునోటు—ఏకతాళము.

నాథునిజంపిన - నాపాలిరక్కసి
ఛేదముజూపియు - బెద్దలబాపితే ॥నా॥
నీ! నాలుకచీల్పను - నాకేలరాజ్యము-
కానకుబంపితే - జానాకిరాముల
సిగ్గేలలేదా - శిరమెత్తనీకిట-
పగ్గియజూపితే - పాపినికైకే ఛీ॥నా॥

శత్రుఘ్నుడు— 18 ఇంగ్లీషునోటు—ఏకతాళము.

శాంతము బూనుము - స్వాంతమునందున
చింతను విడిమాత _ శిక్షింప జెల్లున
మాతహంతకులంచు - భ్రాత రాముడుబల్క
ఖ్యాతికి - హానము - నాతిని - జంపగ ॥శాం॥

రాముడు— 19 ముఖారి రాగము—ఏకతాళము.

ఈశా - సర్వేశా - ఇపుడెది - దిక్కుమాకు - ఈ॥
అతివను గూడినే - నడవికి వచ్చితి - గతియెటులుండెనో - గననా
వశమా॥
బాలా _ సీతా - ఈలా - వనిలో - బేలా - యయ్యో - జాలి-
లేదా॥ ఈ॥
పావుడనేనిల - పగతుని రీతిగ - తాపముబెట్టితి-ధరణిజకట్టులు ॥ఈ॥

లక్ష్మణుడు— 20 ఇంగ్లీషునోటు—ఏకతాళము.

మింటను ధూళిట _ మిక్కిలి లేచెను
వెంటనె వచ్చెగ - వేగమె భరతుడు॥మిం॥
కావరమెచ్చియు - కన్ను మిన్గనకుండె

భూవర సెలవిమ్ము - బూది యొనర్చెద -
సాధుము లేకనే - సాధించి వేధించి
దాయాది యనకను - దండింతు ఖండింతు
దుష్టుడు - భ్రష్టుడు - కష్టుడు - కైకజుడు ॥ మిం॥

భరతుడు— 21 కమాసు రాగము—ఆదితాళము.

నన్నుబ్రోవవే - రామా - దయచేత ॥నన్ను॥
అన్నరో - నాదుతప్పు - లెన్నక - సన్నుతింతు- నన్ను
తల్లియిటు బల్కవనికి - వెళ్లనీక ధర్మమౌనె -
చెల్లుగాను యిందరిని - గొల్లుమన సేయునౌనె ॥నను॥
అన్నరో - రాజ్యరమను - చెన్నుగ - స్వీకరించి - మన్నిక
తప్పలింక - పన్నాగభరతునింక - అన్నా - దయజూచి ॥ నన్ను ॥

భరతుడు— 22 మోహన—ఏకతాళము

తెమ్మా - మీపాదుక - లర్చననుసేయుగ - భక్తియుదప్పక
రక్తియునిలువగ - ఘనమౌని - చంద్రధరవందితా ॥తెమ్మా॥
బిడ్డలగలిగను - బ్రీతిగ బ్రజలను -
దొడ్డగ నేలెద - దొరతనమునను ॥తెమ్మా॥
దోసము లేకనే - వాసిగ పదముల -
రసికత గొల్చెద - రామ శ్రీరామా ॥తెమ్మా॥

సీత— 23 కాఫీరాగము—ఏకతాళం

నాకింక తెచ్చివ్వరా - బంగరులేడి ॥నా॥
ఆ కులుకుచూపుచే - అతళుకు మేనిచే -
ఆనందమును మీరె - జనుము - కనుము - జాగువిడియు ॥నా॥
మేలిమి కళుకుల - మించుచుండె గనుమది-
పారిన విడకుండ - బట్టి - కట్టి - నిట్టువేగ ॥నా॥

రాము— 24 జంఝూటిరాగము—ఏకతాళము

వహ్వారె యామారిణి విచిత్రం - వహ్వారె యామారిణి
తమ్ముడా - ఆనంద మాయెనుగా - విచిత్రం - ॥వ॥
మున్నుబలికితి - నన్నరో దేవికి - యిష్టంబుగా - కీరుతుననుచు ॥వ॥
లేడినివేగమె - లేమకునివ్వడు - పట్టివ్వగా - జనుమా-లక్ష్మణా ॥వ॥

లక్ష్మణుడు— 25 హి. తోడి—ఏకతాళము.

చింతిలకమ్మా - శ్రీరామునకై నివు ॥చిం॥
జనకవిభుని ప్రియతనుజా - నాదుమనవి వినుమిదె భూమిజా॥
అనఘుండగు నీదు రమణుడు - లేడిని నిట్టు తెచ్చుచుండె ॥చిం॥

సుదతీ - రామునిరాణీ - సూనృతమాడెదు వాణీ
మదిదిగులును బొందనేల - మానుమమ్మ యీవగ పేలా॥
అవక్రవిక్రమ పరాక్రముండగు - రఘూత్తమునకే యాపదవచ్చు
నమ్మా॥
నీమదిగలదుఃఖమును వీడు - క్షేమమేగదమ్మా॥
వినియెద - జనియెద - వనినే - జూచెద ॥చం॥

26 డైలాగు ఫేలు—ఏకతాళము.

సీత— అనుజ - దనుజు - లేరి - వచ్చితిరా - యిది మేరా - మదివేరా -
వినవేరా - ఓబుద్ధిహీనా - రామునిగానా - కానయందున - జూడ
జనవేరా - స్వాంతము లేదా - పోవేమి వాదా - కపటమతుడ -
కానుము జడుడ ॥అ॥
అన్ననిట్టులవీడుట దగునా - ఆయ్యో యేమిది పలుకవు తగునా - యింత
క్రూరమా - గనగమోసమా - నన్ను బట్టుటకు - నీదుయత్నమా -
ముట్టదరమా - దుష్టజనమా - గనియురమ్ము - రామునింక ॥అ

లక్ష్మ— రామరామ - జానకీరామ - నేడునన్ను బ్రోవుము - మనవివినుమా -
అయ్యయ్యో యీపరుషంబులేల - ఆలింపజాల - పాలింపు రామ ॥
నేనింక యీలా - జీవించనేలా - ప్రాణమువీడ - నుంటి నీవేళ ॥రామ॥
అదుర్ద-వినువుము - నీవింకసీత - ఆరాముడిటవచ్చు నమ్మింక మాతా
చింతించదగదింక జనకజాతా క్షేమమె రాముని కుస్థిరము భూజాత ॥రా॥
భూమిదుహితా - రామువిహితా - వినుగరితా - యేలనువంతా -
కనునాగతి - సుజనహితి - రాముఖ్యాతి - రమణి - సుమతి ॥రామ॥

లక్ష్మ— 27 ఫీలు—ఏ తాళము.

ఇటుమీరిరాకుసుమ్మా - యీగిరిగనినిలుమమ్మా ॥ఇ॥
ఈయటవి దుష్టరక్కసుల కునికిపట్లమ్మా
వాండ్రుమాయ వేషధారులుగదమ్మా ॥
యిచటనుండు నాదుమాత - పోదునమ్మ - జనకజాత ॥
తెలివినుండు భూమిసుత - కపటమాను - లోకమాత -
తెలివితోనుండుము పోయెదసీతా -
తెలివితోనుండిటు - సెలవిదుమాతా ॥ఇ॥

సీత— 28 ఆనందభైరవిరాగము—ఏకతాళము

నాప్రాణనాథు కానతున - నగసిబ్రోవవే
నాప్రార్థనంబు లాలకించి - నన్ను గావవే
హే! విరామయ - నిరంజన - నిష్కళంక

హానిరాముండ - నావిభు నరయుమయ్యా
మునిచంద్ర చంద్రునింక - మీరు - కనియు గావరే
జగమువెలిగించు హే - సూర్యచంద్రులారా
దిగులుమాన్పి నన్ - బ్రోవరయ్యా - దిక్పాలులారా
యీరామ రామచంద్రు నింక - యిపుడె జూపరే॥

రాముడు— 29 శాగువ—ఏకతాళం.

క్షితిసుత నినుబాసి - ధృతమతి నెట్లుందు
హితమతి సీతా - సతీమణీ నేతా
పతితపావని సీతనెందు - పరగనెచట నేనుగందు
అతివపలుకు లెపుడువిందు - హాయి నా కెపుడుకెందు
హే! పరాత్పరా - కరుణాకరా - కావవేరా
సతతముగొల్తుము - సత్యమునమ్ముము
హితవుగ - నీదయ - నిప్పుడుజూపుము
ఓ! శాత్రవభంజన - సజ్జనరంజన
సత్వరకృపగను - మింకన్॥ క్షితి॥

రాముడు— 30 ముఖారి—ఏకతాళము.

పోయెనుగద హా! ప్రాణకాంత బాసి రాముని॥ పో॥
హా! సురలారా! హా! గిరులారా! హా! తరులారా - యరసిరె సీతన్॥ పో॥
దండకాటవిలోనే - దరుణిని కోల్పోతి
అండజయానని - న్నరయుట సున్నా॥ పో॥
ఎక్కడసీతా - ఏది భూజాత
చిక్కదునాకిక - క్షితిసుత సీత॥ పో॥

సుగ్రీవుడు— 31 ఇంగ్లీషునోటు - ఏకతాళము

కనుమా - జనుమా - హనుమా - వినుమా
వారలెవ్వరో - వచ్చుట - యేలొకో॥ గను॥
వాలిపనుపగా - వచ్చినవారని
జాల నమ్మితిని - సందియమేలా॥ గను॥
విల్లు నమ్ములను - గొల్లగచేకొని
చల్లగవచ్చెడి - సరసులరీతిన్॥ గను॥
మానివేషములు - పూనియువారలు
దాన మోసమును - దప్పక సలుపన్॥ గ॥

సుగ్రీవుడు— 32 హిం॥ తోడి—ఏక.

కులకాంతను - బలిమినిగొని - చులకనగను - ననుగనివడి - వలదం
చును - కిష్కింధలో - వాలిసన్ను - బారదోలె॥ కుల॥
భయమందియు - కయమందున - బ్రతుకుచుంటి - నగములందు -
కావుమింక - రామచంద్ర - కరుణానాంద్ర - సుజనచంద్ర॥ కుల॥

రాముడు— 33 ఇంగ్లీషునోటు—ఏక.

రామునియానతి - రవిసుత మీరియు
భూమిపై బ్రతికిన - పురుషులుయుండిరే॥ రా॥
రాజ్యము చేకూర - రమణీని జేపట్టి
వ్యాజముచేసియు - వెళ్లియొమరచితో
బుద్ధినిల్పాడ లేదా - యుద్ధమునందున
సిద్ధము ద్రుంచెద - స్థిరబుది వాలిగ
రమ్మింక సేనలతో - రయమున రాకున్న
వమ్ముగ రాముండు - వాడియు జూపియు -
దండించు - ఖండించు - వండించు - నిన్నింక॥ రా॥

వానరులందరు— 34 డైలాగ్.

గజ— శతయోజనములు నేనున్ - విదితంబుగ సంద్రముదాటన్ -
మదిధైర్యము చెడియున్ - విను - పదియేగెద ఫలమేమట -
భీషణ మదినాకున్ -

గవా— యిరువది - యో - జనములునే - పరుగున బో - యెదపైనన్ -
గలదని నేనున్ - గట్టిగజెప్పన్ - ఆవలబోవన్ - అసమర్థుండన్ -

సుషే— దెబ్బకు బోయెద - దెబ్బది యామడ
అబ్బబ్బావల - అది నా వశమా
జనకజవార్తల్ - మనకెటుదెలియున్ -
ఘన సంద్రంబున్ - గడువం జాలన్ -

అంగ— పలుకు లికేలా - బలుకగ జాలా-జలనిధిదాటన్ - జులకననాకున్ -
బలిమిన్ - మరలన్ - బహుకష్టంబౌ॥
వినరన్ - జనరన్ - కనరన్ - సెలవిడవే - నిలువకవే - జలనిధి
నేన్ - జులకనగన్ - గలచెదనేన్ - కలగకుమీ
యలగకుమీ - ఆ హా హా హా॥

ఆంజనేయులు— 35 హిం. ఏకతాళము.

ఏగువాడనిక - జాగుసేయకను - సూర్యచంద్రు లిలసుడివడగాన్,
సుడివడగాన్ - జడియకనేన్॥ యే॥

గిరులు తరులు భువి - జలధులెల్లమరి - పుడమి నభంబులు ఘోరనగా
దిక్కుల్ - పెక్కుగ - పిక్కటిలన్ - ॥యే॥
ధాటిగ వార్నిధి దాటియువేగన్ - ధరణిజ నచ్చట దర్శింపన్ -
జట్టుగవచ్చిన - రక్కసిగుట్టల - బట్టెద - గొట్టెద - మట్టును-
బెట్టెద -
కనియు పుడమిపై - వినియు నెరుంగని - వింతల జేసెద వేడుకగాన్-
చనగన్ -సెలవిడు-హనుమని గనివిని-హాయ్ హాయ్ యనగా ॥యే॥

ఆంజనేయులు—— 36 ధన్యాశి రూపక రాగము.

ఎందు డాగియున్నావో - నీవెందు డాగియున్నావే॥
భూమిజాత లోకమాత ॥యెం॥
రాముసతివి - సుగుణమతివి - సుజనహితవి - పరమసతివి ॥యెం॥
తిరిగి తిరిగి వేసరిలితి - పురములన్ని సందులన్ని - దురితహారుని
కరుణ కరుని - యిడుమలు బడుమని - యడవిని ॥యెం॥
వాడవాడ లన్నిగనితి - మేడలన్ని - తిరిగిజూచితి - వేడివేలుపు-
వంశపావని -మనవిని- తనయుడు గనుపడు ॥యెందు॥

ఆంజనేయులు—— 37 హిందూస్తాని ముఖారి-ఏకతాళము.

కనుపడదా...యనె. హా! సీతా! లోకమాతా ॥క॥
యినకులచంద్రుడౌ...శ్రీ...రామచంద్రునీ సతి ॥క॥
యేమని చెప్పుదు - రామునితోనిక - నెట్టులుపోవు - దువారల
గాంచగ హా! దైవమా ॥క॥

రావణాసురుడు—— 38 డైలాగు.

బాలరోయీలా - బలుకగనేలా - భావ్యమా నసీకు -
పంతమగోలా - బలిమిన్ - జలిమిన్ - లలనన్ -
విడువకనే - జడియకనే - పుడమిజనే - గలిసెదగా -
వినెదవుగా - విపులముగా - అహాహా ॥బాల॥

మండో—— ఏమిదినాథా - వినవిదివాదా - యేమికీనువడిచేరునోగాదా- బలిమిన్
జెలియన్ - గలియన్ శుభమగునే - వలదనినే - యడిగితినే - పోద
గదే - వలపునిదే - నిలుపగదే చాల్ చాల్ చాల్ ॥యే॥

39 డైలాగు.

మండోదరి—— విను విను వినునీ - విషయముమరువుము
చనకు చనకు - భూజాతదెసన్
విను విను విను నీ - విషయముదలపకు
రామచరిత్రా - సరసులమిత్రా ॥విను॥

రావ— చాలునులెమ్మా - సఖివిశోకమ్మా -
సరిసరిపొమ్మా - సఖివినసుమ్మా -
హేలయిట్లుగను - చేలరీతిగను -
జాలినొందెదవు - సరగునబొమ్మా ॥చాలును॥

మండో— చారుచరిత్రా - సరసిజనేత్రా -
సురవరజైత్రా - నిరుపమగాత్రా
యేలచూచెదవు - కూళసీతనిల -
లేరనీకుయిటు - రమణులునాధా ॥నిన॥

40 పీలు.

సీత— హా! ప్రాణనాధా!
పాపపువిధి యిట్టి - పాటులజేసెనే
కో, పా, మా, నా, యెడ - ప్రాపుకుఁజేర్చవా? ॥హా॥
రావణు మోసము - రామ నిన్నుఁబాపె
ఘో, రా, దుః ఖమల్ - కుడుచుచునుంటి ॥హా॥

41 డైలాగు.

ఆంజ— మానినీమణీ - నెందుగాంతు - కాననసీమా
మానవతిరో - గానరావా - కాననసీమా

సీత— రామచంద్రు - గాంచగలనా - రహినినేనిక
శ్యామగాత్రు - ప్రాణకాంతా - శ్రిద్ధపీడితా

ఆంజ— లంకలో - రమణీనీవే - వంకనుండితో
పంకజాక్షి - కానరావా - కాననసీమా

సీత— లంకలోన - నెట్లుమనుట - జంకకుండనే
నింకమనుట - కల్లపుడమి - పంకజాస్య! హా!

ఆంజ— రక్కసులు - మ్రింగిరేమొ - రమణీనక్కటా

సీతా— చక్కనీనా - ప్రాణనాధ - సఖినిగాంచవా

రావ— 42. హిం. తోడి—ఏకతాళము.

కల్కిమీటారీ - కంతునికటారీ ॥ క॥
పల్కవేమినాతో - చిల్కలకొల్కి ॥ క॥
చేడరో భాగ్యంబు - చేకూర్తునీకిప్పుడే
వేడెద నన్నాడవే - వేగమెనన్నావవే ॥ క॥
శౌర్యధైర్యనిధిని - చేపట్టి నన్నేలవే
నీ కోరికలఁ దీర్తునే - కోమలి నన్నాడవే ॥ క॥

హా! సీతనన్నూను - నారాజ్య మిచ్చెదనే .
నా ప్రాణమనియెంతునే - నాయొంటుప్రా నాసీలగదే||హా||

సీత— 43 హిం||తోడి—ఏక.

హో, హో, హో, ఛీ, క్రూరుడా - హో, నీచభావ|| హో||
దశరధరాముడు - ధరణీజకాముడు
నిన్నాజమ్రించురనేడు - నా ప్రాణేశు కోపాగ్నిజూడు - క్రూరపల్కు-
విడుము - కూడదువేడనుము|| హో||
వినువినుచోరా - ఓరిక్రూరా - మనరాపోరా - గనుసీగతిరా||హో||

రావ— యెంత దానవెరాను - ఓ నాదుభామ|| యెం||
నిన్ను నేవిడనున్న - లేవే భూమిజచన్న|| యెంత||
సరసమాచాలా-సఖగుణశీలా - సణగకుగోలా - నన్వీడ మేలా|| యెం||

ఏకజట— 44 హిం||తోడి—ఆదితాళము

చింతామానుమిక - పాపినీ - సీత-వంతానొందకుము-మానినీ ||చిం||
చూడుచూడునాతీ - వేడు ఓ దుష్టామతీ
చంపానెంచితిమిగోతి - నిను - చంపానెంచితిమి గోతి
క్రూరమతి - యేమిగతి - రాముసతి - ఓసీత|| చిం||

ఏకజట— 45 హిం|| తోడి—ఏకతాళం

కోరిచేరు మాదురాజును మది - కొరతలేదు
నికుగొంకకు|| కో||
వినువినులేవే - మననికరావే - శయ్యాజేరనిక-జనవే-విరి - శయ్యా
జేరనిక కనవే||కో||
జాలమేల - మీరెవేళ - ఓసిబాల - రావణులోలా||కో||

అంగ— 46 హిం|| తోడి—ఏకతాళము

రా, రా, రా, రా, రమణీమణిరో నిను-రామునిసన్నిధి జేర్చెదనే|రా||
నారీమణిరో - వారిజాక్షిరో -
సరసిజానన - మరళగమన - సమయరుమిదియె - జనకజా||రా||

47 డైలాగు

అంగ— రా, రా, రా, రా, రణమునసిను - దునిమెద - రక్కసి-వేగముగ-
దురంబునను నిగ - విరోధమునసే - హరించెదగ గనుత్వరగనునేగ
అతి— రా, రా, పోరగ
అంగ— జాలా మేలా
అతి— ఆలముసేయగ - జాలమదేలను - జాలముమీదియ్యు సరగున రా
అంగ— బాలకచాలవు - ఆలమునందున - కాలునిజూడగ కాలమువచ్చెను

అక్ష— తులువా, పలువా, పొగరడతున్

ఆంజ— పలుకుల్ - బలుకన్ - జులుకనరే

అక్ష— రా, రా, తున్మింతున్

ఆంజ— లేరా చూతున్

అక్ష— కదనంబు సేయుగ చాలవుపో

ఆంజ— వదరకు నీవింక పొగరడతున్

ఇంద్రజిత్తు— 48 బేహాగ్—ఏకతాళము.

సేవకా - విల్లునమ్ములను - నిట్టిమ్మా
బ్రహ్మబాణమును - గొనిరమ్మా॥ సే॥
శిరమును ద్రుంచెద - శరమునుబూని - సరగున తెమ్మిక - సభికులు
జూడన్ ద్రుంచెద వీనిని తే తెమ్మా॥ సే॥
వీని ద్రుంచెద నేనిక తే తెమ్మా॥ సే॥
ఒడలను జీల్చియు-పుడమిని వైచెద-జడియక నిల్వుము - జగడమునన్
రూపును మాపెద-రారమ్మా-నీవు లేవిక గూల్చెద-రారమ్మా॥ సే॥

రాముడు— 49 ముఖారి.

సోదరా! గతించితే యెవరునాకు దిక్కిలా?
ఎవరు నాకు దిక్కిలా? ఇంకెవరునాకు దిక్కిలా?॥ సో॥
నీకు పూర్ణాయువు - నీగజాస్యు డొసగడనుచు
ప్రకటముగ నెవ్వరైన - బల్కిరైరిగా॥ సో॥
నీదుమాత భార్యలకు - నేమనంచు దెల్పువాడ
మోదమెసగ నిన్నుబోలు - సాధులున్న యీధరన్॥ సో॥

రాముడు— 50 ఇంగ్లీషునోటు—ఏకతాళము

ఏరా - క్రూరా - మేరా - తీరా
తెగవేయుటనిన్ - దెలియవుగా॥ ఏరా॥
ఖర కర నిన్నున్ - ఖండించెద నే॥ ఏ॥
జ్ఞాతి వైరమును - జూపుచునీవున్
నీతి దప్పియుద - యుంచితివౌరా॥ ఏ॥
నీదుమేను నే - తునియలుగాగన్
జేయు కనుమిదె - శ్రీరామున్॥ ఏ॥

రావణుడు— ఇంగ్లీషునోటు-ఏకతాళము

నిలుమిందుపోక - గను నాదు రాక
సురల్ వంగి రాగ - నరుల్ జారి పోగ
రణాశూరు డంచున్ - మది నెంచకన్ - వచ్చితో

మేదిని - గ్రుంగగ - మేరువు - కూలగ - జేతునేను ॥ని॥
ఈశుడా - యా - కేశుడా - యి కెవ్వడొచ్చినన్
గాంచి - హరించి - మించి - సంచరించు - పో-రావణుండు నన్
వినక - జనక -నిలిచి - యున్న - జంపివైతుగా॥ నిలు॥

రావణుడు— 52 యింగ్లీషునోటు—ఏకతాళము.

బాహుబలముగాంచు - మీ - రణంబు నందునన్
నొంచెదన్ - దుంచెదన్ - యింకనీవు - లేవురాముడా
ఓ-హీ-హో

రాముడు— రణమున నిను నరికిగాంచెదన్ - గాంచెదన్ - గాంచెదన్
కోపముదీరన్ - కొరిగలారన్-కష్టము - గజపతి - కడతేరన్
దురమునందు దుంచెదన్ - బ్రతుకలేవురావణా॥
ఓ-హీ-హో

రావ— చులకనపలుకులు - పలుకకరారా
రాము— కలనను నిలువుము - కడతేర్తున్
రావ— జాలమేలరారా
రాము— వేళవచ్చెరేరా
రావ— వినరా
రాము— మనరా

రాముడు— 53 సావేరిరాగము—ఏకతాళము.

ఆనందమాయెగా । అనుజా । లోకమంత ॥ఆ॥
దుష్టరక్కసీ రావణువధచే । కష్టమెల్లను గట్టునుబట్టె ॥ఆ॥
అనుజునిమనమున్ - గనుగొనిలంకకు - ఘనముగురా
జగగలుగ విభీషణు - డా, నం, ద, మాయె ॥

సీత— 54 పూరికల్యాణి—ఏకతాళము.

కావవే - బ్రోవవే - కనికరమున నాధనన్ ॥కావ॥
లంకలోనసంకటములు - రామనేను బడితిచాల ॥కా॥
నీదుపాద నీరజముల । నిక్కముగను గొల్చుచుంటి ॥కా॥
రామా - జానకీకామా - రక్కసిజితభీమా - సుగుణశ్యామా ॥కా

రాము 55 ఇంగ్లీషునోటు—ఏకతాళము.

అంటరాదు - వలదునాదు - తుంట - ఛీ. ఛీ. పో ॥అం॥
రక్కసీడు గొనిననిన్ను రాముడెట్లు గొనును మరల ॥అం-॥

సీత — 56 ముఖారి—ఏకతాళము.

కా - వా - రా - వే
ద్రోహివి - హీనవే - దోసిలొగ్గితి
ఈనరిపిరలు - వాసిగజూడవె ॥కా॥
పావకనీవునా - ప్రార్థనలాలించి
బ్రోవవె నీవిక - భూమిజాదయచె ॥కా॥

సంపూర్ణము.